ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-2-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 25, పేజీలు : 12 వెల : 6.50


**అనకాపల్లి జిల్లాలో ఘోర ప్రమాదం, ఇద్దరు మృతి**

**స్థానిక కోటాలో ఎమ్మెల్సీగా సానిపల్లి మంగమ్మ ఏకగ్రీవం**

2లో

## కొత్త గవర్నర్ నజీర్ బాధ్యతల స్వీకారం



శుక్రవారం ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం చేసారు. రాజ్‌భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణం చేయించారు. రాజ్యాంగబద్ధంగా లభించిన విధుల నిర్వహణను అంకితభావంతో నిర్వహిస్తామని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేసారు. జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేసిన వెంటనే ఆయనకు సీఎం జగన్ పుష్పగుచ్ఛాన్ని అందించి, అభినందించారు. గవర్నర్ ఆయనకు ఆలింగనం చేసుకుని కృతజ్ఞతలు తెలిపారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి ,గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు వరుసగా పుష్పగుచ్ఛాలను అందించి అభినందించారు. అంతకు ముందు కార్యక్రమ ఆరంభంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నియామకాన్ని వెల్లడిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి చదివి ఆయనతో జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయిస్తారని వెల్లడించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం అనంతరం రాష్ట్రమంత్రులందరిని సీఎం జగన్ వరుసగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పరిచయం చేయించారు. తరువాత వారందరితో గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ గ్రూప్‌ఫోటో దిగారు. ఈ కార్యక్రమం అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు,ఇతర డిగ్నిటరీస్‌తోజరిగిన హైటీలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం జగన్ తదితరులు పాల్గొన్నారు. గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విపక్షనేత చంద్రబాబు, శాస నమండలి ఛైర్మన్ మోషేన్ రాజు తదితరులు హాజరయ్యారు. గతంలో సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగా పనిచేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ అయోధ్య,త్రిపుల్ తలాక్ తీర్పుల్లో కీలకంగా ≫2

## ఇక 'కట్'లు లేని విద్యుత్

**రాష్ట్రవ్యాప్తంగా 100 విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం**

**తాజాగా 1.06లక్షల వ్యవసాయ కనెక్షన్లు**

**2.18లక్షల పైగా పేదల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు**

**సమీక్షలో ముఖ్యమంత్రి జగన్**



**విజయవాడ,ఫిబ్రవరి24.ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిలో కరెంటు కోతలు లేకుండా ముందస్తు కార్యచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్తు డిమాండ్‌ను అనుసరించి ఎండకాలంలో వినియోగదారులకు ప్రయోజనం కల్పించే దిశలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు రాష్ట్రంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 విద్యుత్తు సబ్‌స్టేషన్లు నిర్మాణం పూర్తవు తున్నట్లు తెలిపారు. మార్చినెలాఖరు నాటికి ఇవి వినియోగంలోకి వచ్చే విధంగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికి కొత్తగా రైతులకు వ్యవసాయానికి విద్యుత్తు అవసరాలకోసం 1.06లక్షల కనెక్షన్లు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికి అధికారులందించిన వివరాల మేరకు అందించామన్నారు. మార్చినెలాఖరు నాటికి మరో 20వేల వ్యవసాయవిద్యుత్తు కనెక్షన్లు అందిస్తామన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు రంగంపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. వేసివిలో విద్యుత్తు డిమాండ్, రైతులకు విద్యుత్తు కనెక్షన్లు, నాణ్యమైన విద్యుత్తు అందించడం తదితరంశాలపై ఈ సమావేశంలో సీఎం జగన్ క్షుణంగా సమీక్షించారు. ఫిబ్రవరి(ఈనెల) రెండవవారం నుంచే విద్యుత్తు డిమాండ్ పెరిగిందని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. మార్చి,ఏప్రిల్ నెలలో సగటున రోజుకు 240 మిలియన్ యూనిట్లు, ఏప్రిల్‌లో 250 మిలియన్ యూనిట్లు ఉంటుందని అంచనా వేసామన్నారు. ఇప్పటికే పవర్ ఎక్స్ చెంజ్‌లో ముందస్తుగా విద్యుత్తును బుక్ చేసుకున్నామని అధికారులకు సీఎం జగన్‌కు వివరించగా ఇది మంచి నిర్ణమని ఆయన అన్నారు. అయితే ఇందుకు అనుగుణంగా కార్యాచరణ విఫలంకాకూడదని సీఎం ≫2

## విద్యుత్ ఉద్యోగుల పిఆర్సీపై ఇన్‌హౌస్ కమిటీ

**గత ఏప్రిల్ నుంచి అమలుకు మంత్రి పెద్దిరెడ్డి హామీ**



**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్తు సిబ్బందికి వేతన సవరణ కమిషన్(పీ ఆర్సీ) ఇన్‌హౌస్ కమిటీ ఏర్పాటు చేయడానికి ఇంధన శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అంగీకరించారు. విద్యుత్తు ఉద్యోగుల ఐక్యకార్యచరణ సమితి(జెఏసీ) నాయకులు ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. విద్యుత్తు ఉద్యోగుల సమస్యలను మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు తెలిపారు. రెండు ప్రధాన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని కోరామన్నారు. పీఆర్సీ అధ్యయనానికి గతంలో ప్రభుత్వం మాజీ ఐఏఎస్ అధికారి మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో కమిటీని ప్రభుత్వంఏర్పాటు చేసింది. జీతాల పెంపు 45శాతం ఉండాలని విద్యుత్తు జేఏసీ తరపున కమిటీకి వినతి పత్రాన్నిచ్చినట్లు జెఏసీ నాయకులు వివరిం చారు. 2018 పీఆర్సీలో జీతాల పెంపు 25శాతంగా ఉందన్నారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి పీఆర్సీ వర్తింపచేస్తామని మంత్రి తమకు హామీ ఇచ్చినట్లు జెఏసీ నాయకులు వివరించారు. కాంట్రాక్టు వర్కర్ల రెగ్యులరైజేషన్ ≫2



శుక్రవారం ఏలూరు నగరంలోని చొదిమెళ్ళలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబునాయుడు

## వివేకా హత్యకు రూ.40 కోట్ల సుపారీ!

**కుట్ర బట్టబయలు చేసిన సిబిఐ: ఏలూరులో మాజీ సిఎం చంద్రబాబు**

**ప్రభాతవార్త-ఏలూరు:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్యను సిబిఐ బట్టబయలు చేసి వైకాపా కుట్రలకు ఫుల్‌స్టాప్ పెట్టిందని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రంలో ఒక చరిత్ర సృష్టించడానికి ఏలూరులో సమావేశం నాంది పలుకుతుందని చెప్పారు. శుక్రవారం ఏలూరు నగరంలోని చొదిమెళ్ళ ప్రాంతం పరిధిలోని 16వ నెంబర్ జాతీయ రహదారిలో ఏర్పాటు చేసిన జోన్-2 సమీక్షా సమావేశానికి చంద్రబాబు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ≫2

## అందరూ పోలీసు బాధితులే!

**అధికారంలోకి వస్తే ఆటోడ్రైవర్లకు ప్రత్యేక బోర్డు: లోకేష్**



**తిరుపతి,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌రెడ్డి పాలనలో ఆటోడ్రైవర్లు, పోలీసులు కూడా బాధితులేనని, వారికి ఇవ్వాల్సిన సరెండర్‌లీవులు, మెడికల్ బిల్లులు ఇవ్వడంలేదని తెలుగుదేశంపార్టీ యువ నేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఎద్దేవాచేశారు. ఆటోడ్రైవర్లకు సొంత ఆటోలులేవని వాహనమిత్ర ఇవ్వడం లేదని,ఇదో రకం మోసమని విరుచుకుపడ్డారు. పెట్రోల్,డీజిల్ ధరలు జగన్‌పాలనలో అత్యధికమని, దీంతో ఆటోడ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని, చాలీచాలనివాటికి చలాన్ల పేరుతో ట్రాఫిక్‌పోలీసులు ఆటోడ్రైవర్లను వేధిస్తున్నారని లోకేష్ విమర్శించారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చిన మూడునెలల్లోపే ఆటో డ్రైవర్ల అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తానని హామీ ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership | All Maruti Suzuki vehicles now available under CSD & CPC | For bulk orders, mail at: soupayan.kar@maruti.co.in

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. *Terms and conditions apply. Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. **Fuel efficiency as certified by test agency under Rule 115 of CMVR 1989. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass on the mirror is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 28th February 2023.



శుక్రవారం మధ్యప్రదేశ్‌లోని శారదాశక్తిపీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# వివేకా హత్యకు రూ.40 కోట్ల సుపారీ!

≫ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, ఆస్థి అన్నారు. గత 40 ఏళ్ళుగా టిడిపి పార్టీ జెండా మోసి పార్టీని గెలిపించింది కార్యకర్తలు మాత్రమేనని చెప్పారు. కార్యకర్తలు అనుకుంటే పార్టీ గెలుస్తుందని ఆ శక్తి మీకు మాత్రమే వుందన్నారు. అయితే కొన్ని కారణాల వల్ల తాను దృష్టి పెట్టకపోతున్న సమయంలో, కార్య కర్తలు శ్రద్ధ పెట్టలేకపోతున్న సమయంలో పార్టీ ఓడిపోతుందని, లేదంటే టిడిపిని ఓడించడం ఎవరి తరం కాదన్నారు. సిఎం వైఎస్. జగన్మోహనరెడ్డి బాబాయ్ వివేకానందరెడ్డి గుండెపోటుతో మృతి చెందారని చెప్పా రని అయితే అది హత్యేనని సిబిఐ నిజాలు వెలుగులోకి తీసుకువస్తుందని విమర్శించారు. అయితే సిబిఐ దర్యాప్తులో గూగుల్ టేక్ ఔట్‌లో వివేకా హత్య జరిగిన ఆ రాత్రి అవినాష్ రెడ్డి ఇంట్లో ఎవరెవరు వున్నారో గుర్తించిందని చెప్పారు. వివేకాను హత్యచేసి 2 లీటర్ల రక్తం ఎక్కడపడితే అక్కడ పడి వున్నాగాని గుండెపోటు వల్ల రక్తంకక్కుకుని మృతి చెందారని వివేకా హత్యను గుండెపోటుగా మార్చారని విమర్శించారు. వివేకా మృతి తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా సిఎం జగన్ సానుభూతి సంపాదించారని విమర్శించారు. తండ్రి వివేక మృతిని జీర్ణించుకోలేని కుమార్తె సునిత ఎట్టి పరిస్థితుల్లో పోస్టుమార్టం చేయాలని పట్టుబట్టడంతో పాటు తన తండ్రి మృతిపై విచారణ జరగాలని పట్టుబట్టి సుప్రీంకోర్టు ద్వారా తెలంగాణ రాష్ట్రంలో సిబిఐ విచారణ జరిగేందుకు కృషిచేసిన కారణంగా వాస్తవాలు వెలుగు చూశాయన్నారు. ఒక ప్రక్క వివేకా హత్యపై సిబిఐ విచారణ జరుగు తుంటే ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సిబిఐ విచారణ తప్పని చెబుతున్నారని విమర్శించారు. గూగుల్ టేక్ఔట్‌లో వివేకా హత్యకు ముందు అందరూ కలవడం, ఎవరెవరు ఎప్పుడు కలిశారు, అవినాష్ రెడ్డిఇంట్లో సమావేశం కావడం, ఫోన్ నెంబర్లు వచ్చాయని, హత్య అనంతరం లోటస్‌పాండ్‌కు ఫోన్ చేయడం అంతా సిబిఐ దర్యాప్తులో తేటతెల్లం అయ్యిందన్నారు. వివేకా హత్యకు రూ.40 కోట్లు సుపారి ఇచ్చారని ఆరోపించారు. షర్మిళకు ఎంపి ఇవ్వమని చెప్పినందుకే వివేక హత్యకు కుట్ర చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు పెట్టినా 100శాతం గెలిచేది టిడిపి పార్టీయేనన్నారు. వైకాపా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తిగా విఫలమైందని, ఒంగోలులో టిడిపి నిర్వహించిన మహానాడుకు ఎన్ని ఆటంకాలు కలిగించినా విజయవంతమైందన్నారు. ఇటీవల అనపర్తి వెళ్ళకుండా రోడ్డుకు అడ్డుగా వాహనాలు నిలుపుదల చేసి అనేక ఇబ్బందులకు గురిచేశారని, అయినప్పటికీ కార్యకర్తల మనో సంకల్పంతో అనపర్తిలో భారీ సభనిర్వహించామని, ఆ సభ అందరిలో స్ఫూర్తి రగిలిం చిందని చెప్పారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా వుండి ముందుకు సాగాలని అందుకోసం తెలుగుదేశం పార్టీని తమ సంపూర్ణ మద్దతు ఇస్తే రాష్ట్రాన్ని సుభిక్షం చేస్తామన్నారు. టిడిపి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కందుకూరు తొక్కిసలాటలు అడ్డం పెట్టుకుని జీ.1 తీసుకువచ్చారన్నారు. అదే విధంగా విజయవంతమైన జగ్గంపేట, పెద్దాపురం సభల్లో వచ్చిన స్పందన చూసి అసహనానికి గురై సభను అడ్డుకున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యం కోసం పోరాడే తమపై కేసులు పెడితే భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పేదల కోసం అన్నా కేంటిన్లు పెడితే రేషన్ బియ్యం కాకినాడపోర్టు ద్వారా విదేశాలకు ఎగుమతి అవుతుందని, ఇందుకు వైకాపా నేతలే వెన్ను దన్నుగా వుంటున్నారని విమర్శించారు. దేశంలో ఎవ్వరూ ఇవ్వని సంక్షేమ పథకాలు ప్రజలకు ఇచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు చిరునామాగా టిడిపి పార్టీ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. కాగా సుమారు 2.30 గంటల పాటు నిర్విరామంగా చంద్రబాబు ప్రసంగించారు. ఈ సమావేశంలో టిడిపినాయకులు నిమ్మకాయల చినరా జప్ప, అయ్యన్నపాత్రుడు, కెఎస్.జవహర్, నిమ్మల రామానాయుడు, సీతారామలక్ష్మి, గన్ని వీరాంజనేయులు, చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య, ఘంటా మురళి, కొక్కిరగడ్డ జయరాజు, ఇతర నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇక 'కట్'లు లేని విద్యుత్

≫ జగన్ అధికారులకు ఆదేశించారు. వేసవిలో విద్యుత్తు కొరత ఉండకూడదన్నారు. గత ప్రభుత్వ విధానాలు కారణంగా తీవ్ర రుణభారంతో, బకాయిల్లో నిండిన డిస్కంలను గట్టెంచే మార్గాలపై ప్రస్తుతం ప్రధానంగా ఆలోచన చేయాల్సి వుందన్నారు. నాణ్యమైన విద్యుత్తును తక్కువ ధరకు అమ్మతామంటూ ఎవరైనా ముందుకు వస్తే ,వారితో ఒప్పందాలు కుదర్చుకోవాలన్నారు.దీని వలన డిస్కంలపై భారం తగ్గుతుందన్నారు.రాష్ట్రం వెలు పల విద్యుత్తు అమ్మకాల కోసం ఇన్వెస్టర్ల కోసం ఎక్స్‌పోర్టు పాలసీని రూపొందించాలన్నారు.గత ప్రభుత్వంలో కుదుర్చుకున్న అధికధరలు మాదిరిగా కాకుండా రీజనబుల్ ఖరీదుకు ఎవ్వరు అమ్మినా విద్యు త్తును కొనుగోలు చేయాలన్నారు. విద్యు త్తును అమ్మేందుకు ముందుకు వస్తున్న సంస్థలను ప్రోత్సహించాలన్నారు.విద్యుత్తురంగంలో అవినీతి చోటు చేసుకుంటుందనే అభియోగాలను ఆయా అధికార వర్గాలు సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విద్యుత్తు రంగానికి సంబంధించిన ప్రతి విష యంలోను పారదర్శకత అవసరముందన్నారు.ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.డిస్కమ్‌లకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో అధికార యంత్రాంగం మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు.విద్యుత్తు వినియో గదారులపై ఏ మాత్రం భారంలేకుండా ప్రణాళిక లను రూపొందించాలన్నారు.ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ కార్పోరేషన్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.రాష్ట్రంలో ఎపి జెన్‌కో సంస్థకు అనుబంధంగా ఈ కార్పోరేషన్ ఏర్పడిం దన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు పగటిపూట తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యు త్తును అందిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా రూ.10వేల కోట్లు భారం పడుతున్నట్లు జగన్ వివరించారు.ఏటా వ్యవసాయ అవసరాల నిమిత్తం ఉపయోగంలో వున్న పంపుసెట్లుకు తోడుగా సుమారు 50వేల పంపు సెట్లు ఏర్పాటు అవుతు న్నట్లు అధికారుల సమాచారం ద్వారా ప్రభుత్వం గుర్తించిందన్నారు.దీని వలన ఏటా వ్యవసాయ అవసరాల కోసమే 45వేల మిలియను యూనిట్లు విద్యుత్తు డిమాండ్ ఉంటుందన్నారు.ఈ పరిస్థితు ల్లో రానున్న రోజుల్లో ఈ డిమాండ్ ఇంకా ఎక్కువ అయ్యే అవకాశాలున్నాయన్నారు. అందుకు అను గుణంగా రాబోయే రోజుల్లో రైతాంగ అవస రాలకు,ఆక్వారైతులకు నిరంతరం రాయితీపై నాణ్య మైన విద్యుత్తును అందించాల్సిన అవసరముం దన్నారు.ఈ పరిస్థితులకు ప్రత్యామ్నయంగా ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ కార్పోరేషన్ లిమిటెడ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ప్రభుత్వం ప్రత్యామ్నయ విద్యుత్తు ఉత్పత్తి ఏర్పాటుల్లో భాగంగా 10వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్రా జెక్టును నెలకొల్పుతుందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న 10వేల మెగావాట్ల సౌర విద్యుత్తు ప్లాంటుపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ ప్లాంటు సామర్ధ్యాన్ని కాలక్రమంలో విస్తరించడానికి వీలుగా ప్రణాళికను రూపొందించాలన్నారు. రాష్ట్రం లో విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా ఎప్పటి కప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యవసాయరంగానికి ప్రభుత్వం వాగ్దానం చేసినట్లు పగటిపూట పెరుగుతున్న విద్యుత్తు అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నయ మార్గాలను అనుస రించాలని ముఖ్యమంత్రి జగన్ మార్గదర్శనం చేసారు.సమావేశంలో ట్రాన్స్‌కో,జెన్‌కో ఆర్ధికప రిస్థితులపై అధికారులు ముఖ్యమంత్రి పలు అంశా లను వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల పెటు ్టకునే వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లపై కీలక నిర్ణ యాన్ని సీఎం జగన్ తీసుకున్నారు.ఏ నెలలో దర ఖాస్తు చేసుకుంటే అదే నెలలో విద్యుత్తు కనెక్షన్‌ను మంజూరు చేయాలన్నారు.పేదలందరికి ఇళ్ళు పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్న వారికి వెంటనే కనెక్షన్లు మంజూరు చేస్తున్నామని వెల్లడి చేసారు.ఇళ్ళు పూర్తవుతున్న కొద్దీ,వాటికి కనెక్షనులు శరవేగంగా ఇస్తున్నామన్నారు.ఈ సమీక్షా సమావేశానికి విద్యుత్తు.అటవీ పర్యావరణ,మైన్స్ అండ్ జియాలజీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఇం ధనశాఖ స్పెషల్ సీఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఇం ధనశాఖ స్పెషల్ సీఎస్ కె.విజయానంద్, పరిశ్ర మలు శాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, ట్రాన్స్‌కో జెఎండీలు పృధ్వీ తేజ్,మల్లారెడ్డి, సీపీడీ సీఎల్ సీఎండీ పద్మాజనార్ధనరెడ్డి, ఎస్ఆర్ ఈడీసీఏపీ ఎండీ ఎస్.రమణారెడ్డి ఇతర ఉన్నతా ధికారులు హాజరయ్యారు.

# ఇన్‌హౌస్ కమిటీ

≫ సమస్యను కుడా మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళా మన్నారు.ఈ అంశంపై కేబినెట్ సబ్‌కమిటీ పరిశీలనలో ఉందన్నారు.దీనిపై నివేదిక వచ్చిన తరువాత నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు జెఏసీ నాయకులు వెల్లడించారు.



శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నూతన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను అభినందిస్తున్న సీఎం జగన్

# కొత్త గవర్నర్ నజీర్ బాధ్యతల స్వీకారం

≫ వ్యవహరించారు.ఆయన స్వస్థలం కర్ణాటక రాష్ట్రం.10983లో లా డిగ్రీని తీసుకున్న అనంతరం ఆయన న్యాయవాద వృత్తిలో ప్రవేశించారు.2003 నుంచి 2017 వరకు కర్ణాటక హైకోర్టు అదనపు న్యాయ మూర్తిగా,న్యాయమూర్తిగా పనిచేసారు.2017లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన పదోన్నతిని పొందారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదవి విరమణ చేసిన కొంత కాలం తరువాత ఆయనను రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఏపీ గవర్నర్‌గా నియమించారు.



## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్ అబ్దుల్ నజీర్ దంపతులను శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్సీ పార్లమెంటరీపార్టీ నేత, రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డికలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛంను ఇచ్చి శాలువాతోను ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్సీగా సానిపల్లి మంగమ్మ ఏకగ్రీవం

## టిడిపి అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో :** స్థానిక సంస్థల కోటాలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్సీగా హిందూపురం మాజీ ఎంపి దివంగత సానిపల్లి గంగాధర్‌సతీమణి సానిపల్లి మంగమ్మ ఏకగ్రీవం అయ్యారు. మంగమ్మ ఏకగ్రీవం కావడం పట్ల వైసీపీలో, ముఖ్యంగా పెనుకొండ ప్రాంతంలో హర్షం వ్యక్తం అవుతోంది. టిడిపి అభ్యర్థిగా నామినేషన్ వేసిన వేలూరి రంగయ్య నామి నేషన్ శుక్రవారం స్క్రూటినీలో తిరస్కరణకు గురికావడంతో మంగమ్మ ఏకగ్రీవం అయింది. వివరాల్లోకి వెళితే.. బిసిల్లో బలమైన సామాజిక వర్గం వాల్మీకి బోయ కులానికి చెందిన మంగమ్మను ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండ నియోజకవర్గం నుంచి పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు కర్నూలుజిల్లాలో వాల్మీకులు బలమైన ఓటు బ్యాంకు కలిగి ఉన్నారు. భవిష్యత్తులో వాల్మీకివర్గాన్ని తమవైపుఏకు తిప్పుకునేందుకు వైఎస్ఆర్ పార్టీ అధిష్టానం ముందుచూపుతో మంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసి నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎమ్మెల్సీగా ఎంపికైౖ మంగమ్మ భర్త దివంగత ఎంపి సానిపల్లి గంగాధర్ పెనుకొండ నియోజకవర్గంలోని గుట్టూరు సింగిల్ విండో అధ్యక్షునిగా రాజకీయ అరంగేట్రం చేశారు. 1989లో జరిగిన



హిందూపురం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎస్.గంగాధర్ పోటీచేసి టిడిపి అభ్యర్థి ఎస్.రామచంద్రారెడ్డిపై విజయం సాధించారు. అనం తరం పార్లమెంట్ రద్దు కావడంతో 1991లో తిరిగి అదే రామచంద్రరెడ్డిపై మరో మారు విజయం సాధించారు. 1996లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కె.రామచంద్రారెడ్డి చేతుల్లో గంగాధర్ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 1998లో కె.రామచంద్రరెడ్డిపై మరోమారు విజయం సాధించి 2వేల వరకు ఎంపిగా కొనసాగారు, 2006లో అనారోగ్యంతో గంగాధర్ కన్ను మూశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావం నుంచి మాజీ ఎంపి గంగాధర్ భార్య మం గమ్మ, వారి కుటుంబం ఆ పార్టీలో చురుకుగా పని చేస్తున్నారు. 2012 నుంచి 2014వరకు వైసిపి పెనుకొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ మంగమ్మ పనిచేసి పార్టీకి సేవలు అందించింది.ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం సానిపల్లి మం గమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం, ఎన్నికలో మంగమ్మ ఏకగ్రీవం కావటంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల తోపాటు వాల్మీకుల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# అందరూ పోలీసు బాధితులే!

≫ ఇచ్చారు. ఆటోడ్రైవర్లకు ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేసి, సబ్సిడీతో ఎలక్ట్రిక్ ఆటోలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసానిచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఉదయం తిరుపతి నియోజకవర్గంలోని తిరుపతి నగరంలో ఓ ఆస్పత్రి సమీపంలో లోకేష్ విడిది చేశారు. ఈ ప్రాంగణంలో ఉదయం వెయ్యిమంది యువతతో ,ఆటోడ్రైవర్లతో ఉత్సాహంగా యువనేత సెల్ఫీలు దిగారు. అనంతరం భారీ గా తరలివచ్చిన ఆటోడ్రైవర్లతో ముఖాముఖిలో లోకేష్ మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు ఎదుర్కొంటున్న సమ స్యలు విన్న తాను మీ సంక్షేమం బాధ్యత తాను తీసుకుంటానని, టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆటోడ్రై వర్లకు ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేస్తానన్నారు. ఈ సందర్భంగా అధికసంఖ్యలో హాజరైన ఆటోడ్రైవర్లు రోజు వారీగా తమకెదురవుతున్న అన్ని సమస్యలు, ఇబ్బందులను లోకేష్‌కు వివరించారు. తిరుపతిలో 100మంది మహిళ ఆటోడ్రైవర్లుఉన్నామని, మహిళ ఆటోడ్రైవర్లకు ప్రత్యేక ఆటోస్టాండ్‌లేదని, అనేక ఇబ్బం దులు పడుతు న్నామన్నారు.ఉన్నతచదువులు చదివి ఉద్యోగాలురాక ఆటోలు నడుపుకుంటున్నామని పలువురు కన్నీటిపర్యం తమాయ్యరు. లైఫ్‌ట్యాక్స్,గ్రీన్‌ట్యాక్స్, ఇన్సూరెన్స్‌అన్నీ వైసిపి ప్రభుత్వం పెంచేసిందని,కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చిందని వాహనమిత్ర కట్‌చేశారని లోకేష్ దృష్టికి ఆటోడ్రైవర్లు సమస్యలు తీసుకెళ్ళారు.

**మాట ఇచ్చాడంటే నిలుపుకున్న లోకేష్:** యువగళం పాదయాత్రలో భాగంగా వారం రోజుల క్రిందట నగరి నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్రలో కొందరు తెలుగుమహిళలు చీర,గాజులు పండ్లు తీసుకుని మంత్రి ఆర్‌కె రోజాకు అందించడానికి ఆటోలో ఆమె ఇంటికెళ్ళారు. తెలుగుమహిళలు వెళ్ళిన సందర్భంలో హామీద్ బాషా అనే ఆటోని పోలీసులు సీజ్‌చేశారు. నగరికి చెందిన ఇతను ఆటోపోవడంతో జీవనోపాధి కోల్పోయానని లోకేష్‌వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. ఆ రోజే ఇతనిని ఓదార్చిన యువనేత కొత్త ఆటో కొనిస్తానని,జీవనం సాగించుకోమని ఆత్మస్థైర్యం ఇచ్చారు. చెప్పిన మాటతో శుక్రవారం ఉదయం తిరుపతిలో ఆటోడ్రైవర్ల ముఖా ముఖిలో హమీద్‌బాషాకు కొత్త ఆటోను,ఆటో తాళాలను అందజేశాడు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన లారీ

## పెనుగొల్లు ధర్మవరం వద్ద ఘోర ప్రమాదం

## ఇద్దరు ప్రయాణీకులు మృతి, 26మందికి గాయాలు

**నక్కపల్లి /ఎస్.రాయవరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం పెనుగొల్లు ధర్మవరం వద్ద శుక్రవారం ఉదయం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. కొద్ది క్షణాల్లో కొంతమంది వారి గ్రామాలకు బస్సు దిగి వెళ్లిపోతారనుకున్న సమయంలో కనురెప్పపాటులో ప్రమాదం చోటు చేసుకుని జాతీయ రహదారంతా ఆర్తనాదాలతో నిండిపోయింది. ధర్మవరం జాతీయ రహదారిపై ఆర్టీసీ (పల్లె వెలుగు బస్సు)ను వెనుక నుంచి అదుపు తప్పి ఢీకొట్టిన ప్రమాదంలో ఇరువురు ప్రయాణీకులు మృతి చెందగా, 26 మంది గాయపడ్డారు. వారిలో పదిమందికి తీవ్రగాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. అనకాపల్లి నుంచి పాయకరావుపేటకు వచ్చే ఏపీ 31 ఏజెడ్ 535 నెంబరు గల ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో ఎస్.రాయవరం మండలం గుడివాడ పోలవరం గ్రామానికి చెందిన డ్రైవర్ ఇ.రమణి, కండక్టర్ కె.లక్ష్మి (అనకాపల్లికి) చెందిన వీరిరువురు 48మంది ప్రయాణీకులతో బయలు దేరారు. ఆ బస్సులో నక్కపల్లి మండలం వెదుళ్లపాలెం గ్రామానికి చెందిన కొఠాని నాగమణి, వెదుళ్ల మంగ, అనకాపల్లికి చెందిన రామోజీ రాజులమ్మ, ఆనంద్, విశాఖపట్నంకి చెందిన ఎం.సత్యనారాయణ, ఎస్.రాయవరం మండలం పెదగుమ్మలూరుకి చెందిన యేజర్ల నారాయణ (60), నక్కపల్లి మండలం వెదుళ్లపాలెంకి చెందిన గొల్లపల్లి నాగరత్నం, బస్సు ప్రక్కనే రోడ్డు ప్రక్కనే ఉన్న ఆటో డ్రైవర్ ధర్మవరంకి చెందిన గొర్ల కృష్ణ, తుని మండలం సూరవరంకి చెందిన పి.రాజాబాబు, విశాఖపట్నంకి చెందిన పి.శేషు, యల మంచిలికి చెందిన కె.నాగరత్నం, వెంకటాపురం గ్రామానికి చెందిన మళ్లా నాగరాజు, విజయనగరం జిల్లా పూసపాటి రేగకు చెందిన హెటిరో ఉద్యోగి నరేష్, యలమంచలి టీకాలపాలెంకు చెందిన బండి అప్పారావు, అప్పలనర్స, విశాఖపట్నం ఇసుకతోటకు దగ్గరలో అంబేద్కర్ బొమ్మ ప్రాంతానికి చెందిన పెయింటర్ మడపల్ల పరసయ్య, పశ్చిమగోదావరి జిల్లా చలాబీ నాగరాజులు ఆయాయా ప్రాంతాల్లో దిగేందుకు అనకాపల్లి యలమంచిలి ప్రాంతాల్లో ఎక్కారు. ఈ పల్లె వెలుగు బస్సు ధర్మవరం వద్దకు వచ్చే సరికి బస్సులో ఉన్న కొంతమంది ప్రయాణీకులను దింపేందుకు డ్రైవర్ రమణ రోడ్డు క్రింది భాగం లో నిలిపివేశారు. ఆ సమయంలో అనకాపల్లి నుంచి రాజమండ్రి వైపు వచ్చే లారీ ఒక్కసారిగా అదుపు తప్పి బస్సు వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. అంతే డ్రైవర్ రమణ ప్రమాదాన్ని గమనించి ప్రయా ణీకులను కాపాడే ప్రయత్నంలో చాకచక్యంగా వ్యవహరించి బస్సు బోల్తా కొట్టకుండా జాగ్రత్తలు తీసు కున్నాడు. బలంగా బస్సును ఢీకొట్టడంతో వెనుకనే కూర్చున్నవారు, కిటికీల వైపు కూర్చున్న వారు, మధ్యలో నిలిచి ఉన్నవారు ఒకరిపై ఒకరు పడిపోవడం, బస్సు రాడ్లకు హఠాత్తుగా తగలడంతో తలకు, కాళ్లకు, శరీర భాగాలకు బలమైన గాయాలయ్యాయి.

## వారం - వర్జ్యం

**25-2-2023 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
షష్ఠి తె.04-42; అశ్విని ఉ.07-59
వర్జ్యం సా.05-39 ల 07-15
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలతలు. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** ధన లాభాలుంటాయి. పనులు సకాలంలో పూర్తవుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులధికం. సమస్యలుంటాయి.

**కర్కాటకం:** సామాన్య ధన లాభం. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**సింహం:** సంతోషంగా గడుస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కన్య:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. కలహాలకు అవకాశం.

**తుల:** మానసిక శ్రమకు లోనవుతారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**వృశ్చికం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ప్రయత్నం ఫలిస్తుంది.

**ధనుస్సు:** శుభ కార్య ప్రయత్నం ఫలిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ముఖ్యమైన సమస్యలు పరిష్కారం.

**కుంభం:** బ్యాంకు రుణాలు లభిస్తాయి. సమస్యలుంటాయి.

**మీనం:** రుణాలు వసూలవుతాయి. జాయింటు వ్యవహారాలు పరిష్కారం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:24/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 365462
2nd Prize Rs.7000/- 63971
3rd Prize Rs.3500/-
15900 34986 55231 60013 61801
79459 86181 90613 94493 96708
4th Prize Rs.200/-
1522 2029 2927 4622 5083 5396 6753
7521 8043 8607
5th Prize Rs.100/-
0316 0865 1933 3212 3398 4038 5569
5639 7027 7305
6th Prize Rs.50/-
0279 1624 2868 4353 5361 7489 8940
0347 1646 2907 4392 5499 7552 9012
0596 1715 3133 4396 5507 7571 9103
0630 1753 3181 4540 5513 7634 9234
0713 1765 3214 4566 5899 8089 9258
0716 1804 3246 4751 6056 8156 9370
0908 1993 3386 4800 6557 8241 9606
0982 2078 3552 4837 6646 8334 9681
1041 2133 3561 4900 6774 8498 9835
1127 2294 3715 4930 6925 8548 9998
1280 2357 4030 4960 7055 8628
1292 2395 4288 4981 7062 8638
1349 2399 4324 5028 7169 8842
1442 2476 4325 5121 7209 8898
1474 2747 4333 5172 7485 8939

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 782543
2nd Prize Rs.7000/- 48545
3rd Prize Rs.3500/-
03137 18441 38075 39131 49910
60624 66026 83795 95441 97689
4th Prize Rs.200/-
0241 0476 1052 1449 2356 3962 5835
6788 7759 8718
5th Prize Rs.100/-
1527 1794 2241 2294 3537 3621 5326
5752 6497 9217
6th Prize Rs.50/-
0035 1568 2682 3824 5615 7276 9251
0083 1632 2731 3966 6179 7645 9386
0124 1683 2934 3992 6256 7695 9403
0568 1711 2986 4289 6352 7885 9416
0623 1712 3055 4542 6534 7895 9661
0927 1731 3114 4739 6554 8014 9736
0996 2303 3120 4755 6642 8190 9760
1001 2349 3182 4792 6661 8318 9817
1036 2371 3312 4820 6704 8401 9845
1078 2406 3340 4927 6800 8552 9913
1081 2410 3428 5051 6821 8793
1151 2532 3511 5080 6924 8894
1167 2544 3591 5171 6950 8990
1354 2545 3695 5464 7025 9025
1368 2612 3728 5564 7193 9173

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:24/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 457139
2nd Prize Rs.7000/- 82810
3rd Prize Rs.3500/-
07348 16988 25736 27971 42237
49668 67590 73911 77774 85225
4th Prize Rs.200/-
1847 2531 3036 3449 3743 4541 5932
8943 9142 9826
5th Prize Rs.100/-
0754 1035 1265 1299 4129 4929 5949
7195 8695 8732
6th Prize Rs.50/-
0034 1396 3705 5623 7169 8322 8999
0051 1635 3730 5797 7212 8425 9017
0179 1724 3765 5978 7411 8453 9156
0319 1816 4114 6006 7435 8486 9225
0445 2059 4254 6077 7448 8496 9355
0451 2087 4494 6083 7459 8557 9573
0480 2089 4499 6165 7506 8636 9691
0612 2128 4575 6277 7754 8652 9815
0717 2172 4648 6350 7759 8702 9926
0764 2435 4673 6369 7867 8746 9989
0929 2515 4994 6478 7944 8753
1094 2705 5176 6639 7977 8758
1112 2716 5184 6794 8044 8845
1138 3416 5361 7076 8110 8866
1385 3583 5405 7112 8303 8870

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 236381
2nd Prize Rs.7000/- 56169
3rd Prize Rs.3500/-
17283 29350 39129 56750 59279
80704 82732 85429 88026 93200
4th Prize Rs.200/-
2126 2353 2951 5611 5779 5974 6501
7064 7697 8291
5th Prize Rs.100/-
2358 2409 3784 4055 7286 8094 8881
9820 9905 9927
6th Prize Rs.50/-
0177 1449 2551 5075 6710 7989 9361
0201 1458 2905 5166 6924 8009 9419
0363 1541 3264 5176 7024 8131 9493
0370 1573 3357 5197 7094 8237 9531
0409 1721 3629 5526 7154 8271 9590
0578 1823 3630 5560 7185 8272 9607
0600 1862 4195 5794 7233 8279 9752
0621 2084 4221 5824 7322 8453 9883
0741 2142 4247 5993 7348 8584 9888
0761 2269 4306 6142 7431 8716 9940
0973 2321 4365 6277 7747 8786
0994 2345 4382 6409 7753 8813
1166 2441 4711 6460 7786 8902
1362 2505 4878 6479 7828 8966
1399 2506 4931 6701 7956 8976

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:24/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 419728
2nd Prize Rs.7000/- 00246
3rd Prize Rs.3500/-
02147 22665 28887 40860 45513
69484 70866 73821 80342 86689
4th Prize Rs.200/-
1945 2395 3280 4354 4942 6756 7109
7360 7705 8777
5th Prize Rs.100/-
0277 0507 0812 1656 1698 3411 4683
6197 7744 9834
6th Prize Rs.50/-
0056 1279 3058 5234 6598 7893 8859
0060 1384 3119 5518 6810 7984 9086
0091 1707 3123 5542 6820 8025 9158
0165 1783 3240 5557 6933 8032 9235
0234 1786 3327 5577 6966 8176 9295
0298 1822 3755 5658 6968 8180 9338
0389 1854 4345 5671 6982 8304 9474
0436 2069 4492 5720 7076 8321 9601
0541 2104 4745 5935 7117 8454 9850
0614 2435 5026 6001 7396 8591 9991
0844 2476 5041 6035 7399 8592
0855 2488 5137 6268 7455 8661
1137 2892 5191 6339 7586 8726
1235 2900 5214 6366 7613 8779
1271 3010 5227 6426 7754 8849

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 521374
2nd Prize Rs.7000/- 71384
3rd Prize Rs.3500/-
11214 19567 28773 43188 62925
71297 80350 84813 88494 98021
4th Prize Rs.200/-
0250 0254 2728 2894 2989 4568 4910
5758 6879 7114
5th Prize Rs.100/-
0748 1271 2168 3194 3322 3952 5494
6337 9191 9557
6th Prize Rs.50/-
0120 1646 3530 4487 5432 7398 8988
0225 2031 3537 4521 5658 7678 9002
0332 2038 3712 4563 5775 7873 9022
0439 2045 3756 4582 5977 7973 9260
0477 2355 3933 4650 6084 8063 9280
0491 2533 4030 4750 6321 8092 9477
0572 2540 4064 4757 6545 8104 9670
0725 2586 4213 4786 6551 8246 9715
0830 2654 4250 4822 6734 8368 9830
0837 2698 4271 4832 6836 8479 9948
0860 2801 4296 4853 7244 8524
0873 3046 4358 5088 7317 8530
1079 3059 4387 5205 7353 8591
1235 3107 4391 5283 7363 8963
1236 3330 4416 5343 7387 8986

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:24/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 678607
2nd Prize Rs.7000/- 70110
3rd Prize Rs.3500/-
00512 26243 28199 30145 30914
32621 70563 75953 82621 91931
4th Prize Rs.200/-
1899 2768 2940 3863 4331 6425 6868
8829 8910 9927
5th Prize Rs.100/-
1260 2004 2483 3178 4034 4672 5424
6730 7857 8399
6th Prize Rs.50/-
0101 1596 3242 4526 6004 7562 9373
0112 2003 3381 4558 6047 7701 9523
0243 2060 3506 4660 6094 7756 9544
0549 2151 3786 4723 6311 7949 9581
0666 2271 3844 4764 6826 8057 9686
0718 2368 3856 4783 6893 8078 9718
0805 2387 3917 4943 6897 8390 9738
0944 2571 3993 4970 7025 8448 9787
0957 2598 4024 5103 7039 8781 9817
1069 2670 4063 5365 7105 9112 9848
1073 2819 4263 5466 7239 9219
1108 3063 4405 5478 7245 9286
1131 3076 4496 5590 7466 9289
1405 3135 4521 5812 7492 9311
1407 3230 4524 5867 7499 9365

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 541114
2nd Prize Rs.7000/- 20000
3rd Prize Rs.3500/-
03395 20906 27291 38700 63658
64128 65044 68088 79636 88921
4th Prize Rs.200/-
1492 3006 3498 4801 5072 6365 6667
7490 7718 8742
5th Prize Rs.100/-
0085 0281 0289 0961 2431 2938 5595
5975 6232 6834
6th Prize Rs.50/-
0068 1653 2799 4209 5573 6822 8778
0078 1740 3018 4327 5705 7232 8812
0408 1756 3052 4406 5757 7238 8861
0434 1835 3065 4462 5806 7270 8953
0458 1952 3118 4491 5917 7324 9093
0517 2031 3219 4842 5944 7359 9309
0749 2118 3470 4979 6030 7459 9391
0803 2134 3574 4988 6036 7834 9463
0862 2189 3625 5012 6121 8092 9661
1175 2279 3685 5054 6125 8118 9994
1343 2358 3722 5091 6143 8221
1367 2490 3820 5206 6318 8468
1444 2553 4006 5311 6358 8544
1604 2713 4053 5377 6441 8618
1649 2785 4130 5539 6627 8680

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:24/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 423701
2nd Prize Rs.7000/- 77945
3rd Prize Rs.3500/-
16842 30893 44365 49694 58396
61685 63352 64498 82903 94032
4th Prize Rs.200/-
0041 0940 1389 3011 3126 3772 3850
5563 7946 8211
5th Prize Rs.100/-
0514 1630 1766 2491 2750 2977 3176
5182 5622 5828
6th Prize Rs.50/-
0119 1295 3029 4531 6112 7579 8821
0145 1354 3055 4675 6193 7657 8829
0192 1408 3139 4838 6372 7792 8897
0201 1659 3164 5089 6393 7831 9040
0260 1704 3174 5132 6470 7859 9412
0268 1892 3217 5157 6530 7969 9419
0279 2187 3376 5174 6547 8034 9643
0372 2250 3421 5233 6622 8282 9745
0374 2276 3425 5469 6651 8481 9871
0650 2567 3651 5583 6665 8495 9965
0875 2797 3857 5773 6982 8512
0891 2851 4161 5829 6992 8592
1117 2874 4176 5830 7139 8596
1244 2884 4316 5914 7191 8804
1251 2934 4330 5990 7219 8814

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 147139
2nd Prize Rs.7000/- 67742
3rd Prize Rs.3500/-
00574 01764 23718 73293 74576
74610 79942 85997 93976 99910
4th Prize Rs.200/-
0359 0722 0774 1176 3350 5174 6164
7485 8461 9792
5th Prize Rs.100/-
1663 2728 2870 3434 3603 6063 6694
7702 9158 9466
6th Prize Rs.50/-
0005 1215 3256 4904 6185 7433 8883
0037 1307 3408 4906 6221 7460 8960
0089 1414 3479 4947 6360 7648 9011
0098 1416 3497 5045 6473 7684 9226
0119 1421 3548 5219 6695 7900 9372
0128 1682 3556 5227 6699 8072 9376
0275 2334 4063 5240 6803 8176 9527
0555 2337 4095 5348 6842 8209 9676
0587 2403 4141 5538 6967 8224 9677
0650 2448 4312 5682 6988 8317 9687
0667 2453 4506 5694 7010 8633
0745 2534 4517 5725 7020 8712
0904 2769 4678 5866 7101 8726
1073 2856 4717 5888 7344 8819
1091 3047 4763 6073 7351 8851

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:24/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 913720
2nd Prize Rs.7000/- 46847
3rd Prize Rs.3500/-
13446 24233 35331 35729 46156
57768 68349 79424 81809 92501
4th Prize Rs.200/-
1085 1179 2061 2076 2107 3253 3459
6671 8210 8441
5th Prize Rs.100/-
1404 2815 4010 4625 4697 6117 8596
8685 9607 9701
6th Prize Rs.50/-
0069 1304 2483 4325 6155 7902 9083
0241 1364 2487 4374 6208 8020 9114
0255 1366 2548 4503 6416 8116 9178
0333 1411 2559 4520 6475 8123 9223
0342 1495 2705 4623 6580 8124 9304
0522 1507 2897 4978 6585 8126 9451
0642 1719 2931 5100 6796 8186 9509
0702 1845 3644 5453 6798 8276 9522
0797 1870 3806 5497 7051 8354 9866
0825 1972 3841 5611 7054 8723 9997
0875 1978 3901 5760 7508 8779
0931 2009 4068 5820 7692 8784
1206 2123 4069 5838 7806 9067
1264 2175 4071 5877 7852 9076
1286 2261 4193 5996 7879 9079

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 523445
2nd Prize Rs.7000/- 34963
3rd Prize Rs.3500/-
12741 23160 23775 34355 45857
56439 67306 78545 89289 91253
4th Prize Rs.200/-
0694 0892 2627 3918 3929 4265 4433
6387 9315 9544
5th Prize Rs.100/-
0885 1066 1491 2871 3203 4483 4841
5512 5685 6716
6th Prize Rs.50/-
0001 1321 3273 4641 5792 7318 8688
0009 1421 3741 4735 5849 7351 8826
0351 1523 3763 4890 6028 7423 8921
0404 1691 3788 4901 6282 7653 9205
0462 1734 3828 4955 6306 7711 9247
0517 2253 3874 4972 6345 7737 9361
0570 2374 3989 5040 6531 7750 9504
0571 2423 4017 5326 6723 7902 9546
0690 2539 4054 5334 6787 8000 9734
1043 2609 4280 5378 6840 8124 9739
1089 2667 4327 5422 6875 8224
1090 2708 4328 5470 6985 8410
1185 2994 4456 5551 6998 8413
1194 3181 4500 5701 7014 8446
1288 3231 4538 5746 7193 8605

# వైకుంఠం కాంప్లెక్స్‌లలో భక్తుల బాధలు తెలిసేదెలా?

## కంపార్టుమెంట్‌లలో గంటల తరబడి నిరీక్షణతో అసహనం

## ఉచిత టెలిఫోన్‌లకు మంగళం!






**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేశంలోనేగాక విదేశాల్లో ఉన్న కోట్లాదిమంది హిందూ భక్తులు తమకు ఏదైనా చిన్న కష్టం వచ్చినా ఆపదకలిగిన వెంటనే శ్రీవేంకటేశ్వరస్వామికి మొక్కుకుంటారు. ఆ మొక్కులు తీర్చుకునేందుకు ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, పలురకాలుగా తిరుమలకు వస్తున్న భక్తులకు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో గంటల తరబడి నిరీక్షణతో ఉన్న ఫళంగా ఏదేని అనారోగ్యానికి గురైనా, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే బయటకు సమాచారం తెలిపేందుకు కూడా వీలులేని విధంగా కంపార్టుమెంట్లు తాళాలు వేసేస్తారు. ఉదయం వేళ కంపార్టుమెంట్‌లోనికి చేరుకున్న భక్తులను ఆరేడు గంటల కుపైగానే, వారాంతం, రద్దీ రోజుల్లో దాదాపు పది గంటలపైగా కూడా కూర్చోబెట్టేస్తుంటారు. భక్తులు అసహనం చెందినా పట్టించుకునే వారే ఉండరనే ఆవేదన అధికశాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. సాధారణ సర్వదర్శనం కోసం వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్‌లోనికి ప్రవేశించిన భక్తులు దాదాపు ఐదారుగంటల్లోపే ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకుని వెలుపలకు వచ్చేలా ఉండాలి. అయితే ఇక్కడ కంపార్టుమెంట్లలో ఉండే భక్తులకు ఎప్పుడు దర్శనంఅవుతుందో, ఎప్పుడు ఆలయం వెలుపలకు వస్తారనేది కూడా తెలియనీయడం లేదు. పైగా ఈ లోపు తమ బంధువులకు క్షేమసమాచారం తెలియజేయడానికి ఎటువంటి సమాచార వ్యవస్థ ఉండదు. దీంతో తమ వారు ఎక్కడ ఉన్నారు, ఎప్పుడు వస్తారనే సంబంధిత భక్తుల కుటుంబాల్లో ఆందోళన నెలకొంటోంది. పైగా భక్తులకు చెందిన చరవాణిలు (సెల్ ఫోన్)లు వంటి వస్తువులు వైకుంఠమ్‌లోకి నిషేధం. ఈ సమయంలో కొందరు భక్తులు వృద్ధులు, చంటి పిల్లలకు ఏదేని అత్యవసరమైనా కనీసం సమాచారం తెలియజేయడానికి అవకాశం లేదు. కొన్ని సందర్భాల్లో భక్తులు అనారోగ్యం పాలై చికిత్స అందుకోలేని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గుండెనొప్పి తదితర సమస్యలు వచ్చినా వెంటనే బయటకు రాలేని పరిస్థితి. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని పదిసంవత్సరాల క్రిందట అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ దొండపాటి సాంబశివరావు హయాంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలో నిరీక్షించే భక్తులు దర్శనం సమయం తెలియక తమ కుటుంబసభ్యులతో మాట్లాడుకోవడానికి వీలుగా ఉచిత టెలిఫోన్(ల్యాండ్‌లైన్)ఏర్పాటు చేశారు.

**ఉచిత ఫోన్‌లకు మంగళం:** కంపార్టుమెంట్లలో ఏర్పాటు చేసిన ఉచిత టెలిఫోన్‌ల వినియోగం తొలుత భక్తులకు ఎంతో ఊరటకలిగించింది. సరాసరిరోజుకు 80వేల మందిపైగా భక్తులు ఏడుకొండలవాడిని దర్శించుకొం టుండగా ఇందులో 40వేలమంది భక్తులు సామాన్యభక్తులే ఉండటం విశేషం. వీరంతా ఆరేడు గంటలు నుంచి పన్నెండు గంటల వరకు కూడా కంపార్టుమెంట్లలోనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. 2019వరకు కూడా ఉచిత టెలిఫోన్‌లు అందుబాటులో ఉండేవి. కరోనా వ్యాప్తి తరువాత వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-1,2 కంపార్టుమెంట్లలో ఉచిత టెలిఫోన్‌లు తొలగించేశారు. ఇప్పుడు ఈ టెలిఫోన్‌లు లేకపోవడంతో కంపార్టుమెంట్లలో నిరీక్షించే వేలాదిమంది భక్తులు సమాచారం తెలుసు కునేందుకు, బయటకు తెలిపే అవకాశం లేకపోతోంది. ఈ ఉచిత టెలిఫోన్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని పలువురు భక్తులు కోరుతున్నారు. సౌకర్యాలు కల్పనలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కూడా సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నారు.



## యోగశాస్త్ర విజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### వెలుగులోలేని తాళపత్రాలు స్కానింగ్ వేగవంతంచేయాలి: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** యోగశాస్త్రాన్ని, అందులో దాగిఉన్న విజ్ఞానాన్ని పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమాలు రూపొందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. యోగా వల్ల కలిగే ఉపయోగాలు, దాని ప్రాముఖ్యతను వివరించేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఇప్పటికీ వెలుగులోకి రాని తాళపత్రాలను స్కానింగ్ చేసే ప్రక్రియను ఎస్వీ వేదవిశ్వ విద్యాలయం వేగవంతం చేయాలన్నారు. టిటిడిలో రికార్డుల నిర్వహణకు సంబంధించిన ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలన్నారు. శుక్రవారం పద్మావతి విశ్రాంతి గృహంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎఫ్ఎసిఎఒ బాలాజీతో కలిసి ఇఒ ధర్మారెడ్డి సమావేశమయ్యారు. ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తాళపత్రాల డిజిటైజ్ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఎస్వీ గోశాలలో నెయ్యి తయారీ ప్లాంట్ భవనాలు, యంత్రాలఏర్పాటు సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్వీబిసి యూట్యూబ్‌లో ఆరోగ్యం, ఆహారం, విజ్ఞానం, జ్ఞానానికి సంబంధించిన అంశాలపై నిపుణులచేత ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారం చేయాలన్నారు. తిరుపతి బర్డ్ ఆస్పత్రిలో స్మైల్‌ట్రైన్, కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ఇఒ ఆదేశించారు. శ్రవణం ప్రాజెక్టును ఇకపై బర్డ్ ద్వారా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

# నన్ను ఎమ్మెల్సీగా గుర్తించడంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాత్ర కీలకం: మంగమ్మ

## రాజకీయంగా గుర్తించిన ముఖ్యమంత్రికి రుణపడి ఉంటా

## స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి సానెల్లి మంగమ్మ



**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబానికి చెందిన తనలాంటి మంది అక్కా... మీరు ఎందుకు బయటకు రాలేదని అడిగేవారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ద్వారా మళ్లీ నేను బయటకు వచ్చాను. ప్రకాష్‌రెడ్డి ఈ రోజు నన్ను ప్రజా సేవ చేసేందుకు రాజకీయంగా ముందుకు తీసుకొచ్చారని అని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి సానెల్లి మంగమ్మ తెలిపారు. శుక్రవారం అనంతపురంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అండగా నిలవాలంటూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి సూచించగా ఆయన నేనుంటానంటూ భరోసా ఇచ్చారు. నాకున్న ఇబ్బందుల వల్ల పూర్తి స్థాయిలో తిరగలేకపోయా, మళ్లీ ఈ రోజు మా కుటుంబాన్ని గుర్తించి నకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు. నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తానని మంగమ్మ తెలిపారు.

**దేశమంతా కీర్తింపబడుతున్న సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి : ఎమ్మెల్సీ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్నారని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ రోజు దేశమంతా ఆయనని కీర్తింపబడుతున్నారు. బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్న రాష్ట్రాల్లో కూడా లేని విధంగా ఎమ్మెల్సీల్లో దాదాపు 65 శాతం, మంత్రివర్గంలో 80 శాతానికి పైగా, స్థానిక సంస్థల్లో 70 శాతానికి పైగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పదవులు కల్పిస్తూ చట్టసభల్లో వచ్చే అవకాశం కల్పించారు. బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదు, బ్యాక్ బోన్ క్లాసెస్ అంటూ నిరూపించారని ఎమ్మెల్యే తెలిపారు. 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 స్థానాలను బిసిలకు కేటాయించారు. అనంతపురం జిల్లా స్థానికసంస్థల అభ్యర్థిగా సానెవారి మంగమ్మకు అవకాశం కల్పించారు. జిల్లాలో రక్షక రాజ్యం సాగుతున్న కాలాల్లోనూ అనేక మంది సీనియర్ నాయకులు ఊళ్లు వదిలి వెళ్లడం, మరి కొందరు జైళ్లలో ఉండిన సందర్భంలోనూ పార్టీ బలహీన పడకుండా కార్యకర్తల్లో ధైర్యం నింపిన వ్యక్తి దివంగత ఎంపి గంగాధర్, ఆయన సేవలను గుర్తించి 2012-14 వరకు మంగమ్మను పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి ఆర్గనైజర్ కోఆర్డినేటర్‌గా నియమించారని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తెలిపారు. వాల్మీకి కులానికి ప్రాధాన్యత ఇస్తూ ఈ రోజు మళ్లీ ఎమ్మెల్సీగా ఆమెకు అవకాశం కల్పించారు. ఇంతటి అవకాశం కల్పించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇందుకు సహకరించిన జిల్లా మంత్రి ఉషశ్రీచరణ్, మాజీ మంత్రి శంకర్‌నారాయణ, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఇతర ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పాల్గొన్నారు.

## మార్చి 3నుంచి తిరుమలేశుని తెప్పోత్సవాలు

### ఆర్జితసేవలు రద్దు



**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 3వతేదీ నుండి 7వతేదీ వరకు ఐదురోజులపాటు వేడుకగా నిర్వహిం చేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. ఇందుకోసం వెంకన్న ఆలయానికి పక్కనే ఉన్న పవిత్ర స్వామివారి పుష్క రిణిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజు రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఈ తెప్పోత్సవాలు జరుగుతాయి. ఐదు రోజులు జరిగే తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 3వతేదీ శుక్రవారం సాయంత్రం శ్రీసీతలక్ష్మణ ఆంజనేయసమేత శ్రీరామచంద్రమూర్తి అవతారంలో స్వామివారు తెప్పలపై మూడుచుట్లు విహరిస్తారు. రెండవరోజు 4వతేదీ రుక్మిణీసమేత శ్రీకృష్ణ స్వామి అవతారంలో మూడుచుట్లు, మూడవరోజు మార్చి 5వతేదీ శ్రీదేవిభూదేవి సమేతంగా మలయప్పస్వామి మూడుచుట్లు పుష్కరి ణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. నాల్గవరోజు మలయప్పస్వామి ఉభయదేవేరు లతో కలసి ఐదుచుట్లు, ఐదవరోజు మార్చి 7వతేదీ మంగళవారం ఏడుచుట్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ సందర్భంగా ఐదురోజులు ఆలయంలో జరిగే ఆర్జితసేవల్లో 3,4 తేదీల్లో తోమాలసేవ, అర్చన, సహస్రదీపాలం కార సేవ, మార్చి 5,6తేదీల్లో తోమాలసేవ, అర్చన,ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీ పాలంకార సేవ,7వతేదీ ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు చేసింది.




నామినేషన్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు ఎం.హరిజవహర్‌లాల్

## ముగిసిన ఎమ్మెల్సీ స్క్రూటినీ కార్యక్రమం

### 16 నామినేషన్ల తిరస్కరణ


**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** కడప-అనంతపురం-కర్నూలు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల, ఉపాధ్యాయ, అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గ శాసనమండలి ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి నామినేషన్ల స్కుటినీ కార్యక్రమం ముగిసినట్లు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో శుక్రవారం ఉదయం నామినేషన్ల స్కుటినీ కార్యక్రమాన్ని చేపట్టారు. కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల శాసన మండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు ప్రవీణ్ ప్రకాష్ ఐఎఎస్ (స్థానిక సంస్థల నియోజకవర్గం), డా.పోలా భాస్కర్ (పట్టభద్రుల నియోజకవర్గం)లు హాజరయ్యారు. అనంతపురం స్థానిక సంస్థల నియోజకవర్గానికి సంబంధించి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా ఒకరి నామినేషన్ ఆమోదించి మరొకరి నామినేషన్ తిరస్కరించడం జరిగిందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గంలో 63అభ్యర్థులకుగాను 51 నామినేషన్లను ఆమోదం పొందాయని, 12నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయన్నారు. ఉపాధ్యాయుల నియోజకవర్గంలో 17మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా, 14నామినేషన్లు ఆమోదం పొందాయని మూడునామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయన్నారు. నామినేషన్ల స్క్రూటినీ కార్యక్రమాన్ని కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల ఉపాధ్యాయుల నియో జకవర్గ శాసనమండలిఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు ఎం.హరిజవహర్‌లాల్ పరిశీలించారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి, అనంతపురం ఆర్డిఓ మధుసూధన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారు. ప్రతి ఏడాది నిర్వహించే బ్రహ్మోత్సవాలు ఏ ఏడాదికా ఏడాది కొత్త దనంతో కార్యక్రమాలను రూపకల్పన చేస్తూ ధార్మిక కార్యక్రమాలతో పాటు మన సంప్రదాయ, సంస్కృతిని తెలియజేయు కళలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రతి ఏటా కనీసం 200 మంది కళాకారులకు తమ ప్రతిభా పాటవాలను తెలియజేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా ఎన్నో సంప్రదాయ కళలకు, కళాకారులకు గుర్తింపు ఇచ్చారు. రోజు రోజుకు పాశ్చాత్యమోజుల మన యువత మన సంప్రదాయాలను విస్మరిస్తున్నారు. ఈ తరుణంలో మన సంప్రదాయ కళలకు అవకాశం కల్పిస్తున్నారు. యువతలో ధార్మికతను పెంపొందించుటకు, ఆధ్యాత్మిక చింతనను కల్పించుటకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఈ వేదిక మీద ప్రముఖులైన ప్రవచనకర్తల ప్రసంగాలను ఏర్పాటు చేసారు. పుణ్యక్షేత్రం ప్రాశస్త్యంను పండిత పామరులకు తెలిసే విధంగా ఇక్కడ ప్రవచన కర్తల తమ ప్రసంగాలను అందించారు. భగవద్గీత గాన ప్రవచన ప్రచారకర్త బ్రహ్మశ్రీ ఎల్‌వి గంగాధర్ శాస్త్రి, బ్రహ్మశ్రీ మేడసాని ప్రవచనాలు, శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి, గుంటూరు నంబూద్రి ఆశ్రమం పీఠాధిపతి చంద్రకాళిమాతచే ప్రవచనాలు, సహస్ర అవధాని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ ప్రవచనాలు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుచే అనుగ్రహ భాషణం, స్వరూపానందగిరి స్వామి ప్రవచనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే యువ కళాకారులకు కూడా వేదిక మీద అవకాశం కల్పించారు. సినీసంగీత కళాకారులు యువ కళాకా రులకు భక్తి రంజని పేరుతో ఇక్కడ అవకాశం కల్పించారు. అంతేకాక భరత నాట్యంలో ప్రవేశం చేసే చిన్నారి కళాకారులకు ఇక్కడ అవకాశం కల్పించారు. అంతేకాక రంగస్థలకళాకారులకు ప్రతి రోజూ రెండు నాటకాలకు అవకాశం కల్పించి కనుమరుగౌతున్న రంగస్థల కళకు ఊతం ఇవ్వటమే కాకుండా కళాకారులకు ప్రోత్సాహన్ని నిచ్చారు.

## వాయులింగేశ్వరుని దర్శనంతో సర్వం ప్రశాంతమయం: శుకబ్రహ్మాశ్రమ ఉత్తరాధికారి



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొర్కెలను తీర్చుతున్నాడని ఇలాంటి దివ్యక్షేత్రం దేశంలో మరొకటి లేదని శ్రీ శుకబ్రహ్మాశ్రమ ఉత్తరాధికారి స్వరూపానందగిరి స్వామి అన్నారు. ఇక్కడి దివ్యక్షేత్రంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధూర్జటి కళాప్రాంగణంలో ఏర్పాటుచేసిన ధార్మిక కార్యక్రమంలో భాగంగా ప్రదానవక్తగా స్వరూపానందగిరి స్వామి వచ్చారు. దక్షిణ కైలాంగా ప్రఖ్యాతిచెందిన ఈ దివ్యక్షేత్రంలో కాలుమోపితేనే మోక్షమని పురాణాలు చెబుతున్నాయి. ఇక్కడ వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుడు భక్తితో మోకరిల్లి ఎవరు ఏమి కోరినా ప్రసాదించే దేవుడు. ఈ దివ్యక్షేత్రంలో ప్రతీది ఒక ప్రత్యేకమే అన్నారు.

# తెలుగురాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లకు అదనపు బోగీలు

## యశ్వంతపూర్-హిందూపురం మధ్య ప్రత్యేక పాసింజర్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, ఉభయ తెలుగు రాష్ట్రా మీదుగా తిరిగే పలు రైళ్లకు ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ అదనపు సమశీతోష్ణపు సదుపాయం గల బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12650 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుకు జులై 6 వరకు, యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12649 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు జులై 3 వరకు, వీటితోపాటు యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12629కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు జులై 4 వరకు, హజరత్ నిజాముద్దీన్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 12630 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు జులై 07 వరకు అదనంగా మరో ఎసి2 టైర్ బోగీలను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే పాట్నా-బెంగుళూరు-పాట్నాల మధ్య తిరిగే నెంబర్ 22353/54 హంసఫర్ వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు కూడా అదనంగా మరో రెండు ఎసి3 టైర్ బోగీలను ఏర్పాటు చేశామన్నారు.

**యశ్వంతపూర్-హిందూపురం మధ్య ప్రత్యేక రైల్లు :** ప్రయాణికుల రద్దీ, డిమాండ్‌లను దృష్టిలో ఉంచుకుని, యవశ్వంతపూర్-హిందూపురం- యశ్వంతపూర్‌ల మధ్య ప్రతి రోజూ తిరిగే నెంబర్ 06517/18 అన్ రిజర్వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను వచ్చే మే 21 వరకు నడపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. యశ్వంతపూర్ నుంచి హిందూపురం వెళ్లే నెంబర్ 06517 అన్ రిజర్వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ప్రతి రోజూ ఉదయం 5:45 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, యలహంక 6:03/05, దొడ్డబళ్లాపూర్ 06:19/20, గౌరిబిదనూరు 06:53/55, హిందూపురం 7:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మిందూపురం నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 06518 డైలీ అన్ రిజర్ వ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు హిందూపురం నుంచి ప్రతిరోజూ సాయంత్రం 4:00 గంటలకు బయల్దేరి, గౌరిబిదనూరు 04:23/25, దొడ్డబళ్లాపూర్ 04:55/57, యలహంక 5:13/15 గంటలకు చేరుకుంటుంది. ఈ అన్ రిజర్వ్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను మే 21 వరకు నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# వివేకా హత్య కేసులో జగన్ నోరు తెరవాలి


## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని పాతిపెడుతున్నారు

### పోలవరానికి నిధులివ్వకుండా అప్పర్ భద్రకు నిధులు కేటాయించడం దారుణం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ




శుక్రవారం కర్నూలులో పోరుబాట గోడపత్రికను ఆవిష్కరిస్తున్న రామకృష్ణ

**కర్నూలు బ్యూరో,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** తన చిన్నాయన హత్యపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికైనా నోరు తెరవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. సొంత బాబాయ్ అయినటువంటి వివేక హత్య జరిగి 3సం॥ల9నెలలైనా జగన్ ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఎందుకు ఇంతవరకు నింధితులను అరెస్టు చేయలేదని ఆయన ప్రశ్నించారు. వివేకానందరెడ్డిని చంపింది ఎవరని పులివెందులలో ఎవరిని అడిగినా చెబుతున్నారని జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికైనా నోరుతెరచి వాస్తవాలను ప్రజలకు తెలియజేసి క్షమాపణ కోరాలని రామకృష్ణ అన్నారు. కర్నూలులోని ఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మహా ధర్నా గోడపత్రికలను రామకృష్ణ విడుదల చేశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ పేదలకు న్యాయం చేయాలని కోరుతూ విజయవాడలో మార్చి 2న మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక సంస్థలు, ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పాతిపెడుతుందని విమర్శించారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో 3సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 2సెంట్ల స్థలం పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశామని అయితే జగనన్న కాలనీ పేరుతో ఇచ్చిన సెంటున్నర స్థలంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇండ్ల నిర్మాణంకు అందించే మొత్తం సరిపోక పేదలు అప్పుల పాలవుతున్నారని కాబట్టి ఇంటి నిర్మాణంకు రూ.5లక్షలు కేటాయించాలని కోరారు. వైసిపి ప్రభుత్వం మూడున్నరేళ్ల పాలనలో కేవలం ఐదు ఇండ్లు మాత్రమే పూర్తి చేసినట్లు ఇటీవల కేంద్రప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ప్రకటించిందన్నారు. ఇసుక, ఇనుము, సిమెంటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని కనుక అవన్నీ ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించి లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మంగళగిరిలో తప్ప ఎక్కడ కూడా టిడ్కో గృహాలు పంపిణీ చేయలేదన్నారు. కర్నూలు పట్టణంలోనే సుమారు 10వేల టిడ్కో గృహాలు ఉన్నాయని ఇలా రాష్ట్రవ్యాప్తంగా 35లక్షల టిడ్కో గృహాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వంపై అనేక మార్లు ఒత్తిడి చేసినా, ఆందోళనలు చేసినా దిగిరాకపోవడంతో మార్చి 2న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం దౌర్జన్యాలు చేస్తూ ఇతరులు ఎవరూ నామినేషన్లు వేయకుండ అడ్డుకుంటుందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యంను ఖూనీ చేస్తుందన్నారు. అనంతపురంలో టిడిపి అభ్యర్థి మారువేషంలో వెళ్లి నామినేషన్ వేసే పరిస్థితి నెలకొనడం దుర్మార్గమన్నారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ప్రభుత్వం దిగజారి పని చేస్తుందని, ఆర్జెడి, డిఈఓ లా ద్వారా గిఫ్టులు పంపిణీ చేస్తూ ఉపాధ్యాయులను మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఆర్ జెడి ప్రతాప్‌రెడ్డి దిగజారి పనిచేస్తున్నారని, వైస్ చాన్స్‌లర్ ప్రసాద్‌రెడ్డి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తూ మందు పార్టీలను ఇస్తూ ఓటర్లను ఆకర్షించేపనిలో ఉన్నారని వీరు విద్యావంతులా.. బజారు మనుషులా అని రామకృష్ణ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అన్ని పార్టీలు ఉండాలని తాను ఒక్కడినే ఉండాలని జగన్‌మోహన్‌రెడ్డి అనుకోవడం అవివేకమన్నారు. ప్రజాస్వామ్యంకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా మాడి మసైపోతారని హెచ్చరించారు. జాతీయ ప్రాజెక్టు పోలవరం 2020డిసెంబరుకు పూర్తి చేస్తామని అప్పటి జలవనరులశాఖ మంత్రి చెబితే నేటి జలవనరులశాఖ మంత్రిమాత్రం ఎప్పుడు పూర్తి అవుతుందో చెప్పలేమనడం హాస్యాస్పదమన్నారు. కేంద్రప్రభుత్వం పోలవరంకు నిధులు ఇవ్వకుండ కర్ణాటకలో ఉన్న అప్పర్‌భద్రకునిధులు కేటాయించడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సహాయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఎన్నికల పరిశీలకులుగా హరి జవహర్‌లాల్

**అనంతపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** .స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ పత్రాలపరిశీలన కార్యక్ర మానికి ఎన్నికలపరిశీలకులు (ఉపాధ్యాయుల నియోజకవర్గం) హరిజవహర్‌లాల్ శుక్రవారం హాజరయ్యారు.సీనియర్ ఐఎఎస్ అధికారి హరిజవహర్‌లాల్ ఆహ్వానం పలికిన వారిలో జిల్లాకలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, ఆర్డిఓ మధుసూదన్ తదితరులున్నారు. హరిజవహర్‌లాల్ రాయలసీమజిల్లాలతో ప్రత్యేక అనుబంధం ఉంది. గతంలో ఆయన అనంతపురం జిల్లాలో ఆర్‌డిఓ తదితర పోస్టుల్లో పని చేశారు. శ్రీశైలం దేవస్థానం ఈఓగా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్సీ నేతల అరాచకాలు

### అభ్యర్థులను బలపరిచారని కడప, కర్నూల్లో ఏడుగురిని పోలీసులు కిడ్నాప్ చేయడం దుర్మార్గం: అచ్చెన్నాయుడు



**మంగళగిరి, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైసీపీ అడ్డదారులు తొక్కుతొందని, పోలీసులను అడ్డుపెట్టుకొని అరాచకాలు సృష్టిస్తున్నారు. పోటీలో ఉన్న స్థానిక సంస్థల అభ్యర్థులపై బెదిరింపులకు పాల్పడటం వైసీపీ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చె న్నాయుడు విమర్శించారు. అభ్యర్థులను బలపరిచిన వారిని పోలీసులే మాయం చేయడం ఒక్క జగన్ పాలనలోనే చూస్తున్నామని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థు లను బలపరిచినందుకు కడపలో ముగ్గురు, డోన్‌లో నలుగుర్ని కిడ్నాప్ చేసి వేదిం పులకు గురిచేస్తున్నారన్నారు. కర్నూలుజిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీని వాస్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించిన బోన్ చెరువుపల్లి ఎంపిటీసీ ఆలా శేఖర్, బేతంచర్ల కౌన్సిలర్లు పూజారి రామాంజనేయులు, నంధ్యాల మధు, గోపాల్‌లను పోలీసులు వేధించడం అప్రజాస్వామికం అన్నారు. గురువారం అర్ధరాత్రి వారిని స్టేష న్‌కు తీసుకెళ్ళి ఇంతవరకు వారి ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబసభ్యులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. కిడ్నాప్‌కు పాల్పడ్డ వైసీపీ నేతలు, వారికి సహకరించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరిగేలా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కిం జరపు అచ్చెన్నాయుడు కోరారు.

# నా కుమారుడు తప్పు చేయలేదని భావిస్తున్నా: ఎంపి మాగుంట స్పష్టీకరణ



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఢిల్లీ లిక్కర్ వ్యాపార లావాదేవీలకు సం బంధించి తన కుమారుడు తప్పు చేయలేదని భావిస్తున్నానని పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. స్థానికంగా తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పెదనాన్నకు చెడ్డపేరు తీసుకురానని తన కుమారుడు చెప్పాడని, మాగుంట కుటుంబానికి అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున ఎటువంటి వ్యాఖ్యలు చేయలేనని, భగవంతుని అనుగ్రహంతో తమకు న్యాయం జరుగుతుందని విశ్వసిస్తున్నామన్నారు. ఏడు దశాబ్దాలుగా వ్యాపార రంగంలో ఉన్నామని, పది రాష్ట్రాలలో తమ వ్యాపారాలు సజావుగా సాగుతున్నాయని, సుబ్బరామన్న స్ఫూర్తితో ప్రజాసేవలో ఉన్నామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే సాగుతామన్నారు. రాష్ట్రంలో కూడా ఏ తప్పుచేయలేదన్నారు. నా కుమారుడు రాఘవరెడ్డిని కోర్టులో కలిసినప్పుడు, నాన్న పెదనాన్న సుబ్బరామిరెడ్డి పేరు ఎప్పుడూ అప్రతిష్టపాలు చేయనని, మీకు తలవంపులు వచ్చే పనికూడా చేయనని నాకుమారుడు తెలిపాడన్నారు. అందుకే నాకు నా కుమారుడిపై నమ్మకం ఉందన్నారు. దీంతో నేను ధైర్యంగా ఉన్నా, జిల్లా ప్రజలు, నాయకులు నాకు ధైర్యం చెబుతూ భరోసా ఇవ్వడం పట్ల నాకు గర్వంగా ఉందన్నారు. నేను రాజకీయాల్లోకి వచ్చి 32 సంవత్సరాలని, సుబ్బ రామరెడ్డి నాకు రాజకీయ జీవితం ప్రసాదించిన తర్వాత, ఎటువంటి తప్పుడు రాజకీయాల్లో కూడా చేయకుండా సజావుగా సాగిపోతున్న కుటుంబం మాగుంట కుటుంబమన్నారు. త్వరతగతిన ఈ సమస్యలన్నీ తీరిపోయేలా భగవంతుడ్ని ప్రార్థించాలని మాగుంట జిల్లా ప్రజలను కోరారు.

**మాగుంట కుటుంబానికి అండగా నిలుస్తాం: మాజీమంత్రి బాలినేని స్పష్టీకరణ**



రాజకీయ కారణాలతోనే మాగుంట రాఘవరెడ్డి కేసులు ఎదుర్కొంటున్నాడని భావిస్తున్నామని, మాగుంట కుటుంబానికి ప్రజల పక్షాన అండగా నిలుస్తామని శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సుబ్బరామన్న ఆదర్శాలతో మాగుంట కుటుంబం ప్రజా సేవకు అంకితమైందని, కరోనా కష్టకాలంలో రాఘవరెడ్డి ముందుండి నిలిచి ప్రజలను ఆదుకున్నారన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలు మాగుంట కుటుంబాన్ని అభిమానిస్తారని, ప్రజల దీవెనతో రాఘవరెడ్డి కేసు నుండి బయట పడతాడని విశ్వసిస్తున్నామన్నారు. రాజకీయ కారణాలతో పెట్టిన కేసులను ముఖ్యమంత్రి ఎదుర్కొన్న తీరు కళ్ళారా చూశామని, అదే రీతిన రాఘవరెడ్డికి న్యాయం జరిగి ఉజ్వల రాజకీయ భవిష్యత్ ఉండాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
టెండరు కం ఆక్షన్ నోటీసు
నెం.07/2022-23, తేది: 24.02.2023
గ్రోయిల్/గ్రావెల్/ఎర్ర మట్టి ఎక్కడ ఉన్నది అక్కడే మరియు ఎలా ఉన్నది అలాగే టెండరు మరియు బహిరంగ వేలము ద్వారా కొనుగోలు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూలు లభ్యమగు తేది: 27.02.2023 ఉ.10.30గం. నుండి, టెండరు షెడ్యూలు అమ్మకం ముగింపు తేది: 06.03.2023 మ.2గం. వరకు. టెండరు షెడ్యూలు సమర్పించుటకు ఆఖరు తేది: 06.03.2023 మ.3.00గం. టెండర్లు తెరచు తేది: 06.03.2023 సా.4.00గం. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందవలెను.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, పి.ఐ.పి.ఆర్.ఎమ్.సి.విభాగము నెం.5, విజయవాడ.
DIPR.No. 7973/CL/Advt/1/1/2022-23 తేది: 24.02.2023

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.58/VMC/CDB/2022-23, Dt: 24-02-2023
1 Housing GGMP Works (31 works) Est. Rs.510.81 Lakhs (3 Days)
2 Roads, repairs, steps, hall, silt, wall, Greenery, Art installation (53 works) Est.1033.79 Lakhs (7 Days)
3 Art installation, G1, Greenery (17 works), Est. Rs.970.71 Lakhs (7 Days)
4 Roads, Building, drain, repairs, steps, culverts, water supply, UGD, Wall, water canon misting system (60 works) Est. Rs.1360.76 Lakhs (14 Days)

| | |
|---|---|
| Download/Receipt of tenders for S.L.No.1 | 25.02.2023 to 28.02.2023 |
| Download/Receipt of tenders for S.L.No.2 | 28.02.2023 to 07.03.2023 |
| Download/Receipt of tenders for S.L.No.3 | 01.03.2023 to 09.03.2023 |
| Download/Receipt of tenders for S.L.No.4 | 01.03.2023 to 15.03.2023 |

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in
Sd/- For COMMISSIONER

వార్త

మనసు నిశ్చలంగా ఉన్నవానికి విరోధులే ఉండరు.

-లా ఎస్ట్రేంజ్

-కబీర్

# విషసంస్కృతుల వలయంలో యువజనం!


ఆటపాటల్లో వైద్యవిద్యతోపాటు సాంకేతికంగా అన్నిరంగాల్లోనూ దేశయువత ఎంతో కీర్తిప్రతిష్టలు సంపాదించి దేశాన్ని అగ్రస్థానంలో ఉంచుతున్నదని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తం అవు తున్నది. ఇటీవల కాలంలో దేశంలో వివిధరాష్ట్రాల్లో బయటపడుతున్న మాదకద్రవ్యాల విక్రయాలు, వ్యభిచార రాకెట్లు దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నాయి. అందులోనూ ఈ అనైతిక కార్యక్రమాల్లో విద్యావంతులైన యువతీయువకులు పాలుపంచుకోవడం ఆందోళనకరంగా ఉంది. మాదకద్రవ్యాలు రవాణా చేస్తూ ఇంజినీరింగ్ విద్యార్థులే పట్టుబడుతున్న సంఘటనలు కలవరపరుస్తున్నాయి. వ్యభిచారం కంటే తీవ్రమైన మాదకద్రవ్యాల వ్యాపారం దేశంలో అనేక రాష్ట్రాల్లో చాపకిందనీరులా విస్తరిస్తున్నది. ఐదేళ్లక్రితం వరకు 270 జిల్లాలకే పరిమి తమైన ఈ మాదకద్రవ్యాల వ్యాపారం ఇప్పుడు 450 జిల్లాలకుపైగా చేరుకున్నట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. ఇకపోతే గంజాయిసాగు తెలుగురాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది.మొత్తం దేశానికేకాక ఇతర దేశాలకు కూడా ఎగుమతులు చేస్తున్నట్టు సమాచారం. గతంలో కొకైన్, బ్రౌన్ షుగర్ వంటి మాదకద్రవ్యాల వినియోగం పరిమితంగా ఉండేది.ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో సందుగొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వినియోగించేవారు కానీ పోలీసులంటే హడలెత్తి పోయేవారు. పట్టుబడితే జైళ్లలోనే మగ్గిపోవాల్సి ఉందిగా భయపడేవారు. రానురాను పోలీసులంటే భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలో ఉన్న లొసుగులతో తప్పించు కోవడం సులభమనే భావన పెరిగిపోవడంతో క్రమేణా ఒక వ్యూహం ప్రకారం వాడకందార్లను పెంచుకొని వ్యాపారాన్ని లాభసాటిగా మార్చుకుంటున్నారు. ఇక మాదకద్రవ్యాల విషయంలో కనీసం నియంత్రించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు కన్పించినా మద్యాన్ని మాత్రం పెంచిపోషిస్తున్నారు. సమాజం ఏమైనా, ప్రజల ఆరోగ్యం ఏమైనా తనకేమిటన్నట్లు ఆదాయమే లక్ష్యంగా దిగజారి పోయారు. మద్యంవ్యాపారుల మధ్యపోటీపెట్టి రుసుం పెంచుకుంటున్నారు. కొన్ని రాష్ట్రాలకు మద్యం ఆదాయమే ప్రధానవనరుగా ఎదిగిపోయింది. కొందరు మద్యం వ్యాపారులు నక్షత్రహోటళ్లు, క్లబ్‌లు, పబ్ యజమానులు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులు అవలంబిస్తున్నారు.అందులో భాగంగా ఎక్కువ కిక్ ఇచ్చేందుకు మద్యంలో, సిగరెట్లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. దీనికితోడు ఫామ్‌హౌస్‌ల పేరుతో రకరకాల అనైతిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. ఢిల్లీ, ముంబయి తదితర నగరాల నుండేకాక రష్యా, ఉజ్బికిస్థాన్ తదితర దేశాల నుండి అందమైన యువతులను తీసుకువచ్చి నాట్యం పేరుతో అర్ధనగ్నంగా చిందులు వేయిస్తున్నారు. మాదకద్రవ్యాల మత్తులో యువతీయువకులు వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. గతవారంలో కూడా ఫామ్‌హౌస్ మీద దాడిచేసి పోలీసులు కొందరు యువతీయువకులను అదుపులోకి తీసుకున్నారు.కొందరు మధ్యతరగతికి చెందిన యువకులు ఈ పబ్‌లకు మత్తులకు అలవాటుపడి డబ్బులేక దొంగతనాలవైపు కూడా మొగ్గుచూపుతున్నారు. ఇంజినీరింగ్, పోస్టుగ్రాడ్యుయేట్ చదువుకున్న కొందరు విద్యార్థులు దొంగతనాల్లో పట్టుబడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ పబ్‌లకు వెళ్లడం నక్షత్ర హోటళ్లలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అదే నాగరికత అని భావించి అందులో మునిగి తేలుతున్నారు. పండగలకు, పబ్బాలకు ప్రత్యేక కార్యక్రమాల పేరుతో క్లబ్బుల్లో, పబ్బుల్లో నృత్యాల పేరుతో చేసే వెకిలిచేష్టల విష సంస్కృతికి పరాకాష్ఠగా చెప్పొచ్చు. ఈ ఆనందకేళిలో విహరిస్తూ వాహనాలు నడుపుతూప్రాణాలు తీసిన సంఘటనలేకాదు తమ ప్రాణాలుపోగొట్టుకుంటున్న సందర్భాలు కూడాఉన్నాయి.అదే మన గొప్ప సంస్కృతిగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. నగరాల్లోనే కాదు పట్టణాలు దాటుకొని జిల్లా, మండల కేంద్రాలకు కూడా ఈ పాశ్చాత్య సంస్కృతి ప్రభావం క్రమేణీ విస్తరిస్తున్నది. గ్రామీణ జనజీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతి సంప్రదాయాలు క్రమేపీ బెల్ట్‌షాపుల ఆవిర్భావంతో ప్రవేశించిన పాశ్చాత్య నాగరికత వెల్లువలో కొట్టుకుపోతున్నాయి. ఒకనాడు మనం చేసుకునే ప్రతి పండగల్లోనూ, అడుగులోనూ మన సంస్కృతినాగరికత విశిష్టతా పరిమళాలు గుబాళిస్తుండేవి. మన కదలికలోనూ, మాటల్లోనూ సభ్యతాసంస్కారాలు వినయగౌరవభావాలు తొణికిసలాడుతుండేవి. వాటి స్థానంలో ఇప్పుడు డిస్కో, కేబరీ, క్లబ్ డ్యాన్సులు ప్రత్యక్షమవుతున్నాయి. ఇందులో మాదకద్రవ్యాలు చోటు చేసుకోవడంతో యువత బలైపోతున్నది. ఈ క్లబ్‌లను, పబ్‌లను పాలకులే పెంచిపోషిస్తున్నారని చెప్పొచ్చు. ఆదాయం పెరుగుతుండవచ్చునేమోకానీ జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. సమాజంపై విపరీత ధోరణులు చూపుతున్న ఈ విషసంస్కృతికి చరమగీతం పాడేందుకు రాజకీయాలకు అతీతంగా పాలకులే నడుం బిగించాలి. క్లబ్బుల్లో అంగాంగప్రదర్శనలు, ఈ మత్తు వినియోగం తదితర అనైతిక వ్యాపారాలపై ఉక్కుపాదం మోపాలి. మాదకద్రవ్యాల వ్యాపారంలో భాగస్వాములైన వారిలో పాత్రధారులనేకాకుండా వెనుక ఉన్న సూత్రధారులను కూడా బయటపెట్టాలి. ఎంతటి పెద్దవారు ఇందులో భాగస్వాములైనా తిరుగులేని సాక్ష్యాలతో కోర్టు ముందు నిలబెట్టి శిక్షలు వేయిస్తేనే ఈ విషసంస్కృతులకు కొంతమేరకైనా అడ్డుకట్టవేయగలుగుతాం.

ఎలా పొందాలో తెలుసుకుంటే అనంతమైన శక్తి మనిషి అందుబాటులో ఉంది.



ఆడమ్స్ బెక్

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులతో ప్రేమ జనించదు.



రహీమ్ ఖాన్

# అదుపు తప్పిన ర్యాగింగ్.. అడ్రసు లేని చట్టం

**తెలుగు రాష్ట్రాల్లో చట్టమైతే చేశారుకానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలుచేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లోపిస్తున్నది. సంఘటనలు వెలుగు చూస్తున్నప్పుడు వారం, పదిరోజుల పాటు హడావుడి చేయడం, హెచ్చరికలు చేయడం, ఆ తర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారిపోయింది. అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు సాధారణ ప్రత్యక్ష సాక్షులుఉండే అవకాశంలేదు. ఒకవేళ ఉన్నా వారు కోర్టుకు వచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు.అందుకే కోర్టులో రుజువుకాదనే ధైర్యంతో కొందరు ఇలా వ్యవహరిస్తున్నారు.నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకోగలిగితే ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు,చర్చలు అన్ని నిష్ప్రయోజనమే.పాలకుల ఉదాసీనతకు, చేతకానితనానికి ఇలా అమాయక విద్యార్థులు బలైపోతూ ఉంటారు.**

**దామెర్ల సాయిబాబ**

ర్యాగింగ్‌ని నిరోధించడానికి చట్టాలు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని పాలక పెద్దలు చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఈ విషసంస్కృతి విశ్వవిద్యాలయాలు, ప్రొఫెషనల్ కాలేజీలు దాటి ఇంటర్మీడియేట్ స్థాయిలోకి కూడా చేరుకుంటున్నది. కొత్తగా అడుగుపెట్టిన వారికి బెరుకు, భయం,జంకు పోగొట్టేందుకు చేపట్టిన పరిచయవినోద కార్యక్రమం కేవలం కొందరి విద్యార్థుల కారణంగా ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సెకండరీ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తును ఊహించుకుంటూ కాలేజీ అడుగుపెట్టే విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో ఎదురయ్యే అవమానాలు భరించలేక కొందరు తమలో తాము కుమిలిపోతుండగా, మరికొందరు అర్థాంతరంగా ప్రాణత్యాగాలు చేస్తున్నారు. అశ్లీల సాహిత్యం, నీలిచిత్రాలు, మత్తుపదార్థాలు, ఇతర బలహీనతలు ఈసంస్కృతిని మరింత రెచ్చగొడుతున్నాయి. పాశ్చాత్య సంస్కృతి విషవలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా వీరు చేస్తున్న ర్యాగింగ్ అనండి, లేక వేధింపులు అనండి సున్నిత మనస్కులు తట్టుకోలేకపోతున్నారు. తాజాగా వరంగల్‌లో కాకతీయ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్, వేధింపులతో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థి ప్రీతి ఆత్మహత్యకు ప్రయత్నించడం చర్చకు తెరలేపింది. తన సీనియర్ వేధింపులకు గురి చేస్తున్నాడని బుధవారం ఉదయం ఒక ఇంజెక్షన్ తీసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. సీనియర్ విద్యార్థి వేధింపులే కారణమని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై నలుగురు సభ్యులతో కమిటీని వేసినట్లు తెలంగాణ రాష్ట్ర వైద్యవిద్యా సంచాలకులు డాక్టర్ రమేష్‌రెడ్డి వెల్లడించారు. ఆ నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని, అయితే ర్యాగింగ్ జరగలేదని ఆయన అంటున్నారు.ఆరోపణలకు గురైన సీనియర్ విద్యార్థిని శుక్రవారం అరెస్టు చేసినట్లు వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్ చెప్పారు.అవమానకరంగా మాట్లాడడం కూడా ర్యాగింగ్ కిందకు వస్తుందని వాట్సాప్‌లో చాటింగ్‌లు అన్నీ చూసిన తర్వాత నిర్ధారణకు వచ్చామని సిపి వెల్లడించారు. ర్యాగింగా, వేధింపులా ఏదైనా అంత ఉన్నత విద్యను అభ్యసిస్తున్న యువతి ప్రాణాలు తీసుకునే స్థాయికి చేరిందంటే పరిస్థితులను అర్థం చేసుకోవాలి.సాధారణంగా పీజీ స్థాయిలో ర్యాగింగ్ చేసే సంప్రదాయం లేదనే వాదన వాస్తవమే కావచ్చు. పీజీలో ర్యాగింగ్ లేక పోయినా వేధింపులకు మాత్రం కొరత ఉండదు.గతంలో కూడా ప్రధానంగా వైద్యవిద్యలో ఉన్నత స్థాయిలో వేధింపుల విషయంలో ఎన్నోసార్లు ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుత సంఘటనలో బాధితురాలు తన సీనియర్ వేధిస్తున్నాడని తన తండ్రికి ఎప్పటికప్పుడు చెప్పుకొంటూనే ఉంది. ఒక దశలో తట్టుకోలేక ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసింది. ఇద్దరిని పిలిపించి కౌన్సిలింగ్ చేసి,వేరు వేరు చోట డ్యూటీ వేసి ప్రిన్సిపాల్ పంపారట.ఆమెకు టెన్షన్ మరింతగా పెరిగిపోయిందని సమాచారం.ఆమె భవిష్యత్తుపై భయాందోళనకు గురైనట్టు చెప్పన్నారు. ప్రస్తుతం ఆమె నిమ్స్ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నది. గతంలో వరంగల్‌లో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు ర్యాగింగ్‌కు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. హైదరాబాద్ గాంధీ వైద్యశాలలో మరొక విద్యార్థి ఆత్మహత్య కూడా ఈ కోవకు చెందిందే. ర్యాగింగ్‌కు, వేధింపులకు వెరసికొందరు ఏకంగా విద్యాభ్యాసానికే స్వస్తి చెబుతున్నారు. అప్పట్లోనే దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ శృతిమించడంతో ఉన్నతస్థాయిలో చర్చలు జరిగాయి. దీనిని ఆపకపోతే ఉజ్వలభవిష్యత్ ఉన్న మరిన్ని ప్రాణాలుబలయ్యే ప్రమాదం ఉందని సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది.ఈ దశలో కేంద్రం మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ కల్పించుకొని ర్యాగింగ్ నిరోధానికి చర్యలు చేపట్టాల్సిందిగా వివిధ రాష్ట్రప్రభుత్వాలను, దేశంలోని విశ్వవిద్యాలయాలకు, ప్రొఫెషనల్ విద్యా సంస్థలకు లేఖలురాసింది.అప్పట్లోనే ఆరురాష్ట్రాలు ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేసేందుకుచట్టాన్ని తీసుకువచ్చాయి. 1997 లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది.శిక్షలు కూడా కఠినంగానే ఉన్నాయి.అయినా ఇది ఆగడంలేదు.ర్యాగింగ్ పేరుతో రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో తమతోటి విద్యార్థినిపై తొమ్మిది మంది సీనియర్లు పైశాచికంగా ప్రవర్తించిన తీరు ఇప్పటికీ విద్యార్థిలోకం మరిచి

**ఒక్క మాట**

పోలేకపోతున్నది. ఉత్తర భారతదేశంలో కూడా ఈ రాక్షసక్రీడ అనేక ప్రొఫెషనల్ కాలేజీల్లో కొనసాగుతూనే ఉంది. ఇప్పుడు కళాశాలల ఆవరణలుదాటి బస్సుల్లో, రైళ్లల్లో, హోటళ్లలో తదితర పబ్లిక్ ప్రదేశాల్లో కూడా ప్రవేశిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. ఈ వికృత చేష్టల పట్ల ప్రజల్లో అసహ్యం ఏర్పడుతున్నా అవేమీ పట్టించుకోవడం లేదు. ఇది ఎంతవరకు వెళ్లిందంటే తమ కాలేజీకి చెందిన జూనియర్ కాకపోయినా, ఏ కాలేజీలో చదువుతున్నా తమకు ర్యాగింగ్ చేసే హక్కు ఉన్నట్లుగా కొందరు యువకులు వ్యవహరిస్తున్నారు.గతంలో ఇంజినీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కాలేజీకి వెళ్లివస్తుండగా ఇబ్రహీం బాగ్ వద్ద మరొక కాలే జీకి చెందిన విద్యార్థులు ఆపి ర్యాగింగ్ చేయడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుల్లో నలుగురిని పోలీసులు అరెస్టు చేసికేసులు పెట్టారు.ర్యాగింగ్ రోడ్ల మీదకు వచ్చిందన దానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. ఇక ఈ జాడ్యం కొన్ని ప్రాం తాల్లో ఇంటర్మీడియేట్ విద్యార్థుల్లో కూడా ప్రవేశించింది. తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో ఇంటర్మీడియేట్ విద్యార్థిని ఈ ర్యాగింగ్ వేధింపులను భరించలేక, బయటకు చెప్పుకోలేక పురుగు మందులు తాగి ఆత్మహత్యాయత్నం చేస్తే ఆగమేఘాలపై ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఇలా ఎన్ని ఆదేశాలు ఇచ్చినా,ఎంతటి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్తున్నా ఇది ఆగడం లేదు.ప్రాణసమానంగా పెంచుకున్న తమ బిడ్డలు తమ కళ్లముందే చదువు, సంస్కారం ఉందనుకున్న కొందరి వింతపశువుల వికృత చేష్టలకు బలైపోతే ఆ గర్భశోకం వర్ణనాతీతం.రకరకాల మనస్తత్వంగల మనుషులుంటారు. కొందరు ఒంటరిగా ఉండడా నికి ఇష్టపడతారు. మరికొందరు నలుగురితో కలివిడిగా పోవాలను కుంటారు. అంతేకాదు ఎలాంటి అవమాన పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొంటారు.కానీ సున్నిత హృదయులు ఏ చిన్న అవమా నాన్ని తట్టుకోలేరు. తల్లడిల్లిపోతారు. ఇవన్నీ ఆయా మనస్తత్వాల తోపాటు పెరిగిన వాతావరణాన్ని బట్టి కూడా ఉంటుంది.కొందరు సీనియర్ల వికృత చేష్టలకు విభిన్న రకాల్లో స్పందన ఉంటుంది. అందుకే ఒకరిని ర్యాగింగ్ చేశాం కదా అని అదేపద్ధతిలో మరొ కరిపై కూడా ర్యాగింగ్ ప్రయోగం చేయడంతో స్వాభిమానంతో ఆత్మహత్యలులాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఈ విషయం సీనియర్లు గ్రహించలేకపోతున్నారు. ఏదిఏమైనా యుక్తవయసులో ఉన్నసున్నిత మనస్తత్వంగల కొందరు యువతీ యువకులు ఈ రాక్షసక్రీడను భరించలేకపోతున్నారనేది వాస్తవం. గతంలో తమిళ నాడులోని రాజముత్తయ్య మెడికల్ కాలేజీలో జరిగిన సంఘట నపై ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు కొంత ఫలితాలను ఇచ్చాయనే చెప్పొచ్చు. మద్రాస్ యూనివర్సిటీ మాజీ వైస్‌ఛాన్స లర్ కుమారుడినే ర్యాగింగ్ చేస్తూ సీనియర్ విద్యార్థి ఏకంగా హత్యచేశాడు.ఈ కేసు పరిశీలిస్తే చిన్నవిషయమైనా పట్టుదలకు పోతే ఎలాంటి విపత్కర పరిణామాలకు దారి తీస్తుందో అవగత మవుతుంది. 1996 నవంబరు ఆరో తేదీన జాన్ డేవిడ్ అనే విద్యార్థి తన జూనియర్ అయిన వైస్‌ఛాన్సలర్ కుమారుడిని తన రూమ్‌కు తీసుకువెళ్లి ర్యాగింగ్‌లో భాగంగా తన రికార్డుబుక్ రాయమని ఆదేశించాడు. తాను వైస్‌ఛాన్సలర్ కుమారుడిని అయినందున తనను ఏమీచేయలేడనే ధైర్యంతో రికార్డు బుక్ రాసేందుకు నిరాకరించాడు.దీంతో తానుసీనియర్‌గా చెప్తున్నా ఆదేశాలను పాటించలేదనే పట్టుదల,అహం డేవిడ్‌లోపెరిగిఆగ్రహం అవధులు దాటి హత్యకు దారితీసింది. తిరుగులేని సాక్ష్యాలతో అక్కడిపోలీసు యంత్రాగం నిందితుడిని న్యాయస్థానం ముందు నిలబెట్టింది.గొప్ప వైద్యుడై పేరుప్రతిష్టలు సంపాదించి పెడతాడని ఆశలుపెంచుకున్న తల్లిదండ్రులను దృష్టిలోఉంచుకొని మరణశిక్షను వేయడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానిస్తూ 28 సంవత్సరాల కఠిన కారాగారశిక్ష విధించారు.ఇది ఆనాడు తమిళనాడులో సంచలనం కలిగించడంతోపాటు విద్యార్థిలోకంలో భయాన్ని సృష్టించింది. ర్యాగింగులు తగ్గుముఖం పట్టాయి.తెలుగు రాష్ట్రాల్లో చట్టమైతే చేశారుకానీ దాన్ని త్రికరణశుద్ధిగా అమలుచేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లోపిస్తున్నది. సంఘటనలు వెలుగు చూస్తున్నప్పుడు వారం, పదిరోజుల పాటు హడావుడి చేయడం, హెచ్చరికలు చేయడం, ఆ తర్వాత మరిచిపోవడం పరిపాటిగా మారిపోయింది.అన్నింటికంటే ముఖ్యంగా ర్యాగింగ్ చేసేటప్పుడు సాధారణప్రత్యక్ష సాక్షులుండే అవకాశం లేదు.ఒకవేళ ఉన్నా వారు కోర్టుకు వచ్చి సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు. అందుకే కోర్టులో రుజువు కాదనే ధైర్యంతో కొందరు ఇలా వ్యవహరిస్తున్నారు.నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకో గలిగితే ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం. ఆ రకమైన దృఢసంకల్పం లోపించినప్పుడు ఈ చట్టాలు,చర్చలు అన్ని నిష్ప్రయోజనమే. పాలకుల ఉదాసీనతకు, చేతకానితనానికి ఇలా అమాయక విద్యార్థులు బలైపోతూ ఉంటారు. ●

## ప్రజావాక్కు

### పెరుగుతున్న అసమానతలు

వరల్డ్ ఎకనామిక్ ఫోరం 2023లో విడుదల చేసిన సర్వైవల్ ఆఫ్ ఆది రిచెస్ట్ ది ఇండియా సప్లిమెంట్ అనబడే నివేదికలో మనదేశంలో నానాటికీ పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై పలు ఆసక్తికర,ఆశ్చర్యకర విషయాలువెల్లడయ్యాయి. అత్యంత సంపన్నులు,కడుపేదలమధ్య పెరుగుతున్న అగాధాలతో ప్రపంచ జనాభాలో అధికశాతం ఆకలి చావుల అంచున నిలబడ్డారని తేల్చింది. 2021ఆర్థికసంవత్సరం అంతానికి భారతదేశంలోని ఒక శాతం సంపన్నుల వద్ద 40.5 శాతం సంపద మూలుగుతుండగా, 50 శాతం పేదల వద్ద మూడు శాతం సంపద మాత్రమే ఉందని తెలుస్తున్నది. దేశంలోని 10 శాతం అత్యధిక ధనవంతుల నుంచి జిఎస్టీ పన్ను కేవలం మూడు శాతం వసూలవుతుండగా, 50శాతం దిగువ వర్గాల బడుగుల నుంచి 64శాతం వసూలుఅవుతున్నట్లు సదరు నివేదిక వెల్లడించింది. దేశంలోఉన్న బిలియనీర్ల నుంచి 20 శాతం పన్నులు వసూలు చేయగలిగితే ఆ డబ్బుతో 50లక్షల పాఠశాల ఉపాధ్యాయులకు ఒక యేడాది వేతనాలు ఇవ్వవచ్చని అంచనా వేశారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సమగ్ర భూసర్వే ఎప్పుడు?

హైదరాబాద్ సంస్థానంలో నిజాం కాలంలో జరిగిన భూ సర్వే 80 సంవత్సరాలు దాటినప్పటికీ ఇంతవరకు నవీకరణకు నోచుకోకపోవడంతో అనేక భూ సమస్యలు తలెత్తుతున్నాయి. భూమి రికార్డులకు, క్షేత్రస్థాయిలో ఉన్న భూ పరిస్థితికి తేడాలు ఉండడంతో పంచాయతీలు, అన్నదమ్ముల మధ్య, కుటుంబ సభ్యుల మధ్యవివాదాలు తలెత్తి మొత్తంగా సామాజిక అశాంతి ప్రబలుతుంది.పోలీసుస్టేషన్‌లు, కలెక్టర్ గ్రీవెన్స్‌కు వచ్చే ఎన్నో అర్జీలుభూమిసమస్యలకు సంబంధించినవేకావడం గమనార్హం. ఇదే అదనుగా అనేక రౌడి మూకలు సంఘ విద్రోహకశక్తులు చట్టాన్ని తమచేతుల్లోకి తీసుకొని చట్టవ్యతిరేక సెటిల్‌మెంట్లకు, భూదందాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి సమగ్ర సర్వే జరుపుతామని శాసనసభలో,బయటఎన్నోసార్లు ప్రకటించారు. కానీ ఇంతవరకు భూ సర్వే జరగనే లేదు.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగాం జిల్లా

### పశువులతో ప్రమాదం

కుక్కల దాడిలో పనిబాలుడు ప్రాణం కోల్పోవడంతో రాష్ట్ర హైకోర్టు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. అదే తరహాలో రాష్ట్రంలో పందులు గ్రామాలలో అపరిశుభ్రతను సృష్టిస్తున్నాయి. కోతులు కూడా రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. ఇలాంటి సమస్యలను స్థానికంగా అధికారులు వెంటనే పరిష్కరించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఎడతెగని యుద్ధానికి యేడాది పూర్తి

ఉక్రెయిన్‌పై రష్యా సైనికచర్యగా మొదలైన తగాదా పూర్తిస్థాయి యుద్ధంగా రూపు సంతరించుకొని నేటికి అంటే మార్చి 24కి యేడాది పూర్తి చేసుకుంది. కనుచూపు మేరలో ఆగే సూచనలు కాదు కదా తగ్గే సూచనలు కూడా లేవు. ప్రపంచ ఆర్థిక స్థితికి అపారనష్టం కొనసాగుతోంది. ఉక్రెయిన్‌వెనుక అమెరికా, నాటో దేశాలు బహిరంగంగానే నిలుచున్నాయి.ఉక్రెయిన్ యుద్ధభూమిలోకి సాక్షాత్తూ అమెరికా అధ్యక్షుడే ప్రత్యక్షమై రష్యాకు వ్యతిరేకంగా తన పూర్తి మద్దతు తెలియచేశాడు. రష్యా ఒంటరిగా కనబడుతున్నా దాని వెనుకచైనా, ఇరాన్,ఉత్తర కొరియా తాము న్నామంటూ స్పష్టంగానే తెలియచేస్తున్నాయి. అటుతిరిగీ, ఇటు తిరిగీదెబ్బ మాత్రంప్రపంచ దేశాలన్నింటికీ గట్టిగానేతగులుతోంది. ముఖ్యంగా ఆహార పదార్థాలు, ఇంధనం రూపంలో కొరతనుభవిస్తున్నాయి. రష్యా చుట్టుపక్కలదేశాల్లో వ్యాపిస్తూ నాటో కూటమి ఆ దేశాన్ని అభద్రాభావంలోకి నెట్టింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### బయో ఏషియా చక్కని వేదిక

ఫార్మా, లైఫ్‌సైన్స్ రంగాలలో భారత్ సాధిస్తున్న ప్రగతిని ప్రపంచదేశాలకు చాటేందుకు, ఔషధ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు బయో ఏషియా సదస్సు చక్కటి వేదిక కానుంది. హైదరాబాద్ వేదికగా మూడు రోజులపాటు సాగనున్న ఈ సదస్సులో 50దేశాలనుంచి మూడువేల మందికిపైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. కరోనా తర్వాతప్రపంచ దేశాలన్నీ ఫార్మా లైఫ్ సైన్సెస్ రంగాల్లో భారత ప్రాముఖ్యతను గుర్తించాయి. ప్రపంచ టీకా రంగానికి హైదరాబాద్ ఉత్పత్తి కేంద్రంగా మారిపోయింది. ఇక్కడ పెట్టుబడులను పెట్టేందుకు ఔషధ సంస్థలు ఆసక్తి కనపరుస్తున్నాయి. ఈ సదస్సుతో ఔషధ రంగం కొత్త ఊపుతో మరింత బలోపేతం కానుంది. ఔషధ రంగంలో ఉజ్వల భవిష్యత్తు ఉన్నందున ఎందరో విద్యార్థులు ఫార్మా విద్య అభ్యసించేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బోర్లకు మీటర్ల బిగింపు

ఇప్పటికే కేంద్రప్రభుత్వం పెట్టినషరతులతోరాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ బోర్లకుమీటర్లు బిగించే ప్రయత్నం పట్ల రైతుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతున్నా ఈ ప్రక్రియలో ముందుకువెళ్తూనేఉంది. ఈప్రాజెక్టు విజయవంతం అయితే, వచ్చే రెండేళ్లలో రాష్ట్రమంతటా ఈ మీటర్ల బిగింపు ప్రక్రియ పూర్తవుతుందని, ఇంటి యజమానులకు చెప్పకుండా, వారి అనుమతి లేకుండా ఏకపక్షంగా నీటి మీటర్ల బిగింపు ప్రక్రియ పట్ల తీవ్ర స్థాయిలో వ్యతిరేకత ఎదురవుతుది.

-కె.నారాయణ, విజయవాడ

# పోలీసు, ఉద్యోగ వ్యవస్థలు మారితేనే అసలైన ప్రజాస్వామ్యం

**తిరుమలశెట్టి సాంబశివరావు**

మనకు స్వాతంత్య్రం లభించి 75 సంవత్సరాలు గడిచినా ప్రజాస్వామ్యంలో అవసరమైన స్వతంత్ర భావాలు మన సమాజంలో ఇంకా ఏర్పడలేదు. ప్రజలేమో నాయకుడు తమ వాడైతే ఎన్ని తప్పుడు పనులు చేసినా గుడ్డిగా సమర్థించడం, ప్రజలు పూర్తి మెజార్టీ ఇచ్చారు గనుక ఏ పని చేయడానికి అయినా లైసెన్స్ ఇచ్చినట్లు అధికార పక్షం విర్రవీగటం,అధికారులేమో పాలక పార్టీకి వత్తాసు పలకడం, వారికి తెలియని సమాచారం కూడా అందించడం ఎక్కువైంది.ముఖ్యంగా సమాజంలో శాంతిభద్రతలు కాపాడవలసిన పోలీసుశాఖ నిర్వీర్యమైపోతుంది. తాజాగా గన్నవరంలో పోలీసులపై విధ్వంసకారుల దాడి. పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎకసెక్కాలు ఆడిందన్న సామెతలా అక్కడ పోలీసులే నేరస్తులను బతిమాలటం,వారి చేతిలో రాళ్లదెబ్బలు తినే దుస్థితి ఎందుకు వచ్చింది? గన్నవరంలో ఆ రోజు ఉదయం నుండే పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్న స్థితిలో టిడిపి ఆఫీసుపై దాడి సమాచారంతో, తగిన సిబ్బందితో వెళ్లి విధ్వంసాలు, దాడికి పాల్పడుతున్నవారు ఏ పార్టీ అయినా టియర్‌గ్యాస్, లాఠీచార్జ్ వంటి కఠిన చర్యలు తీసుకొని వుంటే ఇలా బరితెగించే సాహసం చేయరు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే నేరస్తులని ఫ్రెండ్స్‌లా బుజ్జగించడం కాదు, బాధితులకి, నిర్దోషులకి ఫ్రెండ్స్‌గా నిలవడం. వీడియో సాక్షిగా కనిపిస్తున్నా దోషులను అరెస్ట్ చేయకుండా బాధితులపైనే కేసులు పెట్టడం మరో జోకు. అత్తమీద కోపం దుత్తమీద చూపినట్లు పైవారి ఒత్తిడితో ప్రతిపక్ష నేతలు, అమాయకుల మీద



లాఠీలు ఝుళిపించడం కాదు. అసలు నేరస్తులపై చూపాలి. ఐఏఎస్, ఐపిఎస్ వంటి ఉన్నత విద్యలతో ప్రజలకి మార్గదర్శకంగా ఉండవలసిన వారు కులపిచ్చితోనో, ప్రమోషన్లకోసమో, మరో కారణంతోనో పదవిపోతే ఎందుకూ చెల్లని, ఏ అర్హతలేని పాలక పెద్దల అక్రమ చర్యలని సమర్థిస్తున్నందువల్లే. సైనికుల వలె, పోలీసులూ నిత్యం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నా ప్రజల్లో తగిన గుర్తింపు లేదు. ఈ రాజకీయ నేతల వైభోగం ఐదు సంవత్సరాలే. అక్రమాలకి పాల్పడే వారి జాతకాలు ప్రభుత్వ యంత్రాంగం చేతిలోనే ఉంటాయి. పైగా పాలక పెద్దలు ఏదైనా అక్రమ చర్యలకు పాల్పడితే కట్టడి చేయడానికి న్యాయస్థానాలు ఉన్నాయి. మహా అయితే బదలీ చేస్తారు. పాముకి పాలు పోసినట్లు, రౌడీలు, నేరస్తులకు ఇలా ఊతమిస్తే భస్మాసుర హస్తంలా భవిష్యత్తులో సమాజానికి, వారికి వారి కుటుంబాల భద్రతకూ ముప్పేనని గ్రహించాలి. కనుక ఉద్యోగ సంఘాలు జీతభత్యాలే గాక, ఇటువంటి సమస్యలపై చర్చించుకొని ప్రభుత్వ పెద్దల అక్రమాలకు తమ పరిధిలో తోడ్పడకుంటే చాలు. అమెరికా, బ్రిటన్, యూరప్ వంటి ప్రజాస్వామ్య దేశాల్లో ప్రభుత్వ యంత్రాంగం స్వతంత్రంగా,ఎంతో బాధ్యతగా చట్టప్రకారం నడుచుకుంటుంది. అమెరికా అధ్యక్షుడికి ప్రపంచ పోలీసు అని పిలిచేటంత సర్వాధికారాలున్నాయి. అటువంటి అధ్యక్షుని కూతురికి కూడా ఒకసారి రోడ్డు రూల్స్ పాటించలేదని పోలీసులు జరిమానా విధించారట. అక్కడచట్టం ముందు అందరూ సమానమే. (రూల్ ఈజ్ ఫర్ ఆల్. ఇక్కడేమో రూల్స్ ఆర్ ఫర్ ఫూల్స్ అంటారు) కనుక ఇకనైనా ఉద్యోగ, పోలీసు వ్యవస్థలు చట్టప్రకారంగా, సక్రమంగా వ్యవహరిస్తేనే మనది నిజమైన ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతుంది. ●

# చిన్నారుల బతుకులు కుక్కలు చింపిన విస్తరేనా?



**పూసాల సత్యనారాయణ**

ఇందు గలడు అందు లేదని సందేహం వలదు ఎందెందు వెతికినా అందందే గలడు' సుమీ' జర భద్రం బిడ్డో! అన్న చందంగా ఉంది భాగ్యనరంలో రోడ్లపై విచ్చలవిడిగా విహరించే వీధి కుక్కలు మూకుమ్మడిగా విజృంభించి చిన్నారులపై పడి విచక్షణారహితంగా పిక్కలు తీస్తుంటే వారు చేసే ఆర్తనాదాలు అరణ్యరోదనలే అయ్యాయి. హృదయ విదారక దృశ్యాలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడం అందరికీ ఆందోళన కలిగించింది. విశాఖ పట్నంలో ఒకఇంటి ముందు ఉన్న ఒకటిన్నర సంవత్సరం శిశువును వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి ముఖం నుండి కాలి గోటి వరకు దాదాపు రెండు వందల యాభై గాట్లతో బీభత్సం సృష్టించాయి. శరీరాన్ని ముక్కలు ముక్కలుగా కొరడంతో చిన్నారి పొట్ట నుంచి పేగులు కూడా బయట పడ్డాయి. ఇలా పసి ప్రాణాలను బలి తీసుకుంటున్న వీధి కుక్కల నివారణ చర్యలు తీసుకున్న దాఖలాలు ఉంటే ఒట్టు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విషాదకరమైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఎవరు ఏమిచ్చినా ఓదార్పు మాటలు చెప్పినా ప్రాణాలు తిరిగి రావు కదా! తల్లిదండ్రుల గర్భశోకాన్ని కూడా తీర్చలేవు. వైద్యశాఖ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో గత యేడాది జనవరి నుండి నవంబరు వరకు 1,68,367 మంది కుక్కకాటుకు గురయ్యారని తెలుస్తుంది. కేవలం హైదరాబాద్ నగరంలో 6.5 లక్షల కుక్కలు ఉన్నాయి. అవి రోజుకు సుమారు 400 మందిని కాటు వేస్తున్నాట్లు తెలుస్తుంది. అలాంటి బాధితులు యాంటీ రేబిస్ సూదిమందు కోసం వస్తున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో గమనించాలి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎం) గణాంకాల ద్వారా తెలుస్తుంది. మొత్తం మీద అత్యధిక కుక్కకాటు కేసులు హైదరాబాద్‌లోనే 17,361 నమోదు కాగా, వాటిలో పెంపుడు కుక్కల కాటు కారణంగా 29 శాతం మంది గాయపడుతున్నారు.ఇంతలా జరుగుతుంటే మునిసిపాలిటీ సంబంధిత సిబ్బంది, అధికారులు తమాషా చూస్తున్నారా? గ్రామ పంచాయతీ పరిధిలో కుక్కల నుండి రక్షణ కల్పించిన చర్యలు మచ్చుకైనా కానరావు. 71 శాతం మంది వీధికుక్కల కాటుతో బాధపడుతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు ఉంటున్నారు? పరిపాలన యంత్రాంగం అవినీతి మత్తులో తేలి



యాడుతూ ఉందా! ఎందుకు చలనం లేదు? పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్కడా? ఎంకి పెళ్లి సుబ్బిచావు కొచ్చినట్లు కుక్కలను పట్టుకున్నవాళ్లు జంతుప్రియులు ఇచ్చిన డబ్బులకు ఆశపడి పక్కగల్లీలో ఒదిలిపెడుతున్నట్లు వార్తలు మార్మోగుతున్నాయి. ఇది సిబ్బంది చేసేనిర్వాకం. జంతువులను ప్రేమించే వారు తోటి మానవుడు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటే మానవత్వం పరిమళించదా! అదే ప్రేమ అనాథలపై చూపితే మానవీయ విలువలు చిగురులు తొడుగునా! నడిరోడ్డుపై మనుష లను వెంటాడి నరుకుతుంటే రక్తం వరదలై పారుతుంటే రక్షించే బదులు వీడియో తీస్తారా! ఇది మనుషులు చేసే పనేనా! ఇంకెప్పుడు మారేది మనిషి? వీధి కుక్కల సంఖ్య గణనీయంగా తగ్గిస్తే భారీ ఎత్తున మందులు సమకూర్చే అవసరం ఏముంది? కుక్క కాటుతో వచ్చే రేబిస్ వ్యాధితో సంభవిస్తున్న మరణాలు అధికశాతంగా భారత దేశంలోనే ఉన్నాయని పాలకులకు తెలియదా! ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎన్నోసార్లు హెచ్చరించినప్పటికీ వ్యాధి నిరోధక టీకాలను అందుబాటులోకి తెచ్చారా? అదీ లేదు. తెలంగాణలోనే 25 లక్షల వరకు వీధి కుక్కలు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే ఐదు లక్షల 75వేల వరకు ఉన్నట్లు మున్సిపల్ అధికారులు చెప్పడమే సరిపోయింది. వీటిని నియంత్రించేందుకు స్టెరిలైజేషన్ కార్యక్రమం చేస్తున్నట్లు రికార్డులు చెప్తున్నా అదివాస్తవానికి ఎంతోదూరం. కుక్కల పునరుత్పత్తి ప్రక్రియకు కళ్లెం వేయడానికి స్టెరిలైజేషన్ కార్యక్రమానికి ఈ ఐదేళ్లలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టినప్పటికినీ బూడిదలో పోసిన పన్నీరే ఎందుకు అయింది! మందుల కొనుగోలులో అవినీతి చోటు చేసుకొని బాధితులకు అందుబాటులోకి రావడం లేదు. ప్రసార మాధ్యమాలలో కుక్కల బెడద సంచలనం సృష్టించినప్పుడు మాత్రమే అధికారులు హడావుడి హంగామా చేస్తారు. ఆ తర్వాత ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంటుంది. ఇదీ మన సర్కారీ తీరు. మున్సిపాలిటీలు పంచాయతీలు త్రికరణశుద్ధిగా పనిచేస్తే వీధి కుక్కల బెడద ఉండేనా! అవినీతి, లంచగొండితనం, స్వార్థం, దురాశ ప్రభుత్వ ఉద్యోగులలో కరడుగట్టి ఉన్నది అది సోషల్ మీడియా ద్వారా ప్రజలందరూ వీక్షించుతూనే ఉన్నారు. అంకితభావం నిజాయితీ పాలకుల మాటల్లో తప్ప ప్రభుత్వ చేతల్లో మాత్రం అగుపడదు. ఎన్ని చట్టాలు ఉన్నా అమలు చేయకుంటే అన్నీ సున్నా. ఒక దిక్కు ప్రభుత్వసంక్షేమ పథకాలు పత్తాలేకుండాపోతుంటే సందట్లో సడేమియాలా ఈవీధి కుక్కల బౌభౌలు ఒకటి. మనుషుల పుట్టుక కన్న మా సంఖ్యనే ఎక్కువని రోడ్లపై సైనికుల్లా పరేడ్ చేస్తూ రుజువు చేస్తున్నాయి. కరోనాను తరిమి కొట్టిన ప్రభుత్వం కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించలేదా? పాలకులు ఈ సమస్యపై దృష్టి పెట్టి ఛాలెంజ్‌గా తీసుకొని కుక్కలు చేసే ఆగడాల నుండి ప్రజలకు రక్షణ కల్పిస్తారని ఆశిద్దాం. ●

# యూనానీ ఆసుపత్రిలో వైద్యుని నియామకం జరిగేనా?

చాట్రాయి,పిబ్రవరి23,ప్రభాతవార్త: చాట్రాయి మండలంలోని చిత్తపూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ యూనానీ వైద్యశాలలో వైద్యాధికారి లేక 17 ఏళ్లు కావస్తున్నా పట్టించుకునే నాధుడే కరవయ్యారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుండి యూనానీ వైద్యానికి అలవాటుపడిన రోగులు ఆసుపత్రికి వచ్చి కాంపౌండర్ ఇచ్చిన మందులు తీసుకొని సరిపెట్టుకోవల్సిన దుస్థితి ఏర్పడింది. వెనుకబడిన చాట్రాయి మండలంలో యూనానీ అంటే



ఆయుర్వేదం మందుల వలె చాలామంది రోగులు తమ రోగాలను తగ్గించుకున్నారు. ఒకప్పుడు వైద్యాదికారులు ఉన్న సమయంలో నిత్యం వందల సంఖ్యలో వచ్చి మందులు తీసుకొని వెళ్లేవారు. అయితే ఇక్కడ పనిచేస్తున్న వైద్యాధికారి బదిలీపై 17ఏళ్ల క్రితం వెళ్లిపోగా అప్పటినుండి కాంపౌండరే రోగులకు గతి అయినట్లు అయింది. ఇప్పటికీ నిత్యం రోగులు వస్తున్నప్పటికీ కాంపౌడర్ ఇచ్చిన మందులు తీసుకొని వెళ్తూనే ఉన్నారు. 1955లో యూనానీ వైద్యశాలను చాట్రాయిలో ఏర్పాటు చేయగా తర్వాత స్థలప్రభావం వల్ల 1959లో చిత్తపూరు గ్రామానికి తరలివెళ్లింది. అక్కడ దాతలు ముందుకు వచ్చి వైద్యశాల ఏర్పాటుకు సహకరించటంతో పాటు ఆసుపత్రికి భవనాన్ని కూడా దాతలు నిర్మించటంతో అక్కడికి తరలించారు. ఆ సమయంలో వైద్యాధికారి, కాంపౌండర్‌తోపాటు ఇతర సిబ్బంది కూడా మొత్తం అయిదుగురు ఉండేవారు.ఆ సమయంలో చాలామంది పల్లె ప్రాంతాల నుండి ఎండ్ల బండ్లు కట్టుకుని మరీ ఆసుపత్రికి వెళ్లవారని పలువురు తెలియచేస్తున్నారు.దాతల నిర్మించిన భవనం ఇటీవల కూలిపోగా ప్రభుత్వం నూతనభవనాన్ని కూడా నిర్మించి మందులు సరఫరా చేస్తోంది కాని వైద్యాధికారిని మాత్రం నియమించకపోవటంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ ఆసుపత్రికి పూర్వవైభవం వచ్చే విధంగా వైద్యాధికారిని నియమించి నిరుపేదలకు వైద్యసదుపాయం అందించాలని పలువురు కోరుతున్నారు.

# విజయవాడ వార్త

## శ్రావ్యంగా తరిగొండ వెంగమాంబ సంకీర్తనలు



గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై బెల్లంకొండ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షురాలు చింతలపాటి రమాగోపాలకృష్ణన్ ఆద్వర్యంలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ సంకీర్తనల గానం జరిగింది.గాయనీ మణులు చింతలపాటి రమామహేశ్వరీ, పావని,అంజనీదేవి,ప్రణవి,వెంగమాంబ కీర్తనలు,అన్నమయ్య సంకీర్తనలను శ్రావ్యంగా గానం చేశారు.వీరికి మృదంగంపై జగన్మోహిని,వయోలినపై పాలేటి గోవర్ధన్ చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.తిరుప్పావై అమృతవర్షిణి డాక్టర్ కోగంటి వెంకట శ్రీరంగనాయకి వ్యాఖ్యానంతో కార్యక్రమం భక్తిరసమయంగా సాగింది. ఆలయ సంయుక్త కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,నూతలపాటి తిరుపతయ్య జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.

# అంబేద్కర్ స్మృతివనం పనులు వేగవంతం

విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: రాబోయే రెండు రోజుల్లో స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ కాంస్య విగ్రహం బూట్ల పార్టులను నిలబెట్టడానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి స్వరాజ్య మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్

**అధికారులకు విఎంసి కమిషనర్ ఆదేశం**

స్మృతివనం,128 అడుగుల కాంస్య విగ్రహ ఏర్పాటు పనులను పర్యవేక్షించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు నిర్వహించాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆయన ఆదేశించారు. సిఎం ఆదేశాల మేరకు నిర్ణీత గడుదు లోగా అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, అవసరమైతే అదనంగా పనిచేసే వారిని ఏర్పాటు చేసుకొని, రాత్రి వేళల్లో కూడ పనులు చేసి త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫ్లోరింగ్ కోసం ఉంచిన గ్రానైట్ డిజైన్స్‌ను ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు క్వాలిటీ కంట్రోల్ అధికారి పాండురంగారావు,ఏపిఐఐసి అధికారులు,కెపిసి ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



## తిరువూరు నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షునిగా సురేష్

ఎ కొండూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిది ఆదేశాల మేరకు ఎ కొండూరు మండలం సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తేళ్లూరి సురేష్ తిరువూరు నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా టి.సురేష్ శుక్రవారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ నియోజకవర్గంలోని తిరువూరు, ఎ కొండూరు, గంపలగూడెం, విస్సన్నపేట మండలాల్లోని గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల సమస్యలు, గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే రక్షణనిధి సహకారంతో కృషి చేస్తానని, ఎమ్మెల్యే తనను నియోజకవర్గ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడిగా ఎంతో నమ్మకంతో నియమించినందుకు ఎమ్మెల్యే రక్షణనిధి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తనపై ఉంచిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే రక్షణనిధిని సన్మానించి శాలువాతో సత్కరించి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన నాయకులు కాలసాని చెన్నారావు, దాసరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## 'డయల్ యువర్ పోలీస్ కమీషనర్'కు 8 ఫిర్యాదులు



విజయవాడ క్రైం,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: ప్రతి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమంలో సిపి క్రాంతి రాణా టాటా ప్రజల నుండి 8 ఫిర్యాదులను ఫోన్ ద్వారా అందుకున్నారు. వీటిలో ట్రాఫిక్ సమస్యలు, అసాంఘిక శక్తులు,కుటుంబ కలహాలు,ఆర్థిక నేరాలు,స్థలం తగాదాలు ఉన్నాయి. ఆయా సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆయన సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## మామిడిలో తామర పురుగుల నివారణ చర్యలు

ఎ కొండూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం రేపూడి గ్రామంలో జిల్లా ఉద్యానవన అధికారి బాలాజీ కుమార్, నూజివీడు మామిడి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాధారాణి, కీటక శాస్త్రవేత్త, డాక్టర్ స్రవంతి, మండల హార్టీకల్చర్ ఆఫీసర్ నరేంద్రకుమార్ వివిధ మామిడి తోటలను శుక్రవారం పరిశీలించి మామిడి రైతులకు సలహాలు, సూచనలు అందచేశారు. ప్రస్తుతం తేనె మంచు ఉధృతి ఎక్కువగా వుందని తేనె మంచు, తామర పురుగులు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు థయోమిథాక్సమ్ మందును ఉపయోగించవచ్చని, అలాగే తోటల్లో కలుపుమొక్కలు, గడ్డి, ఎండు పుల్లలు లేకుండా శుభ్రంగా ఉంచాలని ప్రస్తుత సమయంలో తేలికపాటి తడి ఇచ్చి ఒక్కో చెట్టుకు 500 గ్రాముల యూరియా, 500 గ్రాముల పొటాష్ వేయాలని మామిడి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మామిడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రింటర్స్‌డే

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త : అనేక పరిశోధనల ద్వారా ముద్రణా యంత్రాన్ని కనుగొని,ముద్రాపక రంగ పితామహుడిగా జోహాన్నెస్ గుటెన్‌బర్గ్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఏపి మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన గుంటూరు శాఖ అధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం స్థానిక



లాలాపేటలోని ఏపి మాస్టర్ ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జోహాన్నెస్ గూటెన్‌బర్గ్ జయంతి వేడుకల్ని ప్రింటర్స్ డే గా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ముద్రాపకులు మాట్లాడుతూ జోహాన్నెస్ గూటెన్‌బర్గ్ కృషి వలన ప్రింటింగ్ రంగం విస్తరించిందన్నారు. ప్రింటర్స్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు నేతగాని ఫిలిప్స్ మాట్లాడుతూ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో త్వరలో అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి కృషిచేస్తామని స్పష్టంచేశారు.తొలుత జోహాన్నెస్ గూటెన్‌బర్గ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అసోసియేషన్ కార్యదర్శి కోట శివకృష్ణ,కోశాధికారి చిట్టెపు శ్రీధర్‌రెడ్డి,బైండింగ్ సొసైటీ గౌరవాధ్యక్షులు వెలుగూరి కృష్ణమూర్తి,శేషగిరి,సురేష్, లక్ష్మీకాంత్,కూర్నాల గిరి,మనికంఠ తెల్లాకుల రాముడు,కనకారావు ,రాజు,ధనేశ్వరరావు,ప్రసాద్,దొడ్డి విక్రమ్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అమృత్-2 పథకం కింద రూ.51కోట్ల నిధులు

**మంగళగిరి, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అమృత్-2 పథకానికి మంగళగిరి తాడేపల్లి నగరపాలకసంస్థ ను ఎంపిక చేసిందని ఇందుకు రూ.51కోట్లు కేటాయించిందని ఎమ్మెల్యే ఆర్కే అన్నారు.మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ అభివృద్ధికి 2023-24బడ్జెట్ ఆమోద

**--మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ తొలి బడ్జెట్ ఆమోదం**

**--ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి**



సమావేశాన్ని శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు.సమావేశానికి కమీషనర్ శారదాదేవి అధ్యక్షత వహించారు.ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, అధికారులతో మంగళగిరి అభివృద్ధిపై చర్చించారు.అనంతరం ఎమ్మెల్యే ఆర్కే మీడియాతో మాట్లాడుతూ మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థగా ఆవిర్భవించిన తర్వాత రూ.344కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన తొలి బడ్జెట్‌ను ఆమోదించుకోవడం సంతోషంగా ఉందనానరు.ఇప్పటికే ఏఐబి స్కీమ్ కింద మంగళగిరిలో మెగా కన్‌స్ట్రక్షన్స్ నేతృత్వంలో పైప్‌లైన్ నిర్మాణం జరుగుతోందని,ఇక అమృత్-2 కింద తాగునీటి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ప్రజలకు నిరంతరం నీటి సరఫరా సులభతరం అవుతుందని అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ అభివృద్ధికి రూ.135కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు.నగర పరిధిలో రోడ్లు డ్రైన్లు,తాగునీటి పైప్‌లైన్లు పార్కులు తదితర నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు.ట్రాపిక్ సమస్య పరిష్కార చర్యల్లో భాగంగా మంగళగిరిలోని గౌతమబుద్ధరోడ్డు నుండి పాతమంగళగిరి మీదుగా జాతీయ రహదారిని కలుపుతూ రహదారిని విస్తరిస్తే బస్సులు,ఆటోల రాకపోకల రద్దీ తగ్గుతుందని ఎమ్మెల్యే ఆర్కే తెలిపారు.ఇందుకోసం నగరపాలక సంస్థ అధికారులు ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్నట్లు చెప్పారు.నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న భాగవతుల వారి వీధి రహదారి విస్తరణ విషయంలో ఏమాత్రం వెనక్కు తగ్గేదిలేదని ఎమ్మెల్యే ఆర్కే స్పష్టంచేశారు.కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించినందున భూ సేకరణకు వెళ్ళాలని న్యాయస్థానం తెలిపిందని అయినప్పటికీ టిడిఆర్ బాండ్లు ఇచ్చి ఒప్పించాలని మరో ప్రయత్నం చేస్తున్నామన్నారు.అయినా సఫలీకృతం కాకపోతే భూసేకరణకు వెళ్తామని ఇందుకు నిధులు కూడా కేటాయించే యోచనలో ఉన్నట్లు చెప్పారు.పాతబస్టాండ్ వద్ద నిర్మాణం జరుగుతున్న చేనేత బజాన్ భవన నిర్మాణం ఏప్రిల్ నాటికి 5అంతస్తులు పూర్తవుతుందని పేర్కొన్నారు.మంగళగిరిలో సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రభుత్వం రూ.50కోట్లు కేటాయించిందని పోలీస్‌శాఖ సూచించిన ప్రకారం త్వరలో నగరం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు.ఇంటి పన్నుల బకాయిలను త్వరితగతిన వసూలు చేసి ఆదాయం పెంచుకోవడం ద్వారా అభివృద్ధికి నిధులు సమకూర్చుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల నుండి రావాల్సిన పన్ను బకాయిలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఇంటి పన్నులు ఖాళీ స్థలాలకు పన్నులుకోసం వచ్చేవారిని తిప్పుకోకుండా పన్నుల వేయాలని ఎమ్మెల్యే ఆర్కే అధికారులను కోరారు.కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ శారదాదేవి,అడిషనల్ కమిషనర్ హేమామాలిని,అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి,డిఈ కృష్ణారెడ్డి తదితరులు

## 'పత్రికా ప్రతులను తగులబెట్టడం మీడియా గొంతు నొక్కడమే'

ఎ కొండూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి, మరికొందరు వైసిపి శ్రేణులు ఒక దినపత్రిక ప్రతులను తగులబెట్టడం ప్రజాస్వామ్యంలో 4వ స్థంభం అయిన మీడియా గొంతు నొక్కడమేనని, ఈ చర్య ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని ఎమ్మెల్యే రక్షణనిధి, అతని వైసిపి శ్రేణుల చర్యలను ఖండిస్తున్నామని ప్రజాస్వామ్యవాదులు పేర్కొన్నారు.. ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛను హరించే అధికారం ఎమ్మెల్యేకు లేదని ఎమ్మెల్యేకు ప్రజాస్వామ్యం పట్ల పత్రికా భావ ప్రకటన స్వేచ్ఛ పట్ల ఏ మాత్రం గౌరవం లేదని ఈ చర్యవల్ల ఎమ్మెల్యే నైజం బహిర్గతమయిందన్నారు.ఇకనైనా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని 4 మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు క్షమాపణ చెప్పాలని, తద్వారా ప్రజాస్వామ్య విలువలు, భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని పలువురు జర్నలిస్టులు, మేధావులు, రచయితలు కళాకారులు హితవు పలికారు.

# తెనాలిలో సిఎం పర్యటనను విజయవంతం చేయాలి

**గుంటూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:**

వైఎస్సార్ రైతు భరోసా, సిఎం కిసాన్ మూడవ విడత ఆర్థికసాయం పంపిణీ కార్యక్రామన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 27న తెనాలి మార్కెట్ యార్డులో జరిగే కార్యక్రమంలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొంటున్నందున అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని విసి

**-ఏర్పాట్లపై సమీక్షలో అధికారులకు గుంటూరుజిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆదేశం**

సమావేశ మందిరంలో సిఎం తెనాలి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. వెంకట శివరామిరెడ్డితో కలిసి అధికారుతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27న తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డులో వైఎస్సార్ రైతు భరోసా, సిఎం కిసాన్ మూడవ విడత ఆర్థికసాయం పంపిణీ కార్యక్రమంలోరాష్ట్ర సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొంటున్నందున సిఎం పర్యటన ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు కేటాయించిన విధులను తూచా తప్పకుండా పాటించి కార్యక్రమాన్ని విజయంతం చేయాలని అన్నారు. 27 ఉదయం 9.50 గంటలకు తాడేపల్లి రెసిడెన్సీ నుంచి హెలికాప్టర్ ద్వారా ఉదయం 10.15 గంటలకు తెనాలిలోని కవిరాజ లేఅవుట్‌లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారని అన్నారు. సభా కార్యక్రమం జరిగే వ్యవసాయ



మార్కెట్ యార్డుకు ఉదయం 10.35 గంటలకు చేరుకుని కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. అనంతరం మధ్యాహ్నం 12.45 గంటలకు హెలిప్యాడ్ నుంచి బయలుదేరి తాడేపల్లి రెసిడెన్సీకి చేరుకుంటారన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే రైతులకు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా మంచినీరు, మజ్జిగ, అల్పాహారం అందుబాటులోఉండేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చే వాహనాలను క్రమపద్ధతిలో నిర్దేశిత పార్కింగ్ ప్రాంతాలకు తరలించి ట్రాఫిక్‌కు ఇబ్బందికలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ మాట్లాడుతూ, సిఎం పర్యటనకు సంబంధించి బందోబస్తు నిర్వహణకు పోలీసు సిబ్బందికి విధులు కేటాయించటం జరిగిందన్నారు. అదే విధంగా వివిధ శాఖలతో సమన్వయం చేసుకని సిఎం పర్యటను విజయవంతం చేయటానికి కృషి చేయటం జరుగుతోందన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకరరెడ్డి, జడ్పీసిఇఒ జే.మోహనరావు, డిఆర్డీఏ, డ్వామా, మెప్మా పీడీలు హరిహరనాథ్, యగంధర్‌కుమార్, వెంకటనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు, డిపిఒ కేశవరెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్‌కుమార్, డిఇఒ శైలజ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ ఘని , అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్‌జడ్ ఈఆర్పీ ఫార్మసీలను సద్వినియోగం చేసుకోవాలి

విజయవాడ,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :పేషెంట్ కేర్‌కు ఎండ్ టు ఎండ్ సొల్యూషన్ ఫార్మసీ సంస్థలు మరియు వర్చువల్ పేషెంట్ కేర్ సొల్యూషన్ల కోసం భారతదేశపు అతి పెద్ద డిజిటల్ ప్లాట్‌ఫారమైన మెడ్లీమెడ్ రిటైల్ ఫార్మసీ సాఫ్ట్‌వేర్ మరియు ఫార్మసి పాయింట్ ఆఫ్ సేల్ సిస్టమ్ మెడ్లీమెడ్ స్మార్ట్‌జడ్ ఈఆర్పిని ప్రవేశపెట్టినట్లుగా ప్రకటించింది. వెటర్నరీ కాలనీలోని ప్రముఖ మెడ్లీమెడ్ సంస్థ ప్రజలకు రాయితీ ప్రకటన విడుదల చేశారు. స్మార్ట్ జడ్ ఈఆర్పి పార్మసీల కోసం ఎండ్ టు ఎండ్ సొల్యూషన్లను అందిస్తుంది. క్లౌడ్ ఆధారిత డిజిటల్ సొల్యూషన్ అయిన మెడ్లీమెడ్ స్మార్టెడ్ ఫార్మసీల నిర్వాహణను సులభతరం, సురక్షితమైన కార్యకలాపాలను నిర్వహించే వీలు కల్పిస్తుందని అందరూ వినియోగించుకోవాలన్నారు.

# ఘనంగా నాంచారమ్మ తల్లి ఉత్సవ విగ్రహ శోభాయాత్ర

**తెనాలి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :** స్థానిక రజక చెరువు సెంటర్ వద్ద గల నాంచరమ్మతల్లి ఆలయ ఉత్సవ విగ్రహాలు, కలశాల ఊరేగింపు శుక్రవారాం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోడూరు అంకమ్మ ఆధ్వర్యంలో కనక తప్పట్లు, మేళతాళాలతో శోభయాత్ర నిర్వహించగా బిసి బడుగు, బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల



మురళీ, జై గౌడ్ రాష్ట్ర ఉద్యమ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్‌గౌడ్, తదితర ప్రముఖులు శోభాయాత్రలో పాల్గొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా అమ్మవారి శోభాయాత్రను పట్టణంలో నిర్వహించే తీరుపట్ల అతిధులుగా విచ్చేసిన నాయకులు హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమలో గుర్రం శ్రీనివాస్, కందుల సాంబశివరావు, యేమినేని సురేంద్ర, వాకా అర్జున్‌గౌడ్, యేమినేని కోటేశ్వరరావు గౌడ్, మన్నెం సురేష్‌గౌడ్, ఉప్పాల శ్రీను గౌడ్, ఉప్పాల రాంబాబు గౌడ్ తదితర వక్తలు పాల్గొన్నారు.

# గడప గడపకు విజయవంతం దిశగా సర్వమత ప్రార్ధనలు

**తెనాలి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పధకాలు ప్రజలు చేరువ చేయడంతో పాటు అవి వారికి చేరుతున్న తీరును పరిశీలించే దిశగా తాడికొండ నియోజకవర్గంలో ఈనెల 27వ తేది నుండి నిర్వహించనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయ వంతం కావాలని శుక్రవారం తాడికొండ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో పేరేచర్లలోని కైలాసగిరి దేవాలయం, మేడికొండూరులోని హసీనా మసీదులో, అదే విధంగా అదే గ్రామంలోని చర్చిలో ప్రార్ధనలు చేశారు. ఈ సర్వమత ప్రార్ధన



కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు కందుల సిద్దయ్య, మండల ఉపాధ్యక్షుడు బాజీ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్డి శివకోటేశ్వరరావుకు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పెమ్మసాని థియేటర్‌లో శుక్రవారం ఎన్టీఆర్, ఎఎన్ఆర్ కలసి నటించిన రామకృష్ణులు చిత్రాన్ని ప్రదర్శించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సంవత్సర కాలం పాటు ఎన్టీఆర్ ఉచిత చిత్రాలు ప్రదర్శనతో పాటుగా పలువురు కళాకారులను సత్కరించుకునే కార్యక్రమాలు విశేషంగా కొనసాగుతున్న క్రమంలో



ప్రముఖ పౌరాణిక, సాంఘిక, నాటక కళాకారులు రెడ్డి శివకోటేశ్వరరావుకు ఎన్టీఆర్ పురస్కారాన్ని థియేటర్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు బాపయ్య చౌదరి, చంద్రవ్యాస్, సురేష్, హరీష్‌లు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, దేవిశెట్టి భాస్కర్, గుమ్మడి ప్రసాద్, నల్లూరి శ్రీనివాస్, యం.రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**తెనాలి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :** తాడికొండ నియోజకవర్గంలో ఎంతో కాలంగా వాలంటీర్లకు సక్రమైన వేతనాలు, రైతు కూలీలకు రావాల్సిన వేతనాలు సకాలంలో అందక ఇబ్బంది పడుతున్న నేపధ్యంలో నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకువెళ్ళి వారి వేతనాల విషయంలో రూ.2500లు ఇవ్వాలని జీవోను తీసుకురావడం పట్ల వాలంటీర్లు శుక్రవారం తుళ్ళూరు సినిమా హాలు సెంటర్‌లో



ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అని అన్నారు. సిఆర్‌డిఎ పరిధిలో వాలంటీర్లు, భూమిలేని పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం దృష్టికి తీసుకువెళ్ళిన వెంటనే జీవో విడుదల చేయాలని ఆదేశించారని సురేష్‌కుమార్ తెలిపారు. సంక్షేమం ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి సంక్షేమ రాజ్యాన్ని స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు బి.వెంకట శివారెడ్డి, పలువురు వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విజయవాడలో 2న మహాధర్నాను విజయవంతం చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్**

**తెనాలి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :** రాష్ట్రంలోని జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తున్నామని, ఊరికి దూరంగా పొలాల్లో సెంటు భూమిని ఇచ్చి, గృహ నిర్మాణానికి అరకొర సాయం చేయడం ద్వారా లబ్ధిదారులు



అప్పులపాలవుతున్నారని ఈ విషయంపై మార్చి 2న విజయవాడలో మహాధర్నా నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం తెనాలి సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అజయ్‌కుమార్ మాట్లాడుతూ జగనన్న ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.1.80వేలు కంటి తుడుపుగా ఉందని, రూ.5లక్షలు ఇచ్చి లబ్ధిదారులను ఆదుకోవాలన్నారు. పట్టణాల్లో 2సెంట్లు, గ్రామాల్లో 3సెంట్ల స్థలం కేటాయించాలని, బాధితుల పక్షాన ఎన్నో పోరాటాలు నిర్వహించినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్‌కో ఇళ్ళను లబ్ధిదారులకు తక్షణమే స్వాధీన పరచాలని, జగనన్న కాలనీ ఇళ్ళ నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని, మార్చి 2న విజయవాడలో సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ధర్నా కార్యక్రమాన్ని గృహనిర్మాణ లబ్ధిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహాధర్నా ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్, ఎఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి పల్నాటి నాగరాజు, మోహన్‌సాయి, గణేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**పొన్నూరు,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** పొన్నూరు పట్టణ ముబారక్ నగర్ 21 వ వార్డుకు చెందిన షేక్ బాజీ కుమార్తె వివాహానికి,నిడుబ్రోలు రైల్వేపేట 9 వ వార్డుకు చెందిన షేక్ అమానుర్ల కుమార్తె వివాహానికి,షరాఫ్ బజార్ 29 వ వార్డుకు చెందిన అశ్రుఖాన్ కుమార్తె వివాహానికి ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో అంజుమన్ అద్యక్షులు షేక్ మహమ్మద్,గౌరవ అద్యక్షులు షేక్ సైఫుల్ల,సెక్రటరీ షేక్ మస్తాన్,ట్రెజరర్ షేక్ కరీముల్లా జాయింట్ సెక్రటరీ,అబ్దుల్ రెహమాన్ డైరెక్టర్లు షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# బ్లూ బగ్గింగ్ సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బాపట్లరూరల్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** బ్లూ బగ్గింగ్ తరహా సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు.స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో చేతికి పెట్టుకున్న డిజిటల్ వాచ్,చెవులకు ధరించిన ఇయర్‌ప్యాడ్స్,కారులో మ్యూజిక్ సిస్టమ్ అనుసంధానం అవ్వాలన్నా బ్లూటూత్‌నే ఉపయోగిస్తున్నారన్నారు.దీనిని అసరాగా తీసుకున్న సైబర్ నేరగాళ్లు బ్లూ బగ్గింగ్ పేరిట మోసాలు చేస్తున్నారన్నారు. బహిరంగ ప్రదేశాల్లో



10 మీటర్ల దూరంలో బ్లూటూత్ అన్‌లో ఉన్న మొబైల్‌కి సైబర్ నేరగాళ్లు ఫెయిర్ రిక్వెస్ట్ పంపిస్తారన్నారు.పొరపాటున కనక్ట్ అయితే మీ మొబైల్‌లోకి మార్వేల్ పంపిస్తారన్నారు. మీ మొబైల్‌ఫోన్‌లోని ఫోటోలు,ఫైల్స్ ముఖ్యమైన డేటాను దొంగలించి డబ్బుకోసం బ్లాక్‌మెయిల్ చేస్తారన్నారు. బ్లూబగ్గింగ్ మోసాల బారిన పడకుండా ఉండటానికి ప్రజలందరూ అత్యవరసమైతే తప్ప బ్లూటూత్ అఫ్ చేయాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు బ్లూటూత్ ద్వారా పంపించే రిక్వేస్ట్‌లకు స్పందిచ వద్దన్నారు. బస్టాండ్ ,రైల్వేస్టేషన్ బహిరంగ ప్రాంతాల్లో ఉచిత వైఫైవ్‌ను వినియోగించవద్దన్నారు. డేటా లో హెచ్చుతగ్గులను గమనిస్తూ ఉండాలని అదనపు భద్రతకు విపిఎన్‌ను వినియోగించాలన్నారు. బ్లూబగ్గింగ్ మోసాలకు ఎవరైనా గురైనట్లయితే ద్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌కు పిర్యాదు చేయాలన్నారు. అదే విధంగా హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు కాల్ చేయాలన్నారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవతం చేయండి

**బాపట్ల,ఫిబ్రవరి24,ప్రభాతవార్త :** జనసేన పార్టీ అదినేత పవన్‌కళ్యాన్ అదేశాల మేరకు ఈ నెల 28వ తేది వరకు పార్టీలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జనసైనికులు గొగిని అదిశేషు అన్నారు.స్థానిక చీల్‌రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం



నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ క్రీయాశీలక సభ్యత్వం గతంలోచేరిన వారు రెన్యూవల్ చేయించుకోవాలన్నారు. అదే విధంగా నూతనంగా సభ్యత్వం తీసుకోదల్చిన వారు ఈ నెల 10వ తేదినుంచి 28వ తేది వరకు సభ్యత్వ నమోతు కార ్యక్రమం జరుగుతుందన్నారు. సభ్యత ్వ నమోదు కోరకు అధార్ కార్డు ఒక ఫోటోతో పాటు రూ.500 చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని ఆయన కోరారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నియోజకవర్గ జనసైనికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు గంటా నాగమల్లేశ్వరరావు,దేవిరెడ్డి శ్రీనివాసరావు,వీరరాజు,తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ప్రభుత్వంలో బీసీలకు సముచిత న్యాయం

**బాపట్ల,ఫిబ్రవరి24,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంలో బీసిలకు సముచిత న్యాయం తో పాటు గా అధిక ప్రాధాన్యత లభిస్తుందని మార్కెట్ యార్డు కమిటి చైర్మన్ గవిని కృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని చీల్‌రోడ్డులోగల జ్యోతిరావుపూలే విగ్రహానికి బీసి జాయింట్ యాక్షన్ కమిటి అధ్వర్యంలో శుక్రవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో బీసిలకు



ఎంతో మేలుజరుగుతుందన్నారు.స్థానిక శాసన సభ్యులు కోనా రఘుపతి సహాకారంతో స్థానిక సంస్థలు,నామినేటెడ్ పదవులలో బీసిలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. జిల్లా స్థాయిలో బీసిలకు పెద్ద పీట వేయటం జరిగిందన్నారు. బాపట్ల జిల్లా బీసి వైసిపి అధ్యక్షులుగా పిటా వేణుగోపాల్,దివ్యాంగుల విభాగంలో చల్లా రామయ్య,విద్యార్థి విభాగంలో యాల్లావుల సోహిత్‌యాదవ్ లు నియమితులైన సందర్భంగా బీసి జాయింట్ యాక్షన్ కమిటి అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు అధ్వర్యంలో అందరికి పూలమాలలు,దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించటం అభినందనీయమన్నారు. జిల్లా స్థాయిలో వివిధ పదవులు పొందిన నాయకులు మాట్లాడుతూ తమకు ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం వైఎస్ జగన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసి నాయకులు యేనుమల భాస్కర్‌గౌడ్,పందరబోయిన సుబ్బారావు,మాజి ఎంపిటిసి పిన్నిబోయన ప్రసాద్,న్యాయవాది లంబుసాంబు,ఎ.నటరాజన్,ఆవులు వెంకటేశ్వర్లు,చీమకుర్తి కృష్ణచైతన్య,కోమ్మనబోయిన ఫణికుమార్,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల కుటుంబాల అభివృద్ధికి కృషి చేస్తా

**బాపట్ల,ఫిబ్రవరి24,ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలోని దివ్యాంగుల కుటుంబాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బాపట్ల జిల్లా వైసిపి దివా ్యంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య అన్నారు.తొలుత మాజి డిపూ ్యటీ స్పీకర్ కోనా రఘుపతిని దివ్యాంగుల విభాగం అధ్వర్యంలో శుక్రవారం గజమాలతో ఘనంగా సనా ్మనించారు.ఈ



సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ దివ్యాంగుల అభ్యున్నతికి వైసిపి ప్రభుత్వం అనేక సంక్షేమ పధకాలను అమలు చేస్తుందన్నారు.తనకు జిల్లా వైసిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి కారకులైన శాసన సభ్యులు కోనా రఘుపతి కి తాను రుణపడి ఉంటానన్నారు.రానున్న రోజుల్లో వైసిపి, బాపట్లలో తిరిగి మరళా మాజి డిప్యూటీ స్పీకర్,శాసన సభ్యులు కోనా రఘుపతికి విశేషంగా దివా ్యంగుల అధ్వర్యంలో కృషి చేయడం జరుగుతుందన్నారు.వైసిపిలో దివా ్యంగుల విభాగం ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం వైఎస జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో దివా ్యంగుల నాయకులు,వైసిపి నాయకులు ,తదితరులు పాల్గోన్నారు.

# జనసేనాని మీద అభిమానంతో పార్టీలో చేరికలు

**తాడేపల్లి, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని మంగళగిరి,కొప్పురావూరి కాలనీకి చెందిన పలువురు జనసేనాని మీద అభిమానంతో పార్టీ సిద్దాంతాలు ఆశయాలకి ఆకర్షితులై శుక్రవారం జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో జనసేనపార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ ,మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు సమక్షంలోపార్టీ కండువా



కప్పి పార్టీలోనికి ఆహ ్వనించారు.ఈ సందర్భంగా చిల్లపల్లి మాట్లాడుతూ జనసేనాని మీద అధిమానంతో పార్టీ సిద్దాంతాలు మరియు ఆశయాలకు ఆకర్షితులై పార్టీలో చేరటం జరిగిందని రానున్న రోజుల్లో నియోజకవర్గంలోపార్టీ బలోపేతానికి కృషిచేసి పవన్ కళ్యాణ్‌ను సీఎం అయ్యే విధంగా,అలాగే నియోజకవర్గంలో పార్టీ గెలుపుకోసం మనందరం కలసికట్టుగా పనిచేయాలని కోరారు.బిత్రా రామ్మోహనరావు,పి.సురేష్ తదితరులు చల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీలోచేరారు .కార్యక్రమంలో ఎంటిఎంసి కార్యదర్శి బళ్ళ ఉమామహేశ్వరరావు,జనసేన నాయకులు దాసరి కిరణ్,మంగళగిరి నియోజకవర్గ ఐటి విభాగం కో-ఆర్డినేటర్ సింగం శెట్టి రాకేష్,జనసేన నాయకులు వీరాస్వామి నాయుడు,మంగళగిరి పట్టణ సోషల్‌మీడియా కో-ఆరి ్డనేటర్ జొన్నాదుల పవన్‌కుమార్,చిల్లపల్లి యూత్ సభ్యులు మేకల చంద్రశేఖర్,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన చేస్తున్న సిఎం జగన్‌కు అండగా ఉండాలి

**-మంత్రి నాగార్జున**

**అమృతలూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమ పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగనో ్మనరెడ్డికి ప్రజలు అండగా ఉండాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖమంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం మండలంలోని ఇంటూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, ప్రజా



ప్రతినిధులతో కలిసి ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో మునుపెన్నడూలేనివిధంగా నవరత్నాలపేరుతో రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పధకాలు అందేరీతిలో పాలన చేస్తున్నది సిఎం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం మాత్రమే అన్నారు. పేద ప్రజలను సంక్షేమ పధకాలతో ఆదుకోవటం ప్రతిపక్ష పార్టీలకు నచ్చకడంలేదన్నారు. ప్రభుత్వంపైలేనిపోని అపనిందలువేస్తూ ప్రతిపక్షాలు ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఎంత లబ్ది చేకూరిందనే కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రావర్ల నరేంద్రకుమార్, రా ష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ ఓలేటి శివాజీ,పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి వీరభద్ర శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యలవర్తి సురేష్, సర్పంచ్ మొద్దు జీవమణి, ఎంపిటిసి 1 తమ్మ వెంకటరెడ్డి, ఎంపిటిసి 2 కె ఆనందకుమారి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన రైతులకు వరం

**కొల్లూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పధకం రైతులకు వరం బాపట్ల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు వెలివల



రవీంద్రబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కొల్లూరులో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంగల శశిభూషన్ రెడ్డి ఆదేశాలతో ప్రధానమంత్రికిసాన్ సమ్మాన్ నిధి యోజన పధకం ప్రారంభమై 4 సంవత్సరాలు అయిన సందర్భంగా కొల్లూరులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కేం ద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పలు సంక్షేమ పధకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు రాంపల్లి జగన్నాధశాస్త్రి, సుగ్గుల గణేష్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు మంద జనార్థన్, వేమూరు నియోజకవర్గ కనీ ్వనర్ గళ్ళ వెంకటకోటేశ్వరరావు, పెసర్లంక ఎంపిటిసి వెలివల శివసుబ్రహ్మణ్యం, 169 బూత్ అధ్యక్షుడు కూరేటి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

# 60 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ

**అమృతలూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ పేదలకు సహాయం చేయాలని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. స్వర్గీయ ఎన్‌టిరామారావు శత జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన 100 సేవా కార్యక్రమాలలో భాగంగాశుక్రవారం మండల కేంద్రమైన అమృతలూరు ఉత్తర ఎస్‌సి కాలనీలోని రెండు



చర్చిల పరిధిలో, బిసిలకు 60 మందికి దుప్పట్లు క్రొత్తపల్లి హనుమంతరావు-కమలాంబ దంపతుల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో వార్డు సభ్యులు ఆలూరి స్నేహలత, యాజల సుధీర్‌ల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథి సురేష్, చేకూరి నరేంద్ర, పాస్టర్ వేజండ్ల సురేష్‌బాబు, అమర్తలూరు బాబూరావు, నలుకుర్తి సంపత్, ఆరుమళ్ళ రమేష్, వినయ్, నన్నెపాగ ప్రసాద్, నన్నెపాగ కోటేశ్వరరావు, కొల్లూరు రాజు, వేశపోగు దేవదాసు, యాజలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో జాన్‌గూటెన్ బర్గ్ జయంతి వేడుకలు

**తెనాలి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :** అచ్చుయంత్ర రూపశిల్పి జాన్‌గూటెన్ బర్గ్ జయంతిని ఎపి ప్రింటర్స్ అసోసియేషన్ తెనాలి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సేవా కార్యక్రమాలతో ప్రింటర్స్ డేగా జరుపుకున్నారు. తొలుత గాంధీనగర్‌లోని సిపిఐ కార్యాలయంలో ప్రింటర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు తాత శివశంకరరావు సమావేశానికి అధ్యక్షత వహించి, జాన్‌గూటెన్‌బర్గ్ చిత్రపటం చెంత జ్యోతి ప్రజ్వలన చేసి నివాళి



అర్పించారు. అనంతరం సభ్యులు పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు శివశంకరరావు మాట్లాడుతూ నాడు జాన్‌గూటెన్‌బర్గ్ అచ్చుయంత్రాన్ని రూపొందించడం ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభించాయని, ఆ మహానీయుడిని ప్రతి సంవత్సరం స్మరించుకుంటూ ప్రింటర్స్ డే వేళ సేవా కార్యక్రమాలను కొనసాగించడం ఆనవాయితీగా వస్తుందని, ఈ విధానాన్ని భవిష్యత్‌లో కూడా మరింత మెరుగైన సేవలతో కొనసాగించాలని సభ్యులకు సూచించారు. అనంతరం మహాత్మసేవా శాంతి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వృద్ధులకు అన్నప్రసాద వితరణ చేశారు. గాంధీ ఆశ్రమ వ్యవస్థాపకులు వజ్రాల రామలింగాచారి నిస్వార్ధంగా చేస్తున్న వృద్ధుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు అమర్‌నాథ్, కోశాధికారి కెవిఎస్‌వి ప్రసాద్, కార్యదర్శి ఎస్.వి.విశ్వేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలు జి.ఆనందరావు, డి.వి.వి.ఎస్.వరప్రసాద్, సభ్యులు వై.ఎం.సుబ్రమణ్యం, బి.వెంకటశివకృష్ణ, కె.ఆంజనేయులు, కె.బాబురావు, టి.ఉదయభాస్కర్, వై.దుర్గారావు, కె.వి.ప్రసాద్, రామారావు, సుజిత్, హరి, రాజు, వాసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం చేశారు

**తెనాలి, ఫిబవరి 24, ప్రభాత వార్త :** రాష్ట్రంలోని పాలకులు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వానికి దాసోహం చేయడం వల్లే కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని విభజన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయలేదని సిపిఎం నాయకులు తెనాలి శాఖ కార్యదర్శి కొల్లిపరబాబు ప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక మార్కెట్ సెంటర్‌లో గల వమాత్మగాంధీ విగ్రహం వద్ద కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబుప్రసాద్ మాట్లాడుతూ విభజన చట్టంలోని చట్టంలోని ఏ ఒక్క



అంశాన్ని కేంద్ర బడ్జెట్‌లో పరిగణలోకి తీసుకోలేదని, రాజధాని నిర్మాణానికి, పోలవరం, పోర్టులు, పరిశ్రమలు, అభివృద్ధి నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వ నిర్వహణకు ఉద్యోగుల జీతాలకు, పెన్షనర్ల వేతనాల లేమితో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కోనరిల్లుతుంటే ఆదుకోవాల్సిన కేంద్రం నిధులు కేటాయించడంలో వివక్ష చూపుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ, ప్రతిక్షంలో ఉన్న పార్టీలు సైతం కేంద్రానికి దాసోహమంటున్నాయని ఆరోపించారు. రైతాంగం పరిస్థితి కూడా అత్యంత దారుణంగా ఉందని కేంద్రం రాష్ట్రం పట్ల అనుసరిస్తున్న విధానాలపై సిపిఎం తన వంతు పోరాటం చేస్తుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి షేక్ హుస్సేన్‌వలి, రైతు నాయకులు పి.జోనేష్, సిఐటియు నాయకులు కె.రవికుమార్, రాచూరి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# కొమ్మమూరు కాల్వలో యువకుడు గల్లంతు

**తెనాలి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త :** మండలంలోని సంగంజాగర్లమూడి గ్రామం కొమ్మమూరు కాల్వలో బహిరభూమికి వెళ్ళిన యువకుడు కాల్వలో పడి గల్లంతైన ఉదంతం శుక్రవారం వెలుగుచూసింది. వివకాల్లోకి వెళితే ప్రకాశం జిల్లా మార్కాపురం గ్రామానికి చెందిన యాసిన్ అనే యువకుడు సంగం డైయిరీ పాల వ్యాన్‌డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో శుక్రవారం ఉదయం కొమ్మమూరు కాల్వ వద్దకు బహిర్గభూమికి వెళ్ళి కాల్వలో పడి గల్లంతయ్యాడు. యాసిన్ కోసం ఫైర్ సిబ్బంది గాలింపులు చేపట్టారు.

## పల్నాడుజిల్లా ప్రధమ కౌన్సిల్ సమావేశంను జయప్రదం చేయండి

**దాచేపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** నరసరావుపేటలోని కొత్త రఘురామయ్య కళాశాల ఆడిటోరియంలో ఈనెల 26వ తేదిన యూటిఎఫ్ జిల్లా ప్రధమ కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఈ సమావేశంలో యూటిఎఫ్ రాష్ట్ర నాయకులు,పిడిఎఫ్ ఎంఎల్‌సిలు పాల్గొని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడనున్నట్లు దాచేపల్లి మండల యూటిఎఫ్ నాయకులు శుక్రవారం తెలిపారు.కావున ఈ కార్యా క్రమాన్ని విజయవంతం చేయాలని యూటిఎఫ దాచేపల్లి మండలశాఖ కోరారు.ఈ సందర్భంగా జిల్లా మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ కార్యాక్రమంలో యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.నాగేశ్వరరావు,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.ఆనంద్‌కుమార్,పి.సుదర్శన్,మండల గౌరవ అధ్యక్షులు పి.సత్యానందరావు, కోశాధికారి వి.వెంకట్రావ్,డి.కొండలు,జిల్లా కౌన్సిల్ సభ్యులు జి.వి.శ్రీనివాసరావు,షేక్ మస్తాన్‌వలి,ఎస్.రాజేందర్,కె.మోజేష్,శ్రీశాంతి,సీతా రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## భార్య చేతిలో దెబ్బలు తిన్న వైకాపా నాయకుడు

**బెల్లంకొండ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** అక్రమ సంబంధం పెట్టుకొని భార్యను చిత్రహింసలు పెడుతున్న వైకాపా యువ నాయకునికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రమైన బెల్లంకొండలో చోటు చేసుకుంది. ఇక వివరాల్లోకి వెళితే. మండల కేంద్రమైన బెల్లంకొండ గ్రామానికి చెందిన వైకాపా యువ నాయకుడు గుర్రాల కరిముల్లా అలియాస్ బడా బచ్చా తన భార్యను కాదని మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నాడనే ఆగ్రహంతో భార్య ఇద్దరినీ చితకబాదిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గాయాలపాలైన యువ నాయకుడిని మెరుగైన చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు 108 సహాయంతో తరలించారు.

## ఆధ్యాత్మికతతోనే పల్లెల్లో ప్రశాంతత

**మాచర్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః** ఆధ్యాత్మికతతోనే పల్లెల్లో ప్రశాంత వాతావరణం నెలకొంటుందని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. కారంపూడి మండలంలోని మిర్యాలలో వేంచేసియున్న శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ధ్వజస్తంబ ప్రతిష్టా కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన నెలకొనడం శుభపరిణామన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల ఏర్పాటుకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. భగవంతునిపై భక్తి బావాలు పెంపొందినప్పుడు మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు వైసీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ షేక్ షఫి, ఎంపీపీ మేకల శ్రీనివాసరెడ్డి, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సమన్యాయం వైకాపాకే సాధ్యం

**మాచర్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః** రాజకీయంగా, సామాజికంగా ప్రతి వర్గానికి సముచిత స్థానం కల్పిస్తూ సమన్యాయం పాటించడం వైసీపీకే సాధ్యమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని జమ్మలమడ కలో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని సామాజిక వర్గాలను సమన్యాయంతో చూస్తూ వారిని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లోనూ వైసీపీని అఖండ మెజార్టీతో గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పీఆర్కేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.



## ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**మాచర్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః** ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని 23వ వార్డులో రూ. 32 లక్షలతో నూతనంగా నిర్మించ నున్న ఈద్గా కాంపౌండ్ వాల్ నిర్మాణ ానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ ఎన్నో యేళ్లుగా ముస్లింలు వైసీపీని నమ్ముకొని ఉన్నారన్నారు. వారి అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారు సామాజికంగా, రాజకీయంగా రాణించేందుకు అన్ని విధాల సహకరిస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కేవలం వైసీపీతోనే సాధ్యమన్నారు. అనంతరం ముస్లిం పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ జలీల్, షేక్ కరిముల్లా, సుభానిసాహెబ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు, రేపు గురజాలలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం

**గురజాల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తః** టీడీపీ ఆధ్వర్యాన ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం గురజాల పట్టణంలో శని,ఆదివారాల్లో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. శనివారం పట్టణంలోని 18వ వార్డు, ఆదివారం 17వ వార్డులలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేసిన దౌర్జన్యాలను అవినీతిని ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. శని, ఆదివారాల్లో జరిగే ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొంటారన్నారు. పార్టీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## నిరుపేద యువతికి సాయమందించడం సంతోషానిచ్చింది

**మాచవరం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్తః** నిరుపేదలకు వివాహం ఎంతో వ్యవప్రయాసాలు, ఖర్చుతో కూడుకున్నదని, వారికి అండగా ఉండేందుకు తమ వంతుగా కల్యాణ కానుకను అందించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని పల్నాడు హాస్పిటల్స్ అధినేత చింతలపూడి అశోక్‌కుమార్ సతీమణి డాక్టర్ రమ్య హారిక అన్నారు. శుక్రవారం పట్టణానికి చెందిన షేక్ జానిబాషా, మీరాబి కుమార్తె రేష్మ వివాహం సందర్భంగా డాక్టర్ రమ్యహారిక చేతుల మీదుగా రేష్మకు కల్యాణ కానుక కింద చీర, సారెతోపాటు బంగారు ఉంగరం, నూతన వస్త్రాలను అందించారు. ఆమె మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ప్రతి నిరుపేద ఆడబిడ్డకు హాలో నేస్తం ద్వారా కల్యాణ కానుకను అందిస్తున్నామన్నారు. తమ సంకల్పానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు తమకు ఇదెంతో ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు. రేష్మ తండ్రి జానీబాషా మాట్లాడుతూ పల్నాడులో ఆడబిడ్లను ఆదుకునేందుకు చింతలపూడి వారు చేస్తున్న సేవా కార్యక్రమం ఎంతో హర్షణీయమన్నారు. తన బిడ్డను కల్యాణ కానుకను అందించడం ద్వారా తమ కుటుంబానికి ఎంతో మేలు చేసిన వారయ్యారని ఆనందబాష్పాలు నేలరాల్చుతూ ఉద్వేగంగా చెప్పారు. ఈ సందర్భంగా వారికి రుణపడి ఉంటానని కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాచవరం సర్పంచ్ రాగిడి నరేష్, చింతలపూడి ప్రతినిధులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతిపత్రం

**నరసరావుపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నరసరావుపేట అధ్యక్షులు కొమ్మసాని కమలాకరరెడ్డి, జనరల్ సెక్రటరీ బొందిలి శ్రీనివాససింగ్, కోశాధికారి ఆవుల రామకృష్ణారెడ్డి, నాయకులు వేణుగోపాలరావు, సిరివేరు లక్ష్మికాంత్ తదితరులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు, ప్రణాళికా విభాగం అధికారులకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొమ్మసాని కమలాకరరెడ్డి మాట్లాడుతూ 2017 సంవత్సరం నుండి మాస్టర్ డేటాను డిపిఎంఎస్ వెబ్‌సైట్ నందు పొందుపరచాలని కోరుతున్నామన్నారు. రోజులు, నెలలు, సంవత్సరాలు గడుస్తున్నా ఈ సమస్యను పట్టించుకోవడం లేదన్నారు. పొరపాటున ఏదైనా ఫైల్స్‌లో తేడాలు వస్తే షార్ట్ ఫాల్స్ ఎత్తకుండా అధికారుల లాగిన్‌లోనే అప్‌లోడ్ చేసే విధంగా చూడాలని కోరారు. దీని వలన ఫైల్ అప్రూవల్‌లో ఆలస్యం కాకుండా ఉంటుందన్నారు. తమ అసోసియేషన్‌లో మున్సిపల్ రూల్స్‌కు విరుద్ధంగా ఎవరైనా లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ప్లాన్‌ల అనుమతులు ఇప్పిస్తుంటే తప్పకుండా వారిని ఇంజనీర్స్ సంఘం నుండి తొలగిస్తామన్నారు. భవన నిర్మాణాల కోసం దరఖాస్తు చేస్తే ఫైల్స్ అన్నింటికి ఒకే రూల్ వర్తించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మసాని కమలాకరరెడ్డి, నాయకులు కోరారు.



## మినరల్ వాటర్‌తో అనారోగ్యమని సిపిఐ వినతిపత్రం

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మినరల్ వాటర్‌తో అనారోగ్యమని, ఇబ్బడిముబ్బడిగా వస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్‌లను నియంత్రించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ అన్నారు. ఈ మేరకు వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్రకు శుక్రవారం తెలియజేశారు. వాటర్ ప్లాంట్‌ల దోపిడి పెరిగిందన్నారు. ఆ ప్లాంట్‌లను అధికారులు తనిఖీ చేయాలన్నారు. అధికంగా కెమికల్స్ కలుపుతున్నారని తెలిపారు. వాటర్ ప్లాంట్‌ల వద్ద అపరిశుభ్ర వాతావరణం ఉంటుందన్నారు. పూర్తిగా శుద్ధి చేసిన నీటిని వాటర్ ప్లాంట్‌లు అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వైదన వెంకట్ కోరారు. ఈ కార్య క్రమంలో నాయకులు నాగేశ్వరరావు, కృష్ణ, రాజు, గురవారెడ్డి పాల్గొన్నారు.



## రాష్ట్రంలో గవర్నర్ పాలన విధించాలి

**నకరికల్లు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గవర్నర్ పాలన విధించాలని, శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్య అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. గన్నవరంలో అధికారపార్టీ నాయకులు ఏకంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేసి ఫర్నీచర్‌ను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా పార్టీ నాయకులు పట్టాభితో పాటు పలువురు టిడిపి నాయకులపై కేసులు బనాయించారని తెలిపారు. బాధితులకు రక్షణ కల్పించకపోగా తిరిగి వారిపైనే కేసులు పెట్టడం అన్యాయమన్నారు. రాష్ట్రంలో పరిస్థితులు ఎటుపోతున్నాయో ఎవరికీ అర్థం కావడం లేదన్నారు. మరో వైపు రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం పూర్తిగా కుంటుపడి పోయిందన్నారు. స్థానిక నియోజకవర్గంలో అధికారపార్టీ నాయకుల అండదండలతోనే పార్టీ సీనియర్ నాయకులు వెన్నా బాలకోటిరెడ్డి హత్య జరిగిందన్నారు. కనీసం పార్టీపరంగా ఆయనకు గౌరవప్రదమైన అంతిమయాత్రను నిర్వహించేందుకు సైతం అవకాశం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు అడుగడుగునా ఇబ్బందులు కలుగజేస్తున్నారని తెలిపారు. వివిధ పార్టీల నుండి నాయకులు తెలుగుదేశం పార్టీలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ తెలుగుదేశంపార్టీతో చేరడం జరిగిందన్నారు. ఆయన బాటలోనే అధికారపార్టీకి చెందిన వారు సైతం పార్టీలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలియజేశారు. భవిష్యత్తు తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో ప్రజలు అధికారపార్టీ వలలో పడరని, నిజాలు తెలుసుకున్నారని, విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య తెలిపారు.

## ఎన్ఇసిలో విద్యార్థులకు స్వాగత వేడుకలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** ఎన్ఇసి కళాశాలలో ఎంబిఏ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సీనియర్ ఎంబిఏ విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలను సాధించాలని, తల్లిదండ్రులు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని మిట్టపల్లి రమేష్ విద్యార్థులకు సూచించారు. యాక్సిస్ బ్యాంక్ అధికారి కళ్యాణ్ మాట్లాడుతూ ఎంబిఏ విద్యార్థులకు పరిశ్రమలలో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా అప్‌డేట్ అవ్వాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పట్టాభిరామ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నియోజకవర్గంలో 58 మంది ఇమామ్, మౌజాన్‌లలో 53 మందికి ఇళ్ళ పట్టాలు అందించాం

**నరసరావుపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు సంబంధించి మత పెద్దలైన 58 మంది ఇమామ్, మౌజాన్‌లు ఉండగా వారిలో 53 మందికి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని, మిగిలిన ఐదుగురికి త్వరలోనే ఇంటి పట్టాలు అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం 12వ వార్డులోని బిలాల్ మసీదును సందర్శించి మాట్లాడారు. మసీదులో మౌలిక వసతుల నిర్మాణానికి రూ.5 లక్షలు సొంత నిధులను కేటాయించామన్నారు. తక్షణమే రూ.2 లక్షలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. అదే విధంగా పట్టణంలో మూడు మసీదులను నిర్మిస్తున్నామన్నారు. జామియా మసీదు వేగంగా నిర్మాణమవుతుందని రంజాన్ మాసంలో ప్రారంభిస్తామన్నారు. అదే విధంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద అన్ని అనుమతులతో మసీదును నిర్మించామని, వారం రోజుల్లో ఆ మసీదును ప్రారంభించడం జరుగుతుందన్నారు. 1వ వార్డులోనూ మసీదు నిర్మించేందుకు స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటికే చిలకలూరిపేట రోడ్డులో మైనార్టీల కొరకు ఆరామక్షేత్రం ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం నియోజకవర్గానికి మసీదులలో మౌలిక వసతులు, అభివృద్ధికి సంబంధించి రూ.కోటి నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా హజ్‌యాత్రకు వెళ్లే వారు హైదరాబాద్ వెళ్ళాల్సిన అవసరం లేదని గన్నవరం నుండే హజ్‌యాత్రకు వెళ్ళేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు. షాదీతోఫా రూ.లక్ష ప్రభుత్వం అందిస్తుందని అయితే అర్హతగా 10వ తరగతిని ప్రభుత్వం పేర్కొనడం జరిగిందని, ఈ అంశంలో వెసులుబాటు కల్పించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలతో పాటు పార్టీ నాయకులు షేక్.ఖాజావలి మాస్టారు, భూమిరెడ్డి కొండారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సానికొమ్ము కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే బొల్లాకు ఘనసన్మానం

**వినుకొండ, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** పట్టణంలోని ఎన్ఎస్‌పి కాలనీ ప్రభుత్వ భూమి నందు ముస్లిం మైనారిటి గురుకుల పాఠశాల, కళాశాల నిరా ్మనం కొరకు 7 ఎకరాలు, షాదీఖానా నిర్మాణంకు 50 సెంట్ల స్థలాన్ని కేటాయించడం పట్ల నియోజకవర్గ ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ షేక్ షకీలా దస్తగిరి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు, నాయకులు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడును కలిసి ధన్యవాదులు తెలిపారు. శాలువా,పూలమాలలుతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ నన్నేసా, గంటా కాలేషా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బొగ్గరం తిరునాళ్ళ

**ఈపూరు, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** మండలంలోని బొగ్గరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ళ ఘనంగా జరిగింది. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు నేతలు, అభిమానులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు అవగామన సదస్సు

**నూజెండ్ల, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూజెండ్ల, మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థులు హాజరయ్యారు. ప్రముఖ మనస్తత్వ శాస్త్ర నిపుణులు (సైకాలజిస్ట్) ప్రత్యూష సుబ్బారావు పాల్గొని విద్యార్థులకు తగిన సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అన్నపూర్ణమ్మ, ఎంపిడివో ఎస్.కె జిలానిబాషా, పిఎంసి ఛైర్మన్ వంగూరి ప్రసాద్, ఎస్సీ ఎస్టీ కమిటీ మెంబర్ పొలోస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ సభ్యుత్వ నమోదు కార్యక్రమం

**వినుకొండ, ఫిబ్రవరి24, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌తోనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని జనసేన పార్టీ నా యకులు నిశ్శంకరావు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక స్థూపం సెంటర్‌లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాయకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ సభుత్వ నమోదులో వినుకొండ జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. జనసైనికులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయక ులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.




## పట్టణంలో ప్రారంభమైన ఇదేం కర్మ కార్యక్రమం

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** నమ్మి ఓట్లు వేసిన పాపానికి మాకు ఇదేం కర్మ జగన్‌రెడ్డి అనే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమాన్ని పట్టణంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. తమ అభిమాన నేత, యువనేత డాక్టర్ కోడెల శివరామ్‌కు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అదే విధంగా రెండవ వార్డులో మహిళలు హారతులతో స్వాగతం తెలిపారు. శివరామ్ పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



## హౌసింగ్ లే అవుట్‌లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని భీమవరం గ్రామంలో జగనన్న హౌసింగ్ లే అవుట్లలో నిర్మాణమవుతున్న గృహ నిర్మాణాలను జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. పనులు వేగవంతం అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారిణి రాజకుమారి, మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ, తహశీల్దార్ నగేష్, ఎంపిడిఓ సత్యనారాయణ, హౌసింగ్‌శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## పట్టపగలే దొంగలు హల్ చల్

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మండలంలోని నందిగామ గ్రామంలోని ఒక ఇంట్లోకి దూరి దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తిని గ్రామస్తులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ వ్యక్తి సత్తెనపల్లి పరిసర ప్రాంతాల్లో దొంగతనాలు చేసినట్లు గ్రామస్తులు చెప్తున్నారు.



## రీ సర్వే పనులను పర్యవేక్షించిన జేసి శ్యామ్‌ప్రసాద్

**పెదకూరపాడు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మండలంలోని చినమక్కెన గ్రామం నందు జరుగుతున్న రీ సర్వే పనుల ను శుక్రవారం జాయి ంట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పర్యవేక్షించారు. అలాగే గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, గ్రామ పెద్దలు, రైతుల సమక్షంలో సమావేశాన్ని నిర్వహించి రీ-సర్వే ప్రక్రియపై అవగాహన కల్పించారు. రీ-సర్వే ద్వారా కలిగే ఉపయోగాలను రైతులకు వివరించారు. కొలతల సమయంలో రైతులు హాజరై వారి భూములకు సంబంధించిన వివరాలను సర్వే టీంలకు అందజేయాలన్నారు. అనంతరం రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.



# చైతూ 'కస్టడీ' షూటింగ్ కంప్లీట్

అక్కినేని నాగచైతన్య,, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు ఈచిత్రం షూటింగ్ శుక్రవారంతో పూర్తయింది.. దీనికి సంబంధించి వీడియోను టీం విడుదల చేసింది.. దర్శకుడు వెంకట్ ప్రభు కట్ చెప్పి. చైతు మా కస్టడీ నుంచి ఇక నీకు విడుదల' అని చెప్పగా,, మీ అందరినీ మే 12న కస్టడీలోకి తీసుకుంటా..థియేటర్‌లో కలుద్దాం..అంటూ



నాగచైతన్య , కృతిశెట్టి చెప్పటం ఆకట్టుకుంది..కస్టడీ కి సంబంధించి ప్రతి అప్‌డేట్‌కు మంచి స్పందన వచ్చింది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌తోపాటు నాగచైతన్య కృతిశెట్టి ఫస్ట్‌లుక్ పోస్టర్లుకు భారీస్పందన వచ్చింది. ఈచిత్రంలో అరవింద్‌స్వామి విలన్‌గా నటిస్తున్నారు. ప్రియమణి పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. సంపత్‌రాజ్, శరత్‌కుమార్, ప్రేమ్‌జీ, వెన్నెల కిశోర్, ప్రేమివిశ్వనాధ్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. నాగచైతన్య కెరీర్‌లోనే అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టడీ ఒకటి కాబోతోంది. ఇళయరాజా, యువన్ శంకర్ రాజా కలిసి సంగీతం అందిస్తున్నారు..

# 'అంతిమ తీర్పు' టైటిల్ లాంచ్

శ్రీ సిద్ధి వినాయక మూవీ మేకర్స్ బ్యానర్‌పై సాయిధన్సిక, అమిత్ తివారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం అంతిమ తీర్పు. ఈచిత్రానికి ఏ అభిరామ్ దర్శకత్వం వహిస్తున్నారు.. డి.రాజేశ్వరరావు ఈసినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం యూనిట్ టైటిల్‌ను లాంచ్ చేసింది.. ఈసందర్భంగా అమిత్ తివారి మాట్లాడుతూ, షూటింగ్ చాలా హెల్దీగా జరిగిందన్నారు. మంచి సినిమాను చేశామనే సంతృప్తి ఉందన్నారు. సాయిధన్సిక మాట్లాడుతూ, ఇందులో నటీ



నటులు అందరూ మంచి క్యారెక్టర్లు చేశారన్నారు. మంచి కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని అన్నారు. దర్శకుడు అభిరామ్ మాట్లాడుతూ, ఈసినిమా ఒక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో జరుగుతుందన్నారు. సాయిధన్సిక అద్భుతంగా నటించిందని అన్నారు. నిర్మాత నాగేశ్వరరావుగారు మంచి సపోర్ట్ చేశారన్నారు. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందన్నారు


# 'అవసరానికో అబద్ధం'



మనిషి జీవితంలో నిజానికి ఎంత ఇంపార్టెన్స్ ఉందో అబద్దానికి కూడ అంతే ఇంపార్టెన్స్ ఉందని చెప్పే సందేశాత్మక చిత్రం 'అవసరానికో అబద్ధం'... శ్రీమతి ఝాన్సీ, శ్రీకృష్ణమూర్తి సమర్పణలో గ్లోబల్ ఎంపవర్ బ్రాడ్ కాస్టింగ్ ప్రై.లి. పతాకంపై త్రిగున్, రుబాల్ షేక్ రావత్ జంటగా ఆయాన్ బొమ్మాళిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ జగదీష్ యలమంచిలి నిర్మిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలు శుక్రవారం హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్ లో వైభవంగా ప్రారంభమయ్యాయి.. ఈ కార్యక్రమానికి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షుడు దామోదర ప్రసాద్, నిర్మాత సురేష్‌బాబు, తెలంగాణ పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ దామోదర్ కోలేటి, చిత్ర నిర్మాత తమ్ముడు యలమంచిలి, జగదీష్, విజయవాడ తూర్పు వైకాపా ఇన్‌చార్జి దేవినేని అవినాష్, ఎపి భాజపా సెక్రటరీ నాగభూషణం పాతూరి, భాజపా నేషనల్ ఫైనాన్షియల్ స్పోక్స్ పర్సన్ లంకా దినకర్, రమేష్ యలమంచిలి, దుర్గ, సోమయాజులుతదితరులు పాల్గొన్నారు. తొలి సన్నివేశానికి నిర్మాత దిల్‌రాజు క్లాప్ ఇచ్చారు. దామోదరప్రసాద్ కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత డి.సురేష్‌బాబు గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాత డాక్టర్ జగదీష్ బాబు యలమంచిలి మాట్లాడుతూ, ఈచిత్రం అందరికీ కచ్చితంగా నచ్చుతుందని అన్నారు. హీరోయిన్ రుబాల్ షేక్ రావత్ తదితరులు మాట్లాడారు.

# నా లక్ష్యం నెరవేరుతోంది: వరంగల్ శ్రీనివాస్

నా కెరీర్‌లో మరో మైలురాయి 'తారకాసురుడు' మూవీ అని పాటల రచయిత, గాయకుడు, నటుడు వరంగల్ శ్రీనివాస్ అన్నారు.. ఈచిత్రంతో ఆయన సంగీత దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. దర్శకరత్న దాసరి నారాయణరావు గారి ప్రోత్సాహంతో ఇండస్ట్రీలోకి వచ్చానని తెలిపారు. నన్ను గుర్తించి సినీరచయితగా నాకు తొలి అవకాశం ఇచ్చారన్నారు. వీడు నా బిడ్డ.. అని దాసరి అనేవారని అన్నారు. దర్శకుడు వి.సముద్ర కూడ దాసరి శిష్యులే అన్నారు. తాజాగా వి. సముద్ర దర్శకత్వంలో తెరకెక్కుతున్న తారకాసురుడు ఈచిత్రంతో ఆయన నన్ను సంగీత దర్శకుడిగా పరిచయం చేస్తున్నారని తెలిపారు. పల్లెటూళ్లలో ఎన్నో పాటలు వినేవాడినని, వాళ్ల సంగీతం నేర్చుకోకపోయినా అద్భుతంగా పాడతారన్నారు.



ఆశ్రమంలో తాను అమ్మ పాట ఒడిలో పెరిగానని అన్నారు. అలా నన్ను సంగీత దర్శకుడ్ని చేసింది కూడ అమ్మ పాటే అన్నారు. ఈ విషయాన్ని గర్వంగా చెప్పుకుంటానని పేర్కొన్నారు. ఏడో తరగతిలోనే సొంతగా పాట రాశానని, మాది వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం తక్కెళ్లపాడు గ్రామం అన్నారు. తెలుగు మాత్రమే కాకుండా ఇతర భాషల్లో కూడ ప్రావీణ్యం ఉందన్నారు. రానున్న జనరేషన్ వాళ్లకు కూడ నచ్చేలా నా బాణీలను సిద్ధం చేసుకోవటం నాకు అలవాటని, ఇక గతంలో తాను చేసిన ఉద్యమం పాటలు కూడ నాకు మంచి పేరు తెచ్చిపెట్టాయన్నారు. ఈసినిమా పాటలు కూడ మంచి హిట్ అవుతాయనే నమ్మకం ఉందన్నారు.




# శ్రీసింహా 'భాగ్ సాలే' ముచ్చట్లు

యువహీరో శ్రీసింహా వినూత్న కథలతో తెలుగు ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన పుట్టినరోజు పురస్కరించుకుని 'భాగ్ సాలే' మూవీ టీం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది.. ప్రణీత్ సాయి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై బిగ్‌బెన్,సినీ వ్యాలీ మూవీస్‌తో అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్. రంగినేని, కళ్యాణ్ సింగనమల నిర్మిస్తున్నారు. అనుకున్నది సాధించాలనుకునే ఒక యువకుడి పాత్ర చుట్టూ తిరిగే ఈ కథ అద్యంతం థ్రిల్లింగ్‌గా ఉంటుంది. రాజీవ్ కనకాల, వైవా హర్ష, సత్య, సుదర్శన్, వర్షిణి తదితరులు నటించారు.. ఈచిత్రానికి కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటూ విడుదలకు సిద్ధంగా ఉంది. శ్రీసింహా కోడూరికి జంటగా నేహాసోలంకి నటిస్తున్నారు.



# 'శబ్దం'లో హీరోయిన్‌గా లక్ష్మీమీనన్



డాషింగ్ హీరో ఆదిపినిశెట్టి మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. వైశాలి సూపర్‌హిట్ తర్వాత దర్శకుడు అరివళగన్‌తో కలిసి ఆది పినిశెట్టి చేస్తున్న చిత్రం శబ్దం. 7జి ఫిల్మ్స్, శివ, అల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మంచనుండగా, ఎస్.భాను ప్రియ శివ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ద్విభాషా చిత్రంగా తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతోంది.. ఈచిత్రంలో హీరోయిన్‌గా లక్ష్మీమీన్‌ను ఎంపిక చేసినట్టు మేకర్స్ తెలిపారు. ఈసందర్భంగా లక్ష్మీమీనన్ ఇంటెన్స్ సీరియస్ లుక్‌ను విడుదల చేశారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# సెన్సార్ పూర్తిచేసుకున్న 'బలగం'

దిల్‌రాజు ప్రొడక్షన్స్, శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్న చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్ తదితరులు తారాగణంగా నటిస్తున్నారు. వేణు ఎల్లండి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది.. యు సర్టిఫికెట్ అందుకుంది.. తాజాగా మేకర్స్ ప్రకటన చేస్తూ ఈచిత్రాన్ని మార్చి 3



రిలీజ్ చేస్తున్నట్టు తెలిపారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రజు మాట్లాడుతూ, కొత్త కాన్సెప్ట్ సినిమాలను చేస్తూ కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేసే ఉద్దేశ్యంతో హర్షిత్, హన్షిత కలిసి దిల్‌రాజు ప్రొడక్షన్స్‌ను స్టార్ట్‌చేశారని అన్నారు. అందులో భాగంగా వేణుతో ఈచిత్రాన్ని చేశామన్నారు. మార్చి 3న ప్రేక్షకులముందుకు రాబోతోందన్నారు. తెలంగాణ పల్లెటూరి నేపథ్యంలో సాగే సినిమా అన్నారు. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్‌లు సహా ప్రతి పాత్ర మిమ్మల్ని హంట్ చేస్తుందన్నారు. ఈచిత్రానికి బీమ్స్ సంగీతం అందిస్తున్నారన్నారు. మంచి ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు ఎమోషన్స్ కూడ ఉంటాయన్నారు. ఈచిత్రం అందరినీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు.

# రెజీనా కసాండ్ర 'నేనే నా'!



రెజీనా కసాంద్ర ప్రధాన పాత్రలో 'నిను వీడని నీడను నేనే' ఫేం కార్తీక్ రాజు దర్శకత్వంలో ఆపిల్ ట్రీ స్టూడియోస్ రాజశేఖర్ వర్మ నిర్మించిన చిత్రం నేనే నా... ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్, నాన్ థియేట్రికల్ రైట్స్‌ను ఎస్వీ సినిమాస్ దక్కించుకుంది. రాజశేఖర్ ఇంతకుముందు సూపర్‌హిట్ చిత్రతం జాంబీరెడ్డిని నిర్మించారు.. అన్నివర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందే చిత్రాలను అందించటంలో ఎస్వీ సినిమాస్ మంచి గుర్తింపుతెచ్చుకుంది.. సినిమాలను ప్రమోట్ చేయటం, మార్కెట్ చేయటానికి సరైన వ్యూహాలను ప్లాన్ చేయటం , భారీ స్క్రీన్స్ అందించటంలో ఎస్వీ సినిమాస్‌కి ప్రత్యేక ప్రస్తావన ఉంది.. ఎస్వీ సినిమాస్ గోల్డెన్ టచ్ 'నేనే నా' కు విశేషమైన రీచన్ అందిస్తుందని ఆపిల్ ట్రీ స్టూడియోస్ భావిస్తోంది.. ఈచిత్రం 1920 ప్రజెంట్ , రెండు విభిన్న కాలాల నేపత్యంలో సెట్ చేయబడిన ఫాంటసీ- అడ్వెంచర్ థ్రిల్లర్.. రెజీనా కసాంద్ర ఇందులో ఒక పురావస్తు శాస్త్రవేత్త పాత్రను పోషిస్తోంది.. ఆమె కొన్ని ప్రత్యేకమైన పురాతన వస్తువులను వెలికితీసే మిషన్ సమ యంలో మిస్టీరియస్ సంఘటనలకు దారితీస్తుంది.. వెన్నెల కిశోర్, తాగుబోతు రమేష్, అక్షర గౌడ, జయప్రకాష్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి సామ్ సిఎస్ సంగీతం అందిస్తున్నారు. సమ్మర్ ట్రీట్‌గా ఈచిత్రాన్ని ప్రేక్షకులకు అందించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# 'బాహుబలి' ప్రభాకర్‌పై భారీ ఫైట్

ఆర్ఆర్ క్రియేషన్స్-పాలిక్ స్టూడియోస్ ప్రొడక్షన్ నెం1 చిత్రం చివరి షెడ్యూల్ షూటింగ్ జరుపకుంటోంది.. బాహుబలి ప్రభాకర్ ప్రధానపాత్రలో నటిస్తుననఆనరు.ఈచిత్రాన్ని పాలిక్ దర్శకత్వం వహిస్తున్నారు. రమేష్ రావుల నిర్మిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ ప్రస్తుతం బూత్ బంగ్లాలో షూటింగ్ జరుపుకుంటోంది.. ఈసందర్భంగా ఆన్ లొకేషన్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. బాహుబలి ప్రభాకర్ మాట్లాడూత, ఒక అద్భుతమైన కథతో దర్శకుడు పాలిక్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని తెలిపారు. ఇందులో తాను చేస్తున్న పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుందన్నారు.



డైలాగులు బాగా కుదిరాయని తెలిపారు. నాపై ఒక డిఫరెంట్ సాంగ్ కూడ పిక్చరైజ్ చేశారని, ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా సినిమా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఫైట్‌సీన్ షూటింగ్ జరుగుతోందని తెలిపారు. ఈ షెడ్యూల్‌తోషూటింగ్ పూర్తవుతుందన్నారు. దర్శకుడు పాలిక్ మాట్లాడుతూ, దర్శకుడిగా ఇది తనకు 6వ చిత్రమన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈచిత్రంలో బాహుబలి ప్రభాకర్ ప్రధానపాత్రలో నటిస్తున్నారని తెలిపారు. ఎంతో బిజీగా ఉన్నా ప్రభాకర్ ఎంతో సహకరిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రవి మాస్టర్ సారధ్యంలో ప్రభాకర్ గారిపై భారీ ఫైట్ బూత్ బంగ్లాలో చిత్రీకరిస్తున్నామని తెలిపారు. ఈషెడ్యూల్ రెండు రోజుల్లో పూర్తవుతుం దన్నారు. మా నిర్మాత రావుల రమేష్ ఎక్కడా రాజీపడకుండా సినిమా రిచ్‌గా రావటానికి సహకరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత రావుల రమేష్, కథా రచయిత వింధ్యరెడ్డి, హీరో వెంకట్, హీరోయిన్ మోహన సిద్ధి మాట్లాడారు.

# యాక్షన్ థ్రిలర్ 'గ్రంథాలయం'

వైష్ణవిశ్రీ క్రియేషన్స్ పతాకంపై విన్ను మద్దిపాటి , స్మిరిత రాణి బోర, కాలకేయ ప్రభాకర్, కాశీవిశ్వనాధ్, డాక్టర్ భద్రం, సోనియాచౌదరి నటీనటులుగా సాయిశివన్ జంపాన దర్శకత్వంలో రాబోతున్న చిత్రం గ్రంథాలయం.. ఎస్.వైష్ణవిశ్రీ నిర్మిస్తున్నారు అన్నికార్యక్రమాలు పూర్తిచేసు కుని మార్చి3న విడుదల కానుంది.. ఈసందర్భంగా ట్రైలర్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో విడుదల చేశారు. నిర్మాతల మండలి అధ్యక్షుడు దామోదర ప్రసాద్, ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ చేతులమీదుగా ట్రైలర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో నటుడు కాశీవిశ్వనాధ్, చిత్ర దర్శకుడు సాయి శివన్, నిర్మాత అయ్యప్ప అల్లంనేని, చిత్ర హీరో విష్ణు మద్దిపాటి, లైన్ ప్రొడ్యూసర్ మహేష్, ఎడిటర్ గుణశేఖర్, హీరోయిన్ స్మిత రాణి మాట్లాడారు.



# పాక్ అఫ్ఘాన్ తోర్ఖామ్ సరిహద్దుమూసివేత
## వందలాదిగా నిలిచిపోయిన రవాణా ట్రక్కులు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 24:** పాకిస్థాన్ అఫ్ఘనిస్థాన్ దేశాలమధ్య పరిహద్దుగా ఉన్న తోర్ఖామ్ చెక్‌పోస్టును గడచిన ఐదు రోజులుగా మూసివేయడంతో ఎగుమతిదారులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. సరిహద్దు వివాదాల ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్థాన్ గడచిన ఐదురోజులుగా ఈ చెక్‌పోస్టును మూసివేసింది. దీనితో సుమారు ఏడువేలకుపైగా ట్రక్కులు అఫ్ఘన్‌సరిహద్దు మీదుగా వెళ్లలేక నిలిచిపోయాయి. ఫలితంగా కోడిగుడ్లు, ఇతర పౌల్ట్రీ ఉత్పత్తులతోపాటు పండ్ల రసాలు, కూరగాయలు, పండ్లు వంటివి మొత్తం ట్రక్కుల్లోనే నిలిచిపోవడంతో ఇవన్నీ కూడా చెడిపోయే ప్రమాదం ఉందని ఎగుమతిదారుల సమాఖ్య ఆరోపిస్తోంది. పాకిస్థాన్‌ప్రభుత్వం సరిహద్దు క్రాస్‌పాయింట్‌ను మూసివేయడంవల్లనే ఉత్పత్తుల రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడిందని వాణిజ్య వర్తకసంఘాలు ఆరోపించాయి. ఓపక్క అఫ్ఘన్ వైపున ఉన్న సరిహద్దు పాయింట్‌ను ప్రారంభించినా పాకిస్థాన్ అధికారులు మాత్రం తమవైపు క్రాస్‌పాయింట్‌ను ప్రారంభిం చలేదని వర్తకలు ఆరోపిస్తున్నారు. రెండుదేశాలమధ్య ఒకపర్యాయం చర్చలు జరిగిన తర్వాతమాత్రమే ప్రారం భించ నున్నట్లు అదికారులు చెపుతు న్నారు. ఇస్హాద్ మమంద్ మాట్లా డుతూ అఫ్ఘన్‌వైపునుంచి మాకు ఎలాంటి సమాచారం లేదని, వారివైపు సరిహద్దును ఎందుకు మూసివేసారన్నది చెప్పడంలేదని అన్నారు. ఆదివారం మూసివేసిన చెక్‌పోస్టు మళ్లీ ఎందుకు తిరిగి తెరిచారు వీటివెనుక కారణాలను కూడా తెలియేయాల్సి ఉంద న్నారు. సరిహద్దుప్రోటోకాల్ ప్రకారం రెండువైపులా సమావేశం జరిగిన తర్వాత మాత్రమే ఎలాంటి చర్యలయినా చేపట్టాల్సి ఉంది. అయితే ఏకపక్షంగా అఫ్ఘన్ తమ సరిహద్దుమూసివేసి మళ్లీ తెరుస్తున్నారని పాక్ ఆరోపిస్తోంది. భవిష్యత్తులోకూడా పరస్పరం ఆమో దయోగ్యమైన ఒక నిర్ణయానికి రావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తోర్ఖాం సరిహద్దును ప్రారంబి స్తున్నారన్న సమాచారంతో వందలాదిమంది అఫ్ఘన్ జాతీయులు మహిళలు చిన్నపిల్లలతో భారీ సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. కానీ తీరా తెరవడం లేదని తెలిసి ఎంతో నిరాశకు గురయ్యారు. ప్రస్తుతం అఫ్ఘనిస్తాన్‌లో ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. గోదాముల్లోనే తాత్కాలిక వసతులు ఏర్పాటుచేసుకుంటున్నారు. బ్రిటిష్ కాలం నాటి రైల్వే సొరంగాల్లో మరికొందరు తలదాచుకుంటున్నారు. ఎలాంటి వసతులు లేవు. స్థానిక స్వచ్ఛంద సంస్థ వారికి ఆహారం, దుస్తులు, మందులు ఇస్తోంది. ఇలాంటి వాతావరణంలో మహిళలు పూర్తి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుదీర్ఘ కాలంపాటు అత్యంత రద్దీ అయిన ఈ సరిహద్దును మూసివేయడంవల్ల ద్వైపాక్షిక వాణిజ్యానికి గండిపడుతోంది. వందలాదిగా లోడ్ అయిన ట్రక్కులు రెండువైపులా నిలిచిపోయాయి. చికెన్; చేపల డీలర్లు మాట్లాడుతూ తమ లారీలను తాము వెనక్కి పెషావర్‌కు తీసుకుపోయామని, ఈ జాప్యం వల్ల అవిచెడిపోయేప్రమాదం ఉందన్నారు. కూరగాయలు, తాజా పండ్లు, బియ్యం, చక్కెర ఇతర ఉత్పత్తులు ఉన్న ట్రక్కులు రోడ్ పక్కనే నిలిపివేసారు. షాగాయ్ సరిహద్దు పాయింట్‌నుంచి 20 కిలోమీటర్లమేర ట్రక్కులునిలిచిపోయాయని చెపుతున్నారు. అఫ్ఘన్ రాజధాని కాబూల్‌కు డెలివరీ చేయాల్సిన ఉత్పత్తులు రవాణా ఆటంకంతో విపరీత జాప్యం జరిగిన తమకు ఎంతో నష్టం వాటిల్లుతున్నదని ట్రక్కు యజమానులు చెపుతున్నారు. కొందరయితే ట్రక్కుల్లోని ఉత్పత్తులను దోపిడీచేసుకుని తరలించుకు పోతున్నారని, తామేమీ చేయలేకపోతున్నట్లు వాపోయారు. గడచిన ఐదురోజులుగా నిలిచిపోవడంవల్ల, సరిహద్దును మూసివేయడంవల్ల రెండువైపులా వ్యాపారులకు సుమారు ఐదొందల కోట్లు నష్టం వచ్చి ఉంటుందని కస్టమ్స్ ఏజెంట్, కోల్ డీలర్ ఇబ్లాన్ ఆలీ చెప్పారు. ఇలాంటి సమస్యలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని దెబ్బ తీస్తాయని ఆయన అన్నారు.

# ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడిగా భారతీయుడు



## మాస్టర్‌కార్డ్ అజయ్‌బంగా నియామకం
## నామినేట్ చేసిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** భారతీయుల ఖ్యాతి ఖండాంతరాలు దాటింది. ప్రపంచంలోనే మేటి సంస్థలకు పలువురు భారతీయులు సారథ్యం వహిస్తున్నారు. తాజాగా, మరో భారతీయుడు ప్రతిష్టాత్మక పదవికి అడుగు దూరంలో ఉన్నాడు. భారత సంతతికి చెందిన వ్యాపారవేత్త అజయ్ బంగాను ప్రపంచబ్యాంకు అధ్యక్ష పదవికి నామినేట్ చేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ప్రకటించారు. బంగా నామినేషన్‌కు ప్రపంచ బ్యాంకు డైరెక్టర్లబోర్డు ఆమోద ముద్ర వేయడం తరువాయి. అన్నీ అనుకున్నట్లు సాగితే ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవిని చేపట్టిన తొలి భారతీయ అమెరికన్‌గా సిక్కు అమెరికన్‌గా బంగా చరిత్ర సృష్టిస్తారు. 63 ఏళ్ల బంగా ప్రస్తుతం జనరల్ అట్లాంటిక్ కంపెనీ వైస్ చైర్మన్‌గా ఉన్నారు. గతంలో మాస్టర్‌కార్డ్ అధ్యక్షుడిగా, సిఇఒగా విధులు నిర్వర్తించారు. 2016లో భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు.

అత్యంత కీలకమైన ప్రస్తుత తరుణంలో ప్రపంచ బ్యాంకును ముందుండి నడిపించగల సామర్థ్యం బంగాకు ఉందని బైడెన్ విశ్వాసం వ్యక్తం చేయడం గమనార్హం. మూడు దశాబ్దాల పాటు పలు అంతర్జాతీయ సంస్థలను విజయవంతంగా నడిపించిన అనుభవం ఆయన సొంతమని అమెరికా అధ్యక్షుడు తన ప్రకటనలో పేర్కొన్నారు. పర్యావరణ మార్పుల అంశం సహా ప్రపంచం ముందున్న ప్రస్తుత అన్ని సవాళ్లను బంగా సమర్థంగా ఎదుర్కోగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో ఆయన గతంలో సన్నిహితంగా పనిచేశారు. తాను పదవి నుంచి త్వరలోనే తప్పుకుంటానని ప్రపంచ బ్యాంకు ప్రస్తుత అధ్యక్షుడు డేవిడ్ మాల్పస్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి 2024 చివరకు ఆయన పదవీకాలం ఉండగా దాదాపు రెండేళ్ల ముందు తప్పుకుంటున్నారు. దీంతో కొత్త అధ్యక్షుడి ఎంపిక అనివార్యమయింది. అధ్యక్ష పదవికి నామినేషన్ ప్రక్రియ మార్చి 29 వరకు కొనసాగుతోంది. అనంతరం బోర్డులోని డైరెక్టర్లు ఎవరివైపు మొగ్గుచూపితే వారే అధ్యక్షుడవుతారు.

సాధారణంగా ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అమెరికన్, ఐఎంఎఫ్‌చీఫ్‌గా యూరోపియన్లే కొనసాగుతారు. అయితే మొదటిసారి అమెరికాయేతర వ్యక్తి నామినేట్ కావడం విశేషం. ప్రపంచ బ్యాంకులో అమెరికా అధిక వాటాలను కలిగి ఉంది. బైడెన్ యంత్రాంగంలోని ఓ సీనియర్ అధికారి మాట్లాడుతూ మాస్టర్ కార్డు, జనరల్ అట్లాంటిక్ సంస్థలో వాతావరణ మార్పులను ఎదుర్కోవడం, హరిత పరివర్తనసుశక్తివంతం చేయడంలో సహకరించేలా ప్రైవేట్ మూలధనాన్ని సమీకరించడానికి అజయ్‌ప్రాధాన్యతనిచ్చాడు. ఇవి ప్రపంచ బ్యాంకులో రాబోయే సంవత్సరాల్లో అతని సామర్థ్యాన్ని నడిపించే అనుభవాలు, ప్రాధాన్యతలు అని వ్యాఖ్యానించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
### 11 మంది మృతి
### 10 మందికిపైగా గాయాలు

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 24:** ఛత్తీస్‌గఢ్ బలోదా బజార్ జిల్లా ఖమారియా గ్రామం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రక్కు, పికప్ వాహనం ఢీకొన్న ఘటనలో 11 మంది చనిపోయారు. మరో 10 మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో నలుగురు చిన్నారులు కూడా ఉన్నారు. స్థానికుల సాయంతో వీరిని ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. వైద్యుల సిఫార్సు మేరకు క్షతగాత్రుల్లో కొందరిని రాయ్‌పూర్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఇది భటపరా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం అర్ధరాత్రి లారీ, పికప్ వాహనం ఢీకొన్నాయి. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. పికప్ వాహనంలో ఉన్నవాంతా ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగివస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేశ్ బఘేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సాయం అందించాలని సూచించారు. రెండు వారాల క్రితం కంకేర్ జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. స్కూల్ పిల్లలతో వెళ్తున్న ఆటోను ట్రక్కు ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. మరొక చిన్నారితో పాటు ఆటో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి.



## ఈశాన్య భారత్‌ను కాంగ్రెస్ ఏటీఎంలా వాడుకొంది
### ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ఈశాన్య భారత్‌లోని రాష్ట్రాలను కాంగ్రెస్ పార్టీ ఏటీఎంలా వాడుకొందని, అదే బిజెపి మాత్రం అక్కడి 8 రాష్ట్రాలను అష్టలక్ష్మిలా చూస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. తాము ఆ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఆయన నాగాలాండ్‌లోని దిమాపూర్‌లో నిర్వహించిన ఎన్నికల సభలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాంతి కోసం బిజెపి చేసిన కృషి ఫలితంగానే ఇప్పుడు రాష్ట్రంలో 1958 ఆర్మ్‌డు ఫోర్సెస్ చట్టాన్ని తొలగించామని వెల్లడించారు. మీ ప్రజలను మీరు నమ్మకపోతే దేశాన్ని పాలించలేరు. వారి సమస్యలను గౌరవించి పరిష్కరించాలి. మొదట్లో ఈశాన్య భారతంలో వేర్పాటు రాజకీయాలు జరిగేవి. మేము వాటిని పాలన ఆధారంగా జరిగేలా నిర్ణయించాం. బిజెపి మతం లేదా ప్రాంతం ఆధారంగా ప్రజలపై వివక్ష చూపదు అని ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో కేవలం రాజకీయ అస్థిరత్వం మాత్రమే నాగాలాండ్‌లో ఉండేదని ప్రధాని అన్నారు. ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా ఈశాన్య భారత్‌ను పాలించేవారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతం అభివృద్ధికి కేటాయించిన నిధులను కాంగ్రెస్ హయాంలో మళ్లించేవారని విమర్శించారు. ఢిల్లీ నుంచి దిమాపూర్ వరకు వారసత్వ రాజకీయాలకే ప్రాధాన్యమిచ్చేవారని, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మాత్రం ఈ రాష్ట్రానికి శాంతి, పురోగతి, శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తోందని మోడీ వెల్లడించారు. సాంకేతికతను వినియోగించుకుని బిజెపి ప్రభుత్వం అవినీతికి కళ్లెం వేసిందన్నారు. దీనిలో భాగంనే ఢిల్లీ నుంచి వచ్చే సొమ్ము నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే జమ అవుతుందన్నారు.

## ఫిలడెల్ఫియా స్కూలువద్ద కాల్పులు
### ఏడుగురికి తీవ్ర గాయాలు

**ఫిలడెల్ఫియా,ఫిబ్రవరి 24:** ఫిలడెల్ఫియా స్కూలులో జరిగిన కాల్పుల్లో ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి. వారిలో రెండేళ్ల చిన్నారి కూడా ఉంది. మరో ఐదుగురు పిన్నవయస్కులే ఉన్నట్లు తేలింది. సాయంత్రం ఆరుగంటల తర్వాత స్ట్రాబెర్రి మాన్సన్ పరిసరాల్లోనే ఈ కాల్పుల శబ్దం వినిపించిందని పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన వారిలో రెండేళ్లచిన్నారిపరిస్థితి స్థిరంగా ఉందని చెపుతున్నారు. ఐదుగురు బాలురు కూడా తీవ్రంగా గాయపడ్డారు. వారందరినీ ఆసుపత్రిలోచేర్చారు. 31 ఏళ్ల మహిళ కూడా వీరిలో ఉందని పోలీసులు తెలిపారు. కాల్పులుజరపడానికి గల కారణాలు మాత్రం తెలియడంలేదు. ఫిలడెల్ఫియా స్కూలుబోర్డు అధ్యక్షుడు రెగినాల్డ్ స్ట్రీటర్ మాట్లాడుతూ స్కూలు బయట కాల్పులుజరిగాయని, ఎలిమెంటరీ స్కూలు సమీపంలో ఈసంఘటన జరిగిందని స్కూలు పూర్తయిన తర్వాతనే కాల్పులుజరిగాయని ఆయన వివరణ ఇచ్చారు.

## ఇండోనేసియా రేవులో తొలిసారి సబ్‌మెరైన్ నిలిపిన భారత్!



**జకర్తా, ఫిబ్రవరి 24:** దక్షిణ చైనా సముద్రంపై పెత్తనం కోసం ప్రపంచ దేశాలతో చైనా వివాదం ముదురుతున్న సమయంలో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఆసియా దేశాలతో సంబంధాలను భారత్ బలోపేతం చేసుకుంటోంది. భారత్‌కు చెందిన ఓ సబ్‌మెరైన్ తొలిసారి ఇండోనేషియాలోని రేవులో లంగరేసింది. దాదాపు 3వేల టన్నుల బరువైన ' ఐఎన్ఎస్ సింధుకేసరి' సుండా జలసంధి మీదుగా జకర్తా చేరుకొంది. భారత యుద్ధ నౌకలు, ఇండోనేషియా, ఇతర ఆసియా దేశాలను తరచూ సందర్శిస్తుంటాయి. కానీ ఒక సబ్‌మెరైన్‌ను భారత జల సరిహద్దులకు దూరంగా మోహరించడం ఇదే మొదటిసారని నౌకాదళ సీనియర్ అధికారులు వెల్లడించారు. భారతన-ఇండోనేషియా యేటా రెండు సార్లు సంయుక్తంగా గస్తీ నిర్వహిస్తాయి. గతేడాది డిసెంబర్‌లో కూడా వీటిని నిర్వహించాయి. ఇరు దేశాలు వ్యూహాత్మక, రక్షణ సంబంధాలను బలోపేతం చేసుకొంటున్నాయి. ఈ క్రమంలోనే 2018లో రక్షణ సహకార ఒప్పందంపై సంతకాలు చేశాయి. 2018లో ఐఎన్ఎస్ సింధు కేసరికి రూ.1,197 కోట్లు వెచ్చించి రష్యాలో పలు అత్యాధునిక సౌకర్యాలను కల్పించి జీవితకాలం పొడిగించేందుకు చర్యలు తీసుకొన్నారు. దీంతో పాటు మరో నాలుగు సింధుఘోష్ శ్రేణి, హెచ్‌డి డబ్ల్యూ శ్రేణి సబ్‌మెరైన్లలో కూడా ఇటువంటి చర్యలు చేపట్టారు. చైనా వేధింపులకు ప్రధాన బాధిత దేశాల్లో ఫిలిప్పీన్స్ కూడా ఒకటి. ఈ దేశానికి చెందిన 21 మంది సైనిక సిబ్బందికి ఇటీవలే నాగ్‌పుర్‌లో బ్రహ్మోస్ తయారీపై భారత్ శిక్షణ ఇచ్చింది. సముద్ర తీరాల్లో మోహరించే యాంటీషిప్ శ్రేణి బ్రహ్మోస్‌ను త్వరలోనే ఫిలిప్పీన్స్‌కు భారత్ సరఫరా చేయనుంది.

## తొలిమహిళా రాష్ట్రపతి ప్రతిభాసింగ్ భర్త కన్నుమూత



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** భారత తొలి మహిళా రాష్ట్రపతి ప్రతిభా పాటిల్‌భర్త దేవీసింగ్ షెకావత్‌కన్నుమైసారు. ఆయన వయసు 89 సంవత్సరాలు, రెండురోజులక్రితం ఆయన గుండెపోటుకు గురయ్యారు. దీనితో ఆయనను పూణెలోని కెఇఎం ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రిలోచికిత్స పొందుతూ ఆయన ఈ ఉదయం 9.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఈ రోజు సాయంత్రం ఆరు గంటలకు పూణెలో ఆయన అంత్యక్రియలను నిర్వహించ నున్నారు. దేవీసింగ్ షెకావత్ ఎమ్మెల్యేగా కూడా చేసారు. అమ్రావతి నియోజకవర్గంనుంచి 1985లో ఎమల్యేగా గెలిచారు. ఆయన గొప్ప విద్యావేత్తకూడా. 1972లో ముంబయి యూనివర్సిటీనుంచి ఆయన పిహెచ్‌డిచేసారు. అమ్రావతి తొలిమేయర్‌గాకూడా ఆయన పనిచేసారు. భారత దేశ తొలి జెంటిల్మన్(మహిళా రాష్ట్రపతి భర్త)గా ఆయన రికార్డుల్లోకి వచ్చారు. ఆయన మృతిపట్ల రాజకీయ ప్రముఖులు సంతాపాన్ని ప్రకటిస్తున్నారు.

# జోయలుక్కాస్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** కేరళ కేంద్రంగా దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో బంగారు ఆభరణాల వ్యాపారం నిర్వహిస్తున్న ప్రముఖ సంస్థ జోయలుక్కాస్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అదికారులు దాడులునిర్వహించారు. పశ్చిమాసియా దేశాలు, భారత్‌లలో అనేక బంగారు ఆభరణాల షోరూమ్‌లను నిర్వహిస్తున్న ఈ సంస్థ ఇటీవలే జారీచేసిన 2300 కోట్ల ఐపిఒనును ఉపసంహరించుకుంటున్నట్లుప్రకటించింది. కేరళ త్రిశూర్‌కేంద్రంగా ఉన్న ఈ చైన్‌షోరూమ్‌లలో అనేక చోట్ల సోదాలునిర్వమించింది. విదేశీ కరెన్సీ నిర్వహణ చట్టం ఉల్లంఘనకు పాల్పడిందన్న ఆరోపణలపైనే ఈ దాడులుజరిగాయి. అంతేకాకుండా దుబాయికి హవాలా సాయంతో నిధులు బదలీచేసిందని అభియోగాలున్నాయి. ఈ జ్యుయెలరీ మార్ట్ ఉన్న ఐదు ప్రాంతాల్లో దాడులునిర్వహించింది. వాటిలో కంపెనీ సిఎండి 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో శోభా సిటీలో ఉన్న నివాసాన్ని కూడా సోదాచేసారు. మొత్తం 300 కోట్లకుపైబడిన హవాలా లావాదేవీలను గుర్తించినట్లు తేలింది. ఇందుకుసంబంధించి 305 కోట్ల విలువైన ఆస్తులు ఇతరపత్రాలను జప్తు చేసింది. డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్, కంప్యూటర్ ఫరికరాలు మొత్తం స్వాధీనంచేసుకున్నారు. అంతేకాకుండా సేకరించిన ఆధారాలను ఇంటరాగేషన్‌కు ముందు పరిశీలనచేసినట్లు తేలింది. ఈవారంలోనే జోయాలుక్కాస్ తన 2300 కోట్ల ఐపిఒను విత్‌డ్రాచేసుకుంది. సెబీ వెబ్‌సైట్‌లో ఇందుకు సంబంధించిన వివరాలుకూడా వచ్చాయి. తన ఆర్థికఫలితాలను ప్రకటించేముందు కొన్ని సవరణలు, మార్పులు, పునఃపరిశీనలలుచేయాల్సి ఉందని స్టాక్‌మార్కెట్‌లో లిస్టింగ్‌కు ముందు సమగ్రపరిశీలన అవసరమని జోయాలుక్కాస్ సిఇఒ బేబీజార్జ్ చెప్పారు. ఐపిఒకు మళ్లీ దరఖాస్తుచేయాలనే ముందు ఉపసంహరించామని తెలిపారు. మార్కెట్ స్థితిగతులకు అనుగుణంగా ముందుకుపోతామని సిఇఒ చెప్పారు. 2022లో కంపెనీ తన డిఆర్‌హెచ్‌పిని దాఖలుచేసింది. పబ్లిక్ ఇష్యూద్వారా నిధులుసేకరించనున్నట్లు వాటిలో పొందుపరిచింది. 2022 మార్చి ముసాయిదా వివరాలప్రకారం కంపెనీ ఐపిఒ కొన్ని రుణాలను చెల్లించడంతోపాటు కొత్తస్టోర్లను తెరిచేందుకు వినియోగిస్తారు. దేశంలో మొత్తం 68 నగరాల్లో 85 షోరూంలు నిర్వహిస్తున్న ఇపుడు ఇడి నజర్‌పడింది.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా మరణాలు
### 68 లక్షలకు చేరువగా వైరస్ మృతులు
### 67.93 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు

జెనీవా,ఫిబ్రవరి 24: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో ఈకొత్తకేసులతో మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి మొత్తం 67.93 కోట్లమందికికరోనాసోకి 67.96 లక్షలమంది చనిపోయారు. మరో 40,447 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.21కోట్లవరకూ రికవరీలుంటే మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.60 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.15 లక్షలమంది చనిపోయారు. మరో 6492 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా 23.88 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోలనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.09 లక్షలమందిచనిపోయారు. మరో 7591 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.96కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.80 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.41 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.35 లక్షలమందిచనిపోయారు. మరో 15,557 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 19.87కోట్లకుపైగా ఉన్నాయి. వీరుకాకుండా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.79 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.50 లక్షలమందిచనిపోయారు.మరో 10,196 మందిపరిస్థితి ఆందోలనగా ఉంది. రికవరీలు 6.62 కోట్లమందికి కరోనాసోకి వారిలో 4.02 లక్షలమంది ఇప్పటికీ ప్రాణాలపై ఆశతో ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.279 కోట్లమందికికరోనాసోకి 2,58,576 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,57,754మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,.076 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,34,831 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

## ఉక్రెయిన్, రష్యా వార్
### భారత్, చైనా ఓటింగ్‌కు గైర్హాజర్

**మాస్కో, ఫిబ్రవరి 24:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ తన వైఖరిని మరోసారి చాటుకుంది. శాంతికి దౌత్యం మాత్రమే ఆచరణీయమైన మార్గమని పేర్కొంది. ఉక్రెయిన్‌లో శత్రుత్వానికి ముగింపు పలకాలని, తన బలగాలను ఉపసంహరించుకోవాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యుఎన్‌జిఎ)లో తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే ఈ తీర్మాన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. కాగా చారిత్రక ఓటింగ్‌లో, తీర్మానానికి అనుకూలంగా 141 మంది ఓటు వేశారు. భారత్, చైనా సహా 32 దేశాలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యారు. ఏడు దేశాలు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశాయి. ఉక్రెయిన్‌లో సమగ్రమైన, న్యాయమైన, శాశ్వతమైన శాంతిని చేరుకోవాలని అసెంబ్లీ మాస్కోను కోరింది. 193 మంది సభ్యుల జనరలన అసెంబ్లీ ఉక్రెయిన్, దాని మద్దతు దేశాలు ఈ ముసాయిదా తీర్మానాన్ని తీసుకొచ్చాయి. భారత్ బహుపాక్షికతకు స్థిరంగా కట్టుబడి ఉంది. యుఎన్ చార్టర్ యొక్క సూత్రాలను సమర్థిస్తుంది. మేము ఎల్లప్పుడూ చర్చలు, దౌత్యం మాత్రమే ఆచరణీయమైన మార్గంగా భావిస్తాం. ఈ రోజు తీర్మానం పేర్కొన్న లక్ష్యాన్ని మేము గమనించాము. అయితే మన లక్ష్యాన్ని చేరుకోవడంలో దాని స్వాభావిక పరిమితులను పరిగణనలోకి తీసుకుంటాము. శాశ్వత శాంతిని సాధించాలనే లక్ష్యంతో మేము దూరంగా ఉండవలసి ఉంటుంది అని భారత ప్రతినిధి కాంబోజ్ చెప్పారు. ‘ మానవుల ప్రాణాలను పణంగా పెట్టి ఎటువంటి పరిష్కారమూ రాదని మేము నిరంతరం వాదిస్తున్నాము. ఈ నేపథ్యంలో ఇది యుద్ధ యుగం కాదన్న మన ప్రధాని ప్రకటన పునరుద్ఘాటిస్తుంది. శత్రుత్వం, హింసను పెంచడం ఎవరికీ ప్రయోజనం కలిగించదు’ అని చెప్పారు. సాయుధ పోరాటాల పరిస్థితులలో పౌరులు, పౌర మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఉండకుండా చూసేందుకు అంతర్జాతీయ సూత్రాలు, న్యాయశాస్త్రం సంఘర్షణలో పక్షాలపై బాధ్యత వహిస్తుందని కాంబోజ్ తెలిపారు. ఉక్రెయిన్ వివాదానికి సంబంధించి భారతదేశం అనుసరిస్తున్న విధానం ప్రజల కేంద్రంగా కొనసాగుతుందని ఆమె అన్నారు. భారతదేశం ఉక్రెయిన్‌కు మానవతా సహాయం, గ్లోబల్ సౌత్‌లోని పొరుగువారిలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కొందరికి ఆర్థిక సహాయం రెండింటినీ అందిస్తోందన్నారు. ఉక్రేనియన్ ప్రెసిడెంట్ వోలోడిమిర్ జెలెన్స్కీ అధ్యక్ష కార్యాలయ అధిపతి ఆండ్రీ యెర్మాక్, భారతదేశ జాతీయ భద్రతా సలహాదారుతో ఐక్యరాజ్యసమితి తీర్మానం గురించి మాట్లాడారు. తమ తీర్మానానికి మద్దతు ఇవ్వాలని కోరారు. కానీ భారత్ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ ఓటింగ్‌కు దూరంగా ఉంది. భారత్, రష్యాకు ఎప్పటి నుంచి మంచి సత్సంబంధాలు ఉన్నాయి.

# గుజరాత్ అమృత్‌కాల్ బడ్జెట్
## 916.87 కోట్ల మిగులుతో రాష్ట్ర బడ్జెట్

**గాంధీనగర్,ఫిబ్రవరి 24:** గుజరాత్‌ప్రభుత్వం 3.01 లక్షలకోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదించింది. 2023:24 సంవత్సరానికి సంబంధించి కొత్త కొత్త ప్రాజెక్టులు కూడా బడ్జెట్‌లోప్రకటించింది. 2022 ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగానే బిజెపి ప్రభుత్వం తమ బడ్జెట్‌ను రూపొందించినట్లుప్రకటించింది. గుజరాత్ ఆర్థిక మంత్రి కనుదేశాయి రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం బడ్జెట్‌నుప్రవేవపెట్టారు. ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఆధ్వర్యంలో మొట్టమొదటి బిజెపి ప్రభుత్వ బడ్జెట్‌గా ప్రభుత్వం ప్రకటించింది. గత ఏడాది డిసెంబరులోనే వెల్లువలాంటి అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాషాయదళంనుంచి భూపేంద్రపటేల్‌ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య పథకం కింద బీమా కవరేజిని ఐదునుంచి పదిలక్షలకు పెంచింది. అంతేకాకుండా ఉజ్వల స్కీం లబ్దిదారులకు ఏడాదికి రెండు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. 916.87 కోట్ల మిగులుతో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టారు. వచ్చే 25 ఏళ్ల వరకూ రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలోపెట్టుకుని ఈ అమృత్‌కాల్ బడ్జెట్‌ను ప్ర తి పా ది ం చి న ట్ల తెలిపారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ 3,01,021 కోట్లుగా ఉన్నట్లు ఆయన తెలి పారు. బడ్జెట్‌కేటాయింపులు ముందు సంవత్సరం కంటే 23.38 శాతం అదనపు కేటాయింపులు ఉన్నట్లు తేలింది. రాష్ట్ర స్థూలు త్పత్తిని 42 ల క్ష ల కో ట్ల వ ర కూ పెరుగుతుందని ప్రభుత్వం అంచనావేసింది. ఎలాంటి కొత్త పన్నులను బడ్జెట్‌లోప్రతిపాదించలేదు. కరోనా మహమ్మారికాలంలోసమాంలోని వివిధ వర్గాలకు వెయ్యికోట్లవరకూ పన్నులు తగ్గించడంద్వారా అనేక ప్రయోజనాలు కల్పించినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. రాష్ట్రంలో రానున్న ఐదేళ్లకు మౌలికవనరుల వృద్ధికోసం ఐదు లక్షలకోట్లవరకూ వ్యయం చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఐదు రాష్ట్ర హైవేలను 1500 కోట్లతో హైస్పీడ్ కారిడార్లుగా అభివృద్ధిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా ప్రతి జిల్లాలోను క్రీడా కాంప్లెక్స్‌లు ఏర్పాటుచేస్తామని, తాలూకా, రాష్ట్రస్థాయిలో కూడా వీటిని నిర్మించనున్నట్లు తెలిపారు. 1066 కోట్లతో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కింద వచ్చే ఏడాది పక్కాగృహాలునిర్మించనున్నట్లు తెలిపారు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 169, మృతి ఒకరు
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,85,619

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి24:భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 169 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,619కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,839 మంది కోలుకోగా 2016 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,764కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,485కి చేరగా,79,88,933 మంది వరకు కోలుకున్నారు.

# పుణ్యక్షేత్రం..తొండమనాడు పెరుమాళ్‌స్వామి

**శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి సుమారు 8కిలో మీటర్ల దూరంలోని శ్రీకాళహస్తి మండలం తొండమనాడు అనే తొండమాన్‌పురం గ్రామంలో తొండమాన్ చక్రవర్తిచే నిర్మించిన ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ నేపధ్యంలో టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. చుట్టుపక్కల గ్రామాలకు తిరుమల వెళ్ళలేని వారికి ఈ ఆలయం ఎంతో ఉపయోగంగా ఉంది. బ్రహ్మోత్సవాల సమయంలోనూ, దసరా ఉత్సవాల సందర్భంగా పలువురు తిరుమలేశుని సన్నిధిలో వెళ్ళి నిరీక్షించలేక తొండమాన్ పురంలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నాడు. ఈ ఆలయంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలను తిలకించాల్సిందే! ప్రశాంతంగా కూర్చున్న వెంకటేశ్వరస్వామి: శ్రీకాళహస్తికి 8కి.మీ దూరంలో వెలసియున్న శ్రీపెరుమాళ్‌స్వామి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. తొండమనాడు గ్రామం వద్ద ఉన్న ఈ ఆలయంలో వెంకటేశ్వర స్వామి ప్రశాంతముగా కూర్చుని ఉండటం గమనించదగ్గ విశేషం. స్థల పురాణ చరిత్రను గమనిస్తే పాండవ సంతతికి చెందిన కడపటి రాజనదాముడు, నాగమాంబ దంపతులకు కాశి రాజు అనే కుమారుడు జన్మించాడు. సదాముడు ఓసారి అడవికి వేటకు వెళ్ళి అక్కడ కొలనులో జలకాలాడే నాగరాజు కుమార్తె సౌందర్యానికి ముగ్ధుడై వివాహమాడాలనుకున్నాడు. ఆమె కూడా అందుకు అంగీకరించడంతో గాంధర్వ వివాహం చేసుకొని ఆ అడవిలోనే ఒక పర్ణశాలను నిర్మించి చల్లదనం కోస దానిపై దొండతీగలను అల్లించి కాపురముంటారు. కొంత కాలానికి వీరికి ఓ మగ సంతానం కల్గుతుంది. నాగరాజు కుమార్తె ఆ బిడ్డను నాగలోకానికి తీసుకెళ్ళి పెంచి పెద్దవాణ్ణి చేసి మీ వద్దకు పంపుతానని మీరు వెళ్ళి రాజ్యపాలనకెళ్ళమని సుదామునితో చెబుతుంది. సుదాముడు తన రాజ్యానికి తిరిగి వెళ్ళి రాజ్యపాలన చేస్తాడు. నాగరాజు కుమార్తె బిడ్డకు తండ్రి వద్ద విద్యాబుద్ధులు నేర్పస్తుంది, అన్నిరంగాల్లో ప్రావీణ్యంపొందిన తన బిడ్డను సుదాముని వద్దకు పంపాలనుకుంటుంది. సుదాముడు తమ కుమారున్ని గుర్తించడానికి వీలుగా అడవిలో పర్ణశాలపై పెంచిన దొండ తీగలను కుమారుని నడుముకి చుట్టి తండ్రి వద్దకు పంపుతుంది. నడుముకున్న దొండ తీగలను చూసి సుదామ చక్రవర్తి తన కొడుకుగా గుర్తిస్తాడు. దాంతో దొండమానడు అనే పేరు వచ్చింది. ఆ దొండమానుడే కాల క్రమేణా తొండమాన్ చక్రవర్తిగా ప్రసిద్ధి చెందాడు. సుదామ చక్రవర్తి మరణానంతరం తండ్రి ఆజ్ఞ ప్రకారం కాశిరాజ, తొంమాన్ చక్రవర్తులు రాజ్యాన్ని రెండు విభాలుగా విభజించి పాలించారు. కాశీరాజు తన తల్లినాగమాంబదేవి పేరుతో రాజ్యాన్ని పాలించాడు. తొండమాన్ చక్రవర్తి తాను పరిపాలించిన ప్రాంతానికి తొండమనాడు అను పేరుపెట్టాడు. అప్పట్లో దీని పరిధిలో గల 40 గ్రామాలను తొండమండలంగా వ్యవహరించినట్లు తెలుస్తుంది. తొండమాన్ చక్రర్తి శ్రీ వెంకటేశ్వరస్వామి భక్తుడు. తన అన్న కాశీరాజు కుమార్తె పద్మావతి దేవిని శ్రీవారు పెండ్లాడదలిస్తే తొండమాన్ చక్రవర్తి వారి కళ్యాణం కోలహాపూర్‌లో వైభవంగా జరిపించినట్లు వెంకటేశ్వర పురాణకథ చెబుతుంది. తిరుమలలోని శ్రీవారి ఆలయాన్ని తొండమాన్ చక్రవర్తి నిర్మించాడు. ఆయన ప్రతి రోజు తిరుమలకు వెళ్ళి శ్రీవారిని దర్శించుకోవడానికి స్వరంగ మార్గం ఏర్పాటు చేశాడు. కొంత ఆకానికి తొంమాన్ చక్రవర్తి వయస్సు మీదపడడంతో స్వామివారిని దర్శించటం కష్టమని స్వామికి తెలిపి ప్రతి రోజూ స్వామి దర్శించుకునేందుకు వీలుగా తన కోటలో వెలసేటటట్టు మాట తీసుకున్నాడు. అయితే స్వామి వారికి తిరుమలలోని ఆకాశగంగలో జరిపే అభిషేకం ప్రతీతి కావడంతో అందుకు



తొండమానుడు సువిశాలమైన చెరువును తవ్వించి తిరుమలలోని ఆకాశగంగ, కపిలతీర్థం, ఇసుక కాలువల ద్వారా చెరువులోనికి చేరేటట్లు ఏర్పాటు చేశారు. చెరువు నుంచి కోట సమీపం వరకు ఒక ప్రత్యేక కాలువను త్రవ్వించి ఆకాశగంగతో స్వామి వారిని అభిషేకం ఏర్పాటు చేసేవారు. నేటికి స్వామివారికి అదే జలంతో అభిషకం జరగడం ఆనవాయితీగా మారింది. తొండమాన్ చక్రర్తి చేసిన ఏర్పాటుకు శ్రీవారు సంతోషించి ఇచ్చిన మాట ప్రకారం ఇద్దరు భార్యలు శ్రీదేవి, భూదేవిల సమేతంగా తొండమానుని కోటలో వెలిశారు. అప్పట్లో తొండమండలం తమిళ బాషా ప్రాబల్యం గల ప్రాంతం కావడంతో చక్రవర్తి ఇంట్లో వెలసిన స్వామి వారిని వీటిల్ ఇరందురాయ్ పెరుమాళ్ళ సా ్వమిగా మారింది. ఇక్కడ ఆసీనుడైన ఇంత ఎత్తైన స్వామి వారి విగ్రహం దేశంలో ఎక్కడా లేకపోవడం విశేషం.

# వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్‌రెడ్డికి ఎటువంటి సంబంధం లేదు: సజ్జల

## - వివేకానంద రెడ్డి హత్యకు కథ,స్క్రీన్‌ప్లే,డైరెక్షన్ చంద్రబాబే!



**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆయనకు సంబంధం ఉన్నట్లుగా ఆధారాలు లేవన్నారు. ఈ కేసుతో టెక్ రవీంద్ర, ఆదినారాయణరెడ్డికి సంబంధాలున్నట్లు ఆధారాలున్నా, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఎందుకు విచారణ జరుపలేదన్నారు, ఎన్నికల ముందు వివేకా హత్య కేసు ద్వారా తమ నాయకుడిని నైతికంగా దెబ్బతీసేందుకు ప్రయత్నించారన్నారు. బీటెక్ రవి, ఆదినారాయణరెడ్డికి సంబంధాలున్నట్లు అన్ని ఆధారాలున్నాయన్నారు. ఈ కేసులో వివేకానంద హత్య తరువాత ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఆయన బావమరిది, కుటుంబసభ్యులు ముందుకు ఎందుకు చెప్పారని ప్రశ్నించారు. గురువారం వివేకానందరెడ్డి హత్యలో సీబీఐ విచారణంశానికి సంబంధించి సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ సిబిఐ విచారణ జరుగుతున్న తీరు, ఆ విచారణను ప్రభావితం చేసే దిశలో చంద్రబాబు మాట్లాడుతున్న తీరు, ఆయన అనుకూల మాధ్యమాలు ప్రచారంలో పెట్టాలని ప్రయత్నిస్తున్న కథనాలను పరిశీలిస్తున్నా మన్నారు. వీటిని బట్టి వారు తమ నాయకునిపై గురి పెట్టారని అర్థమవుతుందన్నారు. ఈ కట్టు కథనాలను జనం నమ్మరన్నారు. ఎన్నికల్లో గెలవలేని దిక్కులేని స్థితిలో చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్‌చేయడం ద్వారా లాభం పొందాలని నా నా పాట్లు పడుతున్నాడన్నారు. వివేకాను కొల్పొవడ వైకాంగ్రెస్‌పార్టీకి, వ్యక్తిగతంగా సీఎం జగన్‌కు ఇబ్బందేనన్నారు. వివేకా తిరిగి పార్టీలోకి వస్తానంటే ఆహ్వానించింది జగనేనన్నారు. ఆయన హత్య కేసు విచారణ నిష్పక్షపాతంగా జరగడంలేదన్నారు. కొందరిని టార్గెట్ చేస్తూ విచారణ చేస్తున్నారన్నారు. వివేకానంద బావ మరిది శివప్రకాశ్‌రెడ్డి ఫోన్ చేస్తేనే అవినాష్ రెడ్డి వెళ్ళారన్నారు. శివప్రకాశ్‌రెడ్డి ఫోన్ చేపి వివేకా నం దర గుం డె పోటు తో చని పో యా రని తనకు చెప్పినట్లు ఆదినారాయణరెడ్డే ఫోన్‌లోని రికార్డులను ఎందుకు డిలీట్ చేసారని? అని సజ్జల ప్రశ్నించారు. వివేకా హత్యకు, రెండో పెళ్ళికి సంబంధం ఉందని అప్పట్లో చంద్రబాబు అనుకూల మీడియా రాసిందన్నారు. కుటుంబ సభ్యులంతా కలిసి వివేకానందరెడ్డి చెక్‌ఫవర్ లేకుండా తీసేసారని ఆ మీడియా చెప్పిందన్నారు. చంద్రబాబు హయంలోనే వివేకా హత్య జరిగిందన్నారు. బీటెక్ రవి, ఆది నారాయణరెడ్డి, వివేకా అల్లుడు రాజశేఖరరెడ్డి ఫోన్ రికార్డులు ఎందుకు చూడలేదన్నారు. శివశంకర్‌రెడ్డి మా పార్టీ నాయకుడు, వైఎస్ వివేకానందతో కలిసి పనిచేసారన్నారు. శివశంకర్‌రెడ్డి తప్పుచేయలేదని మేము భావిస్తున్నామన్నారు. వివేకా హత్య కేసులో స్క్రీన్‌ప్లే ,డైరెక్షన్ మొత్తం చంద్రబాదు దేనన్నారు. సీబీఐ వెనుక కచ్చితంగా రాజకీయ ప్రమేయం ఉందన్నారు. బిజెపీలో తన కోవర్టుల దా ్వరా సీబీఐ విచారణను ప్రభావితం చేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు వైఎస్ రాజశేఖరరెడ్డిపై ఫ్యాక్షనిస్టు ముద్రవేసి కుట్రలు చేసారన్నారు. ఇప్పుడు వైఎస్ జగన్‌పై కుట్రలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు పకడ్బందీగా కథనం తయారు చేస్తారు.,

ఆ కథనాన్ని అనుకూల మీడియా ద్వారా ప్రజలకు వంటబట్టించాలని చూస్తారన్నారు. టీడీపీ నాయకులు పదే,పదే ఈ కథనాలనే ప్రచారం చేస్తారన్నారు. ఎన్ని చేసినా జగన్‌ను చంద్రబాబు ఏమీ చేయలేదన్నారు.

వివేకా హత్య కేసులో తమ ప్రభుత్వం ఆయన కుటుంబ సభ్యులు అడిగినట్లే విచారణకు అవకాశం కల్పించామన్నారు. సీబీఐని రాష్ట్రానికి రావొద్దని చంద్రబాబు అడ్డుకున్న విషయం గమనిం చాలన్నారు.

# వేసవి సీజన్‌లో ప్రత్యేక రైళ్ల గడువు పెంపు

## కొన్ని రైళ్లు ఏప్రిల్ - మరికొన్ని రైళ్ల గడువు జూన్ ఆఖరు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ రాష్ట్రాలకు దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న పలు ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కొన్నింటిని ఏప్రిల్ వరకు, మరికొన్నింటిని జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి రామనాథపురం ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 07695 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 01 నుంచి జూన్ 28 వరకు రామనాథపురం నుంచి సికింద్రాబాద్ ప్రతి శుక్రవారం బయల్దేరే నెంబర్ 07696 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 03 నుంచి జూన్ 30 వరకు, నాందేడ్ నుంచి ముంబై ఎల్‌టిటికు ప్రతి సోమవారంబయల్దేరే నెంబర్ 07426 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 6 నుంచి జూన్ 26 వరకు ముంబై ఎల్‌టిటి నుంచి నాందేడ్‌కు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 07427 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 07 నుంచి జూన్ 27 వరకు, నాందేడ్ నుంచి ముంబైకు ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 07428 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 07 నుంచి జూన్ 27 వరకు ముంబై నుంచి నాందేడ్‌కు ప్రతి గురువారం బయల్దేరే నెంబర్07429 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 02 నుంచి జూన్ 29 వరకు పొడిగించారు. అలాగే విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 08579 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 01 నుంచి ఏప్రిల్ 26 వరకు, సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నంకు ప్రతి గురువారం బయల్దేరే నెంబర్ 08580 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 02 నుంచి ఏప్రిల్ 27 వరకు, విశాఖపట్నం నుంచి మహబూబ్ నగర్‌కు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 08585 మార్చి 07 నుంచి ఏప్రిల్ 25 వరకు మహబూబ్ నగర్ నుంచి విశాఖపట్నంకు ప్రతి బుధవారం బయల్దేరే నెంబర్ 08586 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 08 నుంచి ఏప్రిల్ 26 వరకు, విశాఖపట్నం నుంచి తిరుపతికు ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్ 08583 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 06 నుంచి ఏప్రిల్ 24 వరకు, తిరుపతి నుంచి విశాఖపట్నంకు ప్రతి మంగళవారం బయల్దేరే నెంబర్ 08584 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 07 నుంచి ఏప్రిల్ 25 వరకు, భువనేశ్వర్ నుంచి తిరుపతికు ప్రతి శనివారం బయల్దేరే నెంబర్02809 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 04 నుంచి ఏప్రిల్ 29 వరకు, తిరుపతి నుంచి భువనేశ్వర్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 02810 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 05 నుంచి ఏప్రిల్ 30 వరకు విశాఖపట్నం నుంచి బెంగుళూరు కంటోన్‌మెంట్‌కు ప్రతి ఆదివారం బయల్దేరే నెంబర్ 08543 ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 05 నుంచి ఏప్రిల్ 30 వరకు, బెంగుళూరు కంటోన్‌మెంట్ నుంచి విశాఖపట్నంకు ప్రతి సోమవారం బయల్దేరే నెంబర్08544 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మార్చి 06 నుంచి మే 01 వరకు పొడిగించారు.

# నా సహకారం సదా ఆలయాభివృద్ధికే: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

## - నూతన కార్యాలయంలోకి ఆలయ ఛైర్మన్

## - స్వామి అమ్మవార్లను దర్శించుకున్న రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 24, ప్రభాతువార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో శుక్రవారం ఉదయం ఆలయ పాలక మండలి ఛైర్మన్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఏపి ఫైబర్ నెట్ ఛైర్మన్ డా.పి.గౌతమ్‌రెడ్డి, ఏపిఐఐసి ఛైర్మన్ బండి పుణ్యశీల, ఉమ మేయర్లు, బెల్లం దుర్గ, అవుతు శైలజ, కార్పొరేటర్లు, పాలక మండలి సభ్యులు కట్టా సత్తయ్య, కేసరి నాగమణి, బుద్దా రాంబాబు, చింతా సింహాచలం, చింకా శ్రీనివాసులు, ఆలయాధికారులుతదితరులు పాల్గొని ఆలయ రికార్డు ఫైల్స్‌లో ఆలయ పాలక మండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు సంతకం చేసిన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ, ఆలయాభివృద్ధి, భక్తుల వసతి, సౌకర్యాలకు మొదటి ప్రాదాన్యత ఇస్తానని, సమస్యలు మరియు సలహాలు ఏవైనా ఉంటే ముందుగా ఛైర్మన్‌ను గాని, ఆలయ ఈవోను గాని సంప్రదించి, తదనంతరం వార్తలు ప్రచురించవలసినదిగా కోరారు. తదుపరి ఇంద్రకీలాద్రి దిగువన బ్రాహ్మణవీధిలోని జమ్మిదొడ్డి కార్యాలయములో ఆలయ పాలక మండలి ఛైర్మన్, సభ్యులు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఏపి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణను మర్యాదపూర్వకముగా కలిశారు. ఆయన ఛైర్మన్, మరియు పాలక మండలి సభ్యులకు అభినందనలు తెలిపి ఆలయాభివృద్ధికి విశిష్ట కృషిలో నా పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. ఆ క్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులకు కేటాయించిన పర్యవేక్షణ విధులు తెలియచేయడమైనది. ఆలయ పాలక మండలిలో ఛైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులలో కేసరి నాగమణి'కి మెయిన్ టెంపుల్, దుర్గా ఘాట్ నుండి కనకదుర్గానగర్ మీదుగా షాపులు, టోల్‌ఫ్రీ ఆఫీసు నుండి లిఫ్ట్, కట్టా సతీష్'కి - వివిపి'లు రాక, పండుగలు, ఉత్సవాలు, ఊరేగింపులు, ఆలయ టికెట్ దర్శన కౌంటర్స్, ప్రసాదాల విక్రయ కౌంటర్స్, బుద్దా రాంబాబుకు భక్తుల ఫిర్యాదులు, సౌకర్యములు, ఇంజనీరింగు అభివృద్ధి పనులు, దేవిశెట్టి బాలకృష్ణకు దాతలు, కేశఖండనశాల, టోల్ రుసుము, పార్కింగ్ తదితరములు, చింతా సింహాచలం'కు 4వ అంతస్తులోని దేవస్థాన కార్యాలయ పనులు, ఆలయ భూములు, లీజులు వ్యవహారములు, బచ్చు మాధవి'కి చీరలు గోడౌన్ మరియు చీరలు రశీదు పొంను కౌంటర్, చీరల కాంట్రాక్ట్ టెండర్, సేల్స్ పర్యవేక్షణ, అనుమోలు ఉదయలక్ష్మి'కి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయ నుండి శ్రీ నటరాజ స్వామి ఆలయం అన్ని పూజలు, కొబ్బరికాయలు కొట్టు ప్రదేశము, నిడమానూరి కళ్యాణి'కి సాంస్కృతిక కార్యక్రమాలు, ఉచిత వైద్యం, హోమియో, సిసి టీవి, సెక్యూరిటీ విధులు, కనకదుర్గప్రభ పత్రిక, చింకా శ్రీనివాసు'కు ప్రసాదాల తయారీ, దాతలు, కొలుకులూరి రామసీత'కు ప్రొవిజన్ స్టోర్స్, ఇంజనీరింగ్ స్టోర్సు వగైరా, మారం వెంకటేశ్వరావుకు నిత్య అన్నదానము, పబ్లిక్ రిలేషన్స్, అల్లూరి కృష్ణవేణి'కి యాత్రికుల వసతి సౌకర్యములు, శానిటేషన్, తొత్తడి వేదకుమారి'కి ఉచిత వైద్యశాల,ఆలయ వేదపాఠశాల, గోశాల, శానిటేషన్ పర్యవేక్షణ విధులు కేటాయించడమైనదని ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు తెలియచేశారు. శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు : ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి రాగా, వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

# ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ విద్యార్థి బలవన్మరణంపై ఇద్దరు అరెస్ట్

**కావలి(నెల్లూరు), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి తేలపూల ప్రదీప్ బలవన్మరణానికి కారకులైన ఇద్దరు వ్యక్తుల్ని అరెస్ట్ చేసినట్లు కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. కావలి డిఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ మాట్లాడారు. ఇటీవల కావలి రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకున్న ప్రదీప్ తల్లిదండ్రులు వైద్యశాలకు తరలిరావడం తన బిడ్డ మృతికి కారకులైన వారిని అరెస్ట్ చేసేదాకా శవాన్ని కళాశాల ముందు పెడతామని గగ్గోలు పెట్టి తీవ్ర సంచలనం సృష్టించిన ఈ సంఘటనలో వివరాలు వెల్లడించారు. ప్రదీప్ బలవన్మరణానికి కారకులైన బోగోలు మండలం కడనూతల గ్రామానికి చెందిన శెట్టిపల్లి సన్ని, ఇదే మండలం బేతనీయపేటకు చెందిన ప్రేమల దిలీప్‌లను అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ తెలిపారు. బోగోలు మండలం పాతబిట్రగుంట గ్రామానికి చెందిన కొర్సిపాటి ప్రసన్నకుమార్‌రెడ్డి పరారులో వున్నట్లు తెలిపారు. ఇతనిని ఎ1 ముద్దాయిగా గుర్తించామన్నారు. పాత బిట్రగుంట గ్రామానికి చెందిన ఈ ముగ్గురు వ్యక్తులు మంచి స్నేహితులు అని తెలిపారు. పరారులో వున్న ప్రసన్నకుమార్‌రెడ్డిపై బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్‌గా వుందని తెలిపారు. ప్రసన్నకుమార్‌రెడ్డి, సన్నిలు ఇద్దరు ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల పక్కన వున్న పాత హాస్టల్స్ గ్రౌండ్‌లో మద్యం సేవిస్తూ వుంటారన్నారు. అప్పుడప్పుడు గ్రామానికి దగ్గర హైవే అండర్‌పాస్ వద్ద పానీపూరి బండి దగ్గర వుంటారన్నారు. ఈ సమయంలో ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పానీ పూరి బండి దగ్గరకు వస్తూపోతుంటారన్నారు. ఈ నేపథ్యంలో కళాశాలలో చదువుతున్న దేశిరెడ్డి నరసింహారెడ్డి అలియాస్ సైదా, తొట్టెంపూడి వాసు వీరికి పరిచయమయ్యారన్నారు. రెండు నెలల క్రితం నరసింహారెడ్డి, వాసులు వాళ్ళ కళాశాలలో చదువుతున్న జూనియర్స్ నవీన్, ఓబుల్‌రెడ్డి, లక్ష్మినరసింహారెడ్డి, మృతుడు ప్రదీప్‌లను వారికి పరిచయం చేశారన్నారు. అప్పటి నుండి వీరందరిని భయపెట్టి దౌర్జన్యం చేస్తూ వారి దగ్గర డబ్బులు వసూలు చేసి మందు, బిర్యానీ తెప్పించుకొని ఆర్ఎస్ఆర్ హాస్టల్ గ్రౌండ్‌లో తాగుతుండేవారన్నారు. ఈ నెల 12వ తేది పానీపూరి బండి దగ్గర ఈ జూనియర్ విద్యార్థుల్ని బెదిరించి డబ్బులు అడగడం వారు లేవని చెప్పడం జరిగిందన్నారు. దీంతో రెచ్చిపోయిన ముద్దాయిలు దాడికి పాల్పడటం జూనియర్స్ అక్కడి నుంచి హాస్టల్స్‌కు వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఈ నెల 14వ తేది మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ప్రసన్నకుమార్‌రెడ్డి,



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

సన్నిలు ఆర్ఎస్ఆర్ కళాశాల పక్కనే వున్న పాత హాస్టల్‌కు నరసింహారెడ్డిని పిలిపించి కర్రతో దాడి చేసి బెదిరించారన్నారు. మందుకు డబ్బులు ఇవ్వమని బెదిరించడం, లేవని ఆ విద్యార్థి చెప్పడం జరిగిందన్నారు. అయితే మీ ఫ్రెండ్స్‌కు ఫోన్ చేసి ఫోన్‌పే ద్వారా డబ్బులు వేయించమని దాడి చేసి బెదిరించారన్నారు. భయభ్రాంతులకు గురి చేశారన్నారు. దీంతో లక్ష్మినరసారెడ్డి,నవీన్, మృతుడు ప్రదీప్ వారందరూ అక్కడికి రావడం జరిగిందన్నారు. వారిని కూడా డబ్బులు అడిగారన్నారు. ఈ జూనియర్లను 200 మీటర్లపై వున్న గ్రౌండ్ చుట్టూ పరిగెత్తించి గుంజీలు పెట్టించారన్నారు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించి బీర్ బాటిల్ పగులగొట్టి భయకంపితులు చేశారన్నారు. ఈ ముద్దాయిల టార్చర్ భరించలేక ప్రదీప్ ఈ నెల 18వ తేది కావలి రైల్వే ట్రాక్ మీద చనిపోయా డన్నారు. ఈ సంఘటనలో ఈ ముద్దాయి ఇద్దరిని విచారించగా ఈ వివరాలు వెల్లడించారన్నారు. ముద్దాయిల్ని తన పర్యవేక్షణలో రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్, బిట్రగుంట ఎస్ఐ, పోలీస్ ముద్దాయిలను అరెస్ట్ చేశారన్నారు.

# రూ.14 కోట్లతో జగ్గయ్యపేట - చిల్లకల్లు ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధి క్రమంలో భాగంగా రూ.14 కోట్ల నిధులతో చేపట్టిన ఐదు కిలోమీటర్ల జగ్గయ్యపేట–చిల్లకల్లు రోడ్డును విశాలమైన ఫోర్‌లైన్ రహదారిగా నిర్మాణం జరుగుతోందని, మరో నెలలో రోడ్డు పనులు పూర్తి అవుతాయని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. శుక్రవారం వైఎస్ఆర్‌సిపి నాయకులతో కలిసి ఆయన రోడ్డు పనులు పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పారిశ్రామిక వాడగా రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో జగ్గయ్యపేట పట్టణవాసుల సౌకర్యార్థం ఇరుకుగావున్న రహదారిని ఫోర్‌లైన్‌గా నిర్మిస్తున్నామని తద్వారా ఈమార్గంలో గతంలోలా ప్రమాదాలు జరిగే అవకాశాలు తగ్గుతాయని, అలాగే సుందరీకరణలో భాగంగా రోడ్డు మధ్యలోవున్న డివైడర్లపై జగ్గయ్యపేట నుండి చిల్లకల్లు వరకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వీధి దీపాలు ఏర్పాటుచేయటం జరుగుతుందని వివరించారు. రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలకు భారీ గేట్లు, గ్యాలరీలు, బందోబస్తు సామినేని వెంకట మల్లిఖార్జున ప్రసాదు మెమోరియల్ చేపట్టిన రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలకు భారీ గేట్లు, గ్యాలరీలు, బందోబస్తు ఏర్పాట్లలో వైఎస్ఆర్‌సిపి నాయకులు, ప్రభుత్వ అధికారులు నిమగ్న మయ్యారు. జగ్గయ్యపేట ఎస్‌జిఎల్ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 27వ తేదీన ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి టి వనిత చేతుల మీదుగా ప్రారంభించే ఈపోటీల్లో 13 జిల్లాల నుండి 13 జట్లు తలబడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సందర్శకులు పెద్దసంఖ్యలో విచ్చేయనుండగా వారి కోసం ప్రత్యేక గ్యాలరీ, గేట్లు ఏర్పాటుచేశారు. సిఐ అడపా నాగమురళి ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ బి వెంకటరామారావు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన మేరిగ మురళీధర్

**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి24, ప్రభాతవార్త** నెల్లూరు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవమైయ్యే సూచనలు కనపడుతున్నాయి. శుక్రవారం నామినేషన్ల పరిశీలన జరిగిన అనంతరం ఆ పార్టీ అభ్యర్థి మేరుగ మురళీధర్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు. శుక్రవారం జిల్లా కేంద్రమైననెల్లూరు కలెక్టరేట్‌లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కూర్మనాథ్ నిర్విహించిన నామినేషన్ల పరిశీలన కార్యక్రమానికి తిరుపతి ఎంపి గురుమూర్తితో కలిసి ఆయన పాల్గొన్నారు. పరిశీలన ప్రక్రియ అనంతరం కేవలం మేరుగ మురళీధర్ నామినేషన్ పత్రాలు ఒక్కటే ఉంది. అన్నీ విధాలా సరిగా ఉండటంతో సోమవారం జరిగే నామినేషన్ పత్రాలఉపసంహరణ కార్యక్రమం అనంతరం అధికారకంగా ఎమ్మెల్సీగా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. అదేరోజు ధృవీకరణ పత్రాన్ని కూడా అందజేస్తారు. నెల్లూరులో మురళీధర్ పాత్రికేయులతో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఇప్పటివరకూ ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా 18ఎమ్మెల్సీ స్థానాలకు గాను 14స్థానాలను బడుగు, బలహీన వర్గాల వారికి కేటాయించిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నవయుగ అంబేద్కర్ అని కొనియాడారు.

ఈ సమావేశంలో సూళ్లూరుపేట మున్సిపల్ చైర్‌పర్సన్ దబ్బుల శ్రీమంత్‌రెడ్డి, చిట్టిమూరు వైయస్సార్ కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, నల్లపురెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, పేటరాజు రామిరెడ్డి, గొట్టికాటి రవీంధర్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, బొక్కిసం రమేష్, న్యాయవాది తెనాలి శ్రీనివాసులు, పాండురంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# చంద్రబాబుకు రాజధానిపై ప్రేమ కాదు రియల్‌ఎస్టేట్ కోసమే

## రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అమరావతి రాజధానిపై ప్రేమ రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే అని అల్లూరి జిల్లా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆరోపించారు. శుక్రవారం రాజవొమ్మంగి మండలం దూసరపాము, అమీనాబాద్ గ్రామాల్లో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ అధ్యక్షతన మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. మండలంలో గల 16 సచివాలయాల పరిధిలో నూతనంగా వైసిపి పార్టీ ఎంపిక చేసి సచివాలయాల కన్వీనర్లు, గృహసారధులు 613 మందితో సమీక్షా సమావేశం జరిగింది. దూసరపాములో పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ ఈప్రభుత్వ పాలనను ప్రజలు బ్రహ్మరథం పట్టడం చూసి ఓర్వలేక చంద్రబాబును




ముఖ్యమంత్రిని చేయాలనే ఆతృతతో కొన్ని పచ్చ మీడియా ప్రభుత్వంపై విషప్రచారం చేయడాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ధనలక్ష్మి అన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ స్థానాల కేటాయింపులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు సమన్యాయంతో ఎంపిక చేయడంపై తట్టుకోలేక అల్లర్లను సృష్టించి రాద్ధాంతం చేస్తున్నారన్నారు. రాబోయే కాలంలో ప్రతిపక్ష హోదా కూడా దక్కలేనిస్థితిలో టిడిపి పార్టీ ఉందని ఆరోపించారు. అనంతరం మండల సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు మండల కన్వీనర్‌గా సర్పంచ్ కొంగర మురళీకృష్ణను మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ ప్రకటించారు. గృహసారధులే ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులని ఎమ్మెల్యే అన్నారు. ఓపత్రిక ప్రతులను ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులు దగ్ధం చేసారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, దాట్ల వెంకటేష్‌రాజు, వైస్‌యంపిపిలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, సర్పంచులు మిరియాల గణి లక్ష్మి, సవిరాల చంద్రుడు, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, బూసరి సత్యనారాయణ, దాసరి నాగేశ్వరరావు, కించు వెంకట లక్ష్మి, చీడి శివ, తొంటా ఆదిరాజు, ఆగూరి సుబ్బలక్ష్మి, కె.కాంతం, యంపిటిసిలు కనిగిరి గంగా దుర్గ, సుంద్రులోవలక్ష్మి, కానెంఅచ్చియ్యమ్మ, మండలఇన్‌చార్జిమద్దాల వీర్రాజుపార్టీశ్రేణులు పాల్గొన్నారు.

# గుత్తి - ధర్మవరం మధ్య పూర్తయిన రైల్వేట్రాక్ డబ్లింగ్, విద్యుదీకరణ

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కీలక రైల్వే లింక్‌గా ఉన్న గుత్తి–ధర్మవరం మధ్య 90కిలో మీటర్లు ట్రాక్ డబ్లింగ్, విద్యుదీకరణ పనులు ముగిసాయి. దీంతో దక్షిణ మధ్య రైల్వే దీనిని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఈ ప్రాజెక్టును రూ.636.38కోట్లుతో చేపట్టారు. గతంలో 79కిమీలు పూర్తి చేసారు. మిగిలిన చిగిచెర్ల- ధర్మవరం మధ్య 11 కిమీలు భాగం పూర్తయ్యింది. ఈ మార్గ మంతా మొత్తం పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చినట్లు దక్షణి మధ్య రైల్వే విజయవాడలో విడుదల చేసిన ప్రకటనలో వివరించింది. దీని వల్ల ఈ ట్రాక్‌లో రైళ్ళ సగటు వేగం పెరుగుతుంది. ప్రయాణికుల సరుకు రవాణా రైళ్ళను పెంచేందుకు దోహదపడనున్నట్లు పేర్కొంది.

# పోలీసులను పక్కన పెట్టి రండి, మీరో మేమో తేల్చుకుందాం : చంద్రబాబు సవాల్

## వైఎస్సార్సీ అరాచకాలను సహించేదిలేదని హెచ్చరిక

## అధికార పార్టీ ఆగడాలకు అండగా ఉంటున్న పోలీసులు జైలుకే

**గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నాయకులు పోలీసుల అండతో టిడిపి నాయకులు, కార్యకర్తలపై అనునిత్యం దాడులు చేస్తున్నారని రోజూ ఈ దొంగాటలు వద్దని పోలీసులను పక్కన పెట్టి వస్తే మీరో మేమో తేల్చుకుందామని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సవాల్ విసిరారు. పోలీసుల అండతో వైసిపి మూకలు రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నాయని వీటిని అందరూ ఖండించాలని కోరిన ఆయన పులివెందుల సంస్కృతి రాష్ట్రం అంతా వస్తుందని దీనిని ఆదిలోనే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. గన్నవరంలో ఎమ్మెల్యే వంశీమోహన్ అనుచరుల దాడిలో ధ్వంసం అయిన టిడిపి కార్యాలయాన్ని శుక్రవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్నవరంలో టిడిపి నాయకులపై దాడులు చేసేందుకు వంశీ అనుచరులు సన్నద్ధం అవుతున్నారని తెలిసినా పోలీసులు తగు చర్యలు తీసుకోకపోగా దాడులు చేస్తున్నవారికి అండగా ఉన్నారని ఆరోపించారు. దాడులు జరిగింది టిడిపి కార్యాలయం, టిడిపి నాయకులపైనా అయితే పోలీసులు కేసులు పెట్టి అరెస్ట్ చేసిందికూడా తమ పార్టీవారినేని, ఈదేమీ చోద్యం అంటూ విస్మయం వ్యక్తం చేసారు. ఎఫ్ఐఆర్‌లో గన్నవరం సిఐ కనకారావు క్రిస్టియన్ అని పేర్కొన్న పోలీసులు టిడిపి నాయకులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు ఏవిధంగా నమోదు చేసారని ప్రశ్నించారు. ఈవిధంగా తప్పుడు కేసులు నమోదు చేసిన పోలీసుల చర్యలను వారి కుటుంబసభ్యులు సైతం హర్షించరని అన్నారు. ఎయిర్‌పోర్ట్ పక్కనే ఉన్న గన్నవరం హైసెక్యూరిటీజోన్‌లో ఉందని అటువంటి చోట్ల ఈవిధంగా అలజడులు సృష్టిస్తుంటే పోలీసులు అడ్డుకోకపోగా వారికే సపోర్ట్ చేయటం దారుణమన్నారు. జగన్‌ను నమి మ్మ తప్పుచేసిన అధికారులు జైలుకు పోక తప్పదని హెచ్చరించారు. ఆన్‌డ్యూటీలో ఉన్న న్యాయవాదులపై కేసులు పెట్టకూడదని కోర్టు తీర్పు ఉన్నప్పటికీ తమ న్యాయవాదిని అరెస్ట్ చేసారని ఇదెక్కడి దారుణమని నిలదీసారు. మొన్న తాను గన్నవరం వస్తుంటే అడ్డుకున్నారని గన్నవరం ఏమైనా పాకిస్తాన్‌లో ఉందా అని ప్రశ్నించారు. గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బిసి వర్గానికి చెందిన బచ్చుల అర్జునుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉంటే పార్టీ కార్యాయంపై ఈవిధంగా దాడులు చేస్తారా అని మండి పడ్డారు. పుచ్చలపల్లి సుందరయ్య వంటి మహానుభావులు ఎమ్మెల్యేగా పనిచేసిన ఈ గన్నవరం నియోజక వర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లేకుంటే గన్నవరం మరో పులివెందులగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రశాంతంగా ఉండే గన్నవరంలో రౌడీయిజం చేస్తున్నారని ఆరోపించారు. ప్రణాలిక ప్రకారం గన్నవరంలో దాడులు జరిగాయని



టిడిపి కార్యాలయం ఆవరణలో అల్లరిమూకలు తగులబెట్టిన కారును పరిశీలిస్తున్న చంద్రబాబు

ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేసారు. టిడిపి కార్యాలయంపై దాడి చేసి కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసం చేయటంతోపాటు, రెండు ద్విచక్రవాహనాలు, 5కార్లు ద్వంసం చేసారని తెలిపారు. వైసిపి వాళ్ళ బెదిరింపులకు పారిపోయే పార్టీ టిడిపి కాదని ప్రణాలకు తెగించి పోరాడే నాయకులు, కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశంపార్టీ అన్నారు. అబ్బాయి కిల్ల్ బాబాయి అని ఆనేరాన్ని టిడిపిపై నెట్టాలని చూసారని విమర్శించారు. రాష్ట్రంలో అరాచకపాలకు చరమగీతం పాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు టిడిపి రక్షణగా ఉందని టిడిపి లేకుంటే ప్రజలకు దిక్కెవరన్నారు. రాష్ట్రంలో సైకోపాలనను తుదముట్టించేందుకు రాష్ట్రప్రజలు టిడిపి మద్దతునివ్వాలని ఆయన కోరారు. వైసిపి ఆగడాలకు ప్రజలు ఎవ్వరూ భయపడవద్దని, తమపార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తాను అధికారంలో ఉండగా రాజశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డిలు పాదయాత్రలు చేస్తే తమ ప్రభుత్వం ఏమాత్రం ఆటంకం కలిగించకుండా, పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన సంగతిని గుర్తు చేసారు. వైసిపి అరాచకాలకు అండగా ఉంటున్న అధికారులు, పోలీసులు తగు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తాము ఓట్లువేసి గెలిపించిన ఎమ్మెల్యే ఓట్లు వేసినవారినే కొట్టిస్తున్నారని టిడిపి కార్యకర్తలు చంద్రబాబుకు తెలపగా కొన్ని పొరపాట్లు జరిగాయని వాటిని సరిదిద్దుకుందామన్నారు.

రాష్ట్రకార్యదర్శి దొంతు చిన్న ఇంటికి వెళ్ళి చిన్న కుటుంబసభ్యులకు చంద్రబాబు ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రులు దేవినేని ఉమ, కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, రావి వెంకటేశ్వరావు, మాజీ యంపి కొనకళ్ళ నారాయణ, నాయకులు పంచుమర్తి అనురాధ, ఆళ్ళ గోపాలకృష్ణ, వేముపల్లి శ్రీనివాసరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం చంద్రబాబు రోడ్డుమార్గాన ఏలూరుజిల్లాకు తరలి వెళ్ళారు.

## విద్యార్థినిపై హత్యాయత్నం కేసులో సైకో ఖాదర్‌బాషా అరెస్ట్

**కావలి(నెల్లూరు), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి వెంగళరావునగర్‌కు చెందిన 8 సంవత్సరాల వయసు కల్గిన 2వ తరగతి చదువుతున్న విద్యార్థిని చోడ హవ్యశ్రీప్రియపై సైకోగా మారిన 27 సంవత్సరాలు వయసు వున్న షేక్ ఖాదర్‌బాషా గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ సంఘటనలోని ముద్దాయి ఖాదర్‌బాషాను అరెస్ట్ చేసి శుక్రవారం కావలి డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ వెంకట రమణ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కావలి పట్టణ తుఫాన్‌నగర్ గోడౌన్ రోడ్డుకు చెందిన షేక్ ఖాదర్‌బాషా అల్లరిచిల్లరగా తిరుగుతూ పాఠశాల పిల్లలను ఏడిపిస్తూ వుంటాడన్నారు. అతనిని మందలించడం జరిగిందన్నారు. ఈ నెల 23వ తేది సాయంత్రం శ్రీ పొట్టి శ్రీరాములు ప్రైమరీ పాఠశాల నుండి వస్తున్న ఈ విద్యార్థినిని హత్య చేయాలన్న ఉద్దేశంతో బ్లేడ్‌తో గొంతు కోయడం, విద్యార్థిని తండ్రి చోడ శివకృష్ణ చూసి కేకలు వేయడం పక్కింటి వారి రావడం ముద్దాయి పరారు కావడం అన్ని క్షణాల్లో జరిగిపోయాయన్నారు. ఈ దాడిలో గాయపడ్డ విద్యార్థినిని వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేర్పించి టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో చేర్పించారన్నారు. ఫిర్యాదును పురస్కరించుకొని పోలీసుల్ని రంగంలోకి దింపామన్నారు. తన ఆదేశాల మేరకు కావలి టు టౌన్ ఇన్‌చార్జ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, టు టౌన్ ఎస్ఐ మాల్యాద్రి, సిబ్బంది ముద్దాయి కోసం గాలింపు చేపట్టడం జరిగిందన్నారు. ఈ రోజు బుడమగుంట రైల్వే గేటు సమీపంలో వలపన్ని పట్టుకోవడం జరిగిందన్నారు. విచారణలో చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడన్నారు. నిందితుడు షేక్ ఖాదర్‌బాషా గత 8 సంవత్సరాల నుంచి గంజాయికి అలవాటు పడి మానసిక ఆరోగ్య సమస్యలతో సైకోగా మారాడన్నారు. ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో కావలి టు టౌన్ ఇన్‌చార్జ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, రూరల్ సిఐ రాజేష్, టు టౌన్ ఎస్ఐ మాల్యాద్రిలు పాల్గొన్నారు.

## రాజకీయాల్లోకి జూనియర్ ఎన్టీఆర్‌కు వందశాతం ఆహ్వానం!



**తిరుపతి,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ఈ రాష్ట్రంలో మార్పు ఆశిస్తున్నవారు, రాష్ట్రం అగ్రస్థానంలోకి వెళ్ళాలని ,ఆంధ్రులు గర్వపడేలా ఉండాలని ఆశిస్తారో వాళ్ళంతా రాజకీయాల్లోకి రావాలి అని వందశాతం ఆకాంక్షిస్తున్నట్లు టిడిపి యువనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తానంటే నూరుశాతం ఆహ్వానిస్తున్నానన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం సాయంత్రం విడిది కేంద్రంలో హలోలోకేష్ పేరుతో యువతీయువకులు విద్యార్థినీవిద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు లోకేష్ ఉత్సాహంతో ,హుంధాగా సమాధానమిచ్చారు. ఈ రాష్ట్రంలో యువత భవిత కోసమే యువగళం పాదయాత్ర అన్నారు. రాష్ట్రాన్ని తిరిగి నంబర్ 1గా మార్చే వరకు విశ్రమించనన్నారు. నాలుగేళ్ళలో రాష్ట్రం అరాచకపాలనతో సర్వనాశనమైందని, పేదరికంలేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే టిడిపి లక్ష్యమన్నారు. తిరుపతి నగరంతోబాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున యువత తరలివచ్చారు. యువతీయువకుల కేరింతలతో సమావేశ ప్రాంగణం మారుమోగింది. ఒక యువకుడిగా సమాజంలో మార్పుకోసం ప్రయత్నిస్తున్నానన్నారు. రాష్ట్రంలో ప్రతి యువకుడికి ఉద్యోగం ఇచ్చి జగన్‌కు రిటర్న్‌గిఫ్ట ఇస్తానని లోకేష్ ప్రతినబూనారు. ఇప్పటివరకు 350 కిలోమీటర్లు ప్రజల కోసం నడిచానని, ప్రజల ఆశీర్వాదంతో 4వేల కిలోమీటర్లు విజయవంతంగా నడుస్తానని అన్నారు.

## అమరావతి ప్రాంతంలో భూమిలేని గ్రామ వాలంటీర్ల కుటుంబాలకు నెలవారి పెన్షన్

### పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి




**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ప్రాంతంలో భూమిలేని నిరుపేదగ్రామ వాలంటీర్ల కుటుంబాలకు ఏపీ ప్రభుత్వ శుభవార్త తెలిపింది. ఈ పరిధిలోని భూమిలేని 200 మంది గ్రామ వాలంటీర్లుకు మార్చి 1వ తేది నుంచి వారి గౌరవ వేతనం కాక, కుటుంబ పెన్షను అందిస్తారు. వైఎస్సార్ పెన్షన్ కానుక మాదిరిగానే వీరికి ఈ పెన్షన్ నెల, నెల అందుతుంది. రాష్ట్ర పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి ఈ విషయాన్ని ప్రకటన పూర్వకంగా తెలిపారు. ఇటీవల అమరావతి గ్రామాల్లో తాను పర్యటిస్తున్న సమయంలో భూమిలేని నిరుపేద కుటుంబాలకు చెందిన వాలంటర్లు పించను విషయాన్ని తన దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు తెలిపారు. ఈ సమస్యను విన్న తరువాత వారికి ప్రభుత్వపరంగా అండగా నిలుద్దామని ముఖ్యమంత్రి చెప్పారని వివరించారు. తక్షణ స్పందనగా నిరుపేద వాలంటీర్లు కుటుంబాలకు నెలవారి పెన్షన్ ఇవ్వాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారని తెలిపారు. ఆయన ఆదేశాలకనుగుణంగా కార్యచరణ చేపట్టినట్లు తెలిపారు. మార్చి1వ తేది నుంచి 200మంది అమరావతి ప్రాంత నిరుపేద వాలంటీర్లు కుటుంబాలకు పెన్షన్ అందుతుందని శ్రీలక్ష్మి వెల్లడిచారు.

## ధాన్యం రైతులకు రూ.1,611 కోట్లు విడుదల

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతుల ఎటువంటి సమస్యలు ఎదురైనా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఎండీ జీ.వీరపాండియన్ తెలిపారు. ధాన్యం రైతులకు బకాయిల కింద నిన్న రూ.1,611.27 కోట్లు విడుదల చేసామని తెలిపారు. నేడు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్రంలో ఇప్పటి వరకు మొత్తం 6,731.40 కోట్లు విలువైన 32.96లక్షల ధాన్యాన్ని సేకరించినట్లు తెలిపారు. అందుకుగాను తాజాగా విడుదల చేసిన మొత్తాలతో కలిపి రూ.6,483.97 కోట్లును చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి బకాయిల చెల్లింపులో ఆలస్యం జరుగడం లేదన్నారు. రైతులకు నిర్దిష్ట వ్యవధిలోనే వారు విక్రయించిన ధాన్యానికి నిధులు చెల్లిస్తున్నట్లు తెలిపార. గోనే సంచులు, హమాలీ, రవాణా చార్జీల కింద మొత్తం రూ.91.26 కోట్లు చెల్లించాల్సి వచ్చిందన్నారు. వీటిలో రూ.79.68 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసామని తెలిపారు.

## అద్దంకి-నార్కెట్‌పల్లి ప్రధాన రహదారికి“ కాసు బ్రహ్మానందరెడ్డి ఎక్స్‌ప్రెస్‌వే” నామకరణం చేయడం హర్షించతగ్గ విషయం. కాసు మహేష్‌రెడ్డి

**దాచేపల్లి, పిబ్రవరి 24, ప్రభాతవార్త:** ముఖ్యమత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈ ప్రభుత్వం గౌరవ మాజీ ముఖ్యమత్రి వర్యులు కాసు బ్రహ్మానందరెడ్డి ఎక్స్‌ప్రెస్‌వేగా నామకరణం చేయడం యవత్ పల్నాడు హర్షించతగ్గ విషయంమని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఈ ప్రాంత ప్రేమ, దయ, అభిమానం వల్ల అంచలంచలుగా ఎదిగి ఆరోజు వున్న ఉమ్మడి రా ష్ట్రంలో ఆర్ధిక మత్రిగా, ముఖ్యమ ంత్రిగా, కేంద్ర హోంశాఖమాంత్రిగా,



రాజ్యసభాసభ్యునిగా ఇలా అనేక పదవులు చేయగలిగి పెద్ద ప్రాజెక్టులైన నాగర్జునసాగర్, పోచంపల్లికి నిధులు తీసుకొచ్చి ప్రాజెక్టులను విజయవంతంగా నిర్మించారని, హైదరాబాదులో భారీ పరి శ్రమలైన బిహెచ్ఇయిల్, ఐడిబియల్ రావడం ప్రారంభించింది కాసు బ్రహ్మానందరెడ్డిగారని అన్నారు. పల్నాడుకు ఉత్తరాన ఆధునిక దేవాలయమైన నాగార్జునసాగర్, దక్షణన మనకు మోడికల్ కాలేజీ రాబోతుంది. మెడికల్ కాలేజీకి కూడా ఆరోజు మంజూరు అయిన వెంటనే డా. వైయస్ఆర్ మెడికల్ కాలేజీ నామకరణం చేసారని అక్టోబర్ నవంబర్ కల్లా 200 పడకల మెడికల హస్పటల్ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. దాదాపు 90కులాలకు బిసి రిజర్వేషన్ కమీషన్ వేసి జివే ఇస్తే హైకోర్టులో చుక్కెదురైతే సుప్రింకోర్టుకు వెళ్ళి పోరాడి ఆంధ్ర రాష్ట్రాంలో 90కులాలకు బిసి జివో నిలబెట్టిన ఘనత కాసు బ్రహ్మానందరెడ్డి అని ఆయన పేరును ఎక్స్‌ప్రెస్ వేగా నమకరణం చేసినందుకు ముఖ్యమ ం త్రి జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పట్టణంలోని 3వ సచివాలయ పరిధిలోని 9వ వార్డులోని అంబటి అంజి ఇంటి వద్ద నుండి గడప గడపకు కార్యాక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను తెసుసుకొని పరిస్కరిస్తానని భరోసా ఇచ్చిరు. ఈ కార్యాక్రమంలో దాచేపల్లి నగర పంచాయితీ ఛైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మసాంబయ్య, ఎంపిపి కటకం జయశ్రీ, వైస్ ఛైర్మన్ ఖాదర్‌బాషా, జెడ్పీటిసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోటా కృష్ణ, టౌన్ అధ్యక్షులు టామాటా సుభానీ, తదితర పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ప్రపంచ దేశాలకు భారత్ ఆదర్శం: విసి ఆచార్య రాజశేఖర్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం , ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** ఆర్ధిక వ్యవస్థ పటిష్టంగా ఉన్న దేశాల్లో భారతదేశం కీలకపాత్ర వహిస్తుందని వైస్ చాన్సలర్ ఆచార్య పి.రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలోశుక్రవారం ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇండియా ఆన్ మార్కెట్ అనే అంశంపై రెండురోజుల జాతీయ సదస్సుప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవత్వానికి మూలధనానికి మద్య ఉన్న సంబంధాన్ని గుర్తిస్తే మంచి అభివృద్ధికి బాటలు వేయవచ్చన్నారు. భారతదేశంలో అపారమైన మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని సరైన మార్గంలో వినియోగిస్తే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. నేడు భారతదేశంలో యువత కష్టపడితే భారత దేశం ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని ఎంతో సమర్ధవంతమైన మెరుగైన విద్యా ప్రమాణాలతో కూడిన యువత మనకి ఉందని పేర్కొన్నారు. మనదేశంలో అధిక జనాభా ఉన్నప్పటికీ అమెరికా, కెనడా, జర్మనీలాంటి దేశాలు ఈ సూత్రాన్నే పాటిస్తున్నాయని ప్రపంచంలోని మరెన్నో దేశాల కంటే ఎక్కువ మానవ వనరులు మనకు ఉన్నాయని మానవత్వపు విలువలతో విద్యాప్రమాణాలతో విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి సదస్సు డైరెక్టర్ ఆచార్య రామినేని శివరామ్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. విశిష్ట అతిధులుగా బెంగళూరు విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్య మణి నారాయణప్పన్, భువనేశ్వర్ కు చెందిన ఆచార్య లోకనాథ్, ఆచార్య సుధావెప్ప, విక్రమ సింహపురి విద్యాలయానికి చెందిన ఆచార్య జవహర్ విశిష్ట అతిధులుగా ఆచార్య భట్టు నాగరాజు, డాక్టర్ కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్న పారిశుధ్ధ్య పరిస్ధితులపై కమీషనర్ ఆగ్రహం

### -శానిటేషన్ కార్యదర్శి సస్పెన్షన్‌కు కమీషనర్ ఆదేశం

**గుంటూరు నగరపాలకసంస్థ, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** నగరంలో పారిశుధ్ధ్య పనులు పక్కాగా జరగాలని, వార్డు సచివాలయాల వారీగా శానిటేషన్ కార్యదర్శులే పారిశుద్య నిర్వహణకు పూర్తి భాద్యత వహించాలని పనుల నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండే శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సెక్రటరీపై కఠిన చ ర్యలు తప్పవని కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టంచేశారు. శుక్రవారం కమీషనర్ నగరంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్య నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న శానిటేషన్ కార్యదర్శుల్లో ఒకర్ని విధుల నుండి సస్పెర్ చేయాలని మరొకరికి చార్జ్ మెమోస్ ఇవ్వాలని ఆదేశించారు. మణిపురం వంతెన వద్ద అపరిశుభ్రంగా ఉండడంపై రాజాగారితోట పరిధిలో పారిశుద్యం సక్రమంగా లేకపోవడం 38వార్డు సచివాలయం శానిటేషన్ కార్యదర్శి నాగరాజుని విధుల నుండి



సస్పెండ్ చేయాలని, 32సచివాలయ శానిటేషన్ కార్యదర్శి కోటయ్య నాయక్‌కి చార్జి మెమోస్ ఇవ్వాలని క్రిష్ణమహల్‌రోడ్డులో కమర్షియల్ సంస్థల వారు వ్యర్ధాలు రోడ్డుమీద వేయడం. ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం పై టాస్క్‌ఫోర్స్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేసి, సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఎంహెచ్ఓ ని ఆదేశించారు. మెయిన్ రోడ్లను ఉదయం 7గంటల్లోపే శుభ్రం చేయించాలని స్వీపింగ్ మెషిన్లు ద్వారా డివైడర్ పక్కన్ల శుభ్రం చేయించాలన్నారు. శానిటరీ సూపర్‌వైజర్లు ప్రతిరోజు మరింత మెరుగ్గా పర్యవేక్షణ చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై చర్యలకు సిపార్సు చేయాలన్నారు. పర్యటనలో ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్, ఎస్ఎస్‌లు ఆయూబ్‌ఖాన్, రాంబాబు, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణులకు చట్టసభల్లో స్ధానం కల్పించాలి

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** స్వాతంత్ర్యం సిద్దించి ఏడున్నర దశాబ్ధాలు గడిచినప్పటికీ చట్టసభల్లో ప్రాతినిద్యం లభించలేదని రాజకీయ వివక్షతకు గురైన నాయీబ్రాహ్మణ వృత్తిదారులకు చట్టసభలో పాత్రినిద్యం కల్పించాలని ఏపి నాయీబ్రాహ్మణ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా నాయీబ్రాహ్మణ వృత్తిదారులు ఓటువేసే యంత్రాలుగానే ఆయాపార్టీలు వాడుకుంటున్నారే తప్ప చట్టసభలో నాయీబ్రాహ్మణులకు సముచితస్థానం కల్పించలేదని ఇప్పటకైనా ప్రభుత్వాలు స్పందించి జనాభా నిష్పత్తి ప్రకారం నాయీబ్రాహ్మణులకు సముచిత స్ధానం కల్పించాలని నేడొక ప్రకటన ద్వారా నరసింహారావు కోరారు. తితిదే బోర్డు మెంబర్‌గా నాయీబ్రాహ్మణులకు స్థానం కల్పించాలని ప్రభుత్వం చేసిన జీవోను అమలుపరుస్తూ తితిదే బోర్డుమెంబర్‌గా నాయీ బ్రాహ్మణులను తీసుకోవాలని కోరారు. నాయీబ్రాహ్మణ డై బార్బర్‌షాప్ ఉన్న ప్రతి ఒక్కరికి 150యూనిట్స్ విద్యుత్ రాయతీ ఇచ్చేందుకు ఉన్న జీవోను విద్యుత్ అధికారులు వెంటనే అమలుచేయాలని పేర్కొన్నారు. దేవాలయాల కళ్యాణకట్టలో పనిచేసే క్షరకులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. క్షవరవృత్తిని నమ్ముకొని అనాధిగా జీవిస్తున్న వృత్తిలోకి కార్పొరేట్ శక్తులు బ్యూటీపార్లర్ పేరుతో సెలూన్ రంగంలోనికి ప్రవేశించి క్షవర వృత్తిదారులకు పేటెంట్ హక్కు కల్పించాలని పేర్కొన్నారు. అల్పసంఖ్యాకులు అయిన నాయీబ్రాహ్మణ వృత్తిదారులపై దౌర్జన్యాలు దాడులు అదికమవుతున్న దృష్ట్యా రక్షణ చట్టం ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని తాటికొండ నరసింహారావు డిమాండ్ చేశారు.

## నేటి నుంచి విజయవాడ పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం జాబ్‌మేళా

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యార్దుల కోసం ఈ నెల 25,26 తేదీల్లో విజయవాడలోని ఐలాపురం కన్వెన్షన్ హాలులో జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి మీడియాకు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాల మేరకు డిప్లమో విద్యార్దులకు తక్షణ ఉపాధి అవకాశాలు కల్పించేలా సాంకేతిక విద్యాశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందులో భాగంగా రైలు రవాణా సేవలను అందిస్తున్న మేథా సర్వోడ్రైవ్స్ సంస్థలో రూ.3లక్షల వార్షిక ప్యాకేజీతో వందమందిని ఇంజనీరింగ్ ట్రైనీలూ తీసుకునేందుకు ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన ఇంజనీరింగ్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఇన్‌స్ట్రుమెంటేషన్ బ్రాంచ్‌ల్లో 2022 సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్దులు నేరుగా వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు హజరుకావొచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్దులు మరిన్ని వివరాలు కోసం 9346207421, 6309953362 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఇక ఇప్పటికే గత డిసెంబరులో రూ.3లక్షల ఫ్యాకేజీ మేధా సర్వో డ్రైవ్స్ 31 మందికి పారిశ్రామిక శిక్షణతో కూడిన ఉద్యోగవకాశాలు కల్పించిందని తెలిపారు.

## సీఎం జగన్ చిత్రపటానికి రాజధాని వాలంటీర్లు క్షీరాభిషేకం చేసిన

**తుళ్ళూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** గత కొన్నాళ్లుగా రాజధాని ప్రాంతంలోని వలంటీర్లకు నిరుపేద పరిహార భృతి రూ.2500 అందడం లేదనే సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినట్టు తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ తెలిపారు. రాజధాని పరిధిలోని వలంటీర్లకు రూ.2500 పరిహార భృతి కొనసాగిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటన చేయడంతో శుక్రవారం తుళ్లూరులో వాలంటీర్లు సీఎం జగన్ చిత్రపటానికి



పాలభిషేకం చేయగా ముఖ్య అతిథిగా కత్తెర సురేష్ కుమార్ హాజరయ్యారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సదర్భంగా కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ సీఆర్‌డీఏ పరిధిలోని వాలంటీర్లలోని భూమిలేని నిరుపేదలు ఎదుర్కొంటున్న సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లిన వెంటనే జీవోను విడుదల చేశారన్నారు. తుళ్లూరు మండల వర్కింగ్ ప్రెసిడింట్ బుర్రా వెంకటశివారెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ ఇన్‌చార్జి తుమ్మూరు రమణారెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు ఆలోకం సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శృంగారపాటి సందీప్, చలివేంద్ర సురేష్, బెజ్జం రాంబాబు, ఆరేపల్లి జోజి, కొప్పుల శేషగిరిరావు, ఐనవోలు చంటి, అన్నూరి జక్రయ్య, తురకా శ్రీను పాల్గొన్నారు.

## హిందూ ఫార్మసీ కళాశాలలో స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** స్థానిక హిందూ ఫార్మసీ కళాశాలలో అంతర్ కళాశాలల ఆటల పోటీల స్పర్ధ స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. ఈ సమావేశానికి కళాశాల ఛైర్మన్, ప్రముఖ న్యాయవాది జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి ఫార మ్మసీ విద్యార్థులు ఫార్మసీ విద్యతో పాటు తమకు ఆసక్తిగల క్రీడలకు తమ కళాశాలలో కల్పించిన మౌలిక సదుపాయాలను ఉపయోగించుకొని తమ శారీరక వ్యాయామం ద్వారా మానసిక వికాసాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డీన్, బోర్డు ఆఫ్ స్టడిస్ ఛైర్మన్, యూనివర్సిటీ కాలెజి ఆఫ్ ఫిజికల్ సైన్సెస్ ప్రొఫెసర్ పి.జాన్సన్ లు పాల్గొన్నారు. ముఖ్య అతిధి గా విచ్చేసిన ప్రొఫెసర్ జాన్సన్ మాట్లాడుతూ హిందూ ఫార్మసీ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. స్పోర్ట్స్ శిక్షణ పొందిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తూ తాము నిరా ్ధరించిన గమ్యాన్ని చేరగలరన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అజిత్‌బాబు ఈ పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థులతో మార్చ్‌ఫాస్ట్, వందన సమర ్పణ చేయించారు. ముఖ్యఅతిధి జాతీయ జెండాను కళాశాల ఛైర్మన్ కళాశాల జెండాను ఎగురవేశారు. పావురాళ్ళను, బెలూన్లను ఎగురవేస్తూ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ముఖ్యఅతిధి కళాశాల అభివృద్ధికి హిందూ ఫార్మసీ కళాశాల యాజమాన్యం తరపున లక్ష రూపాయల ఆర్ధికసాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ ఆటల పోటీలకు 25ఫార్మసీ కళాశాలల నుంచి 650మంది ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్, మధుసూదనరావు, హానరరి ఛైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మా డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకాపా డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ షేక్‌కు సత్కారం

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉత్తర్వులు జారీచేసింది. డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడిగా డాక్టర్ వై.షేక్ ని నియమించారు. శుక్రవారం ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, డాక్టర్ వై. షేక్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మాట్లాడుతూ ఈ పదవి రావడానికి సహకరించిన లేళ్ళ అప్పిరెడ్డి, ఎండి ముస్తాఫ, డొక్క మాణిక్యవరప్రసాద్, మద్దాళి గిరిధర్, మేకతోటి సుచరిత లకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రజలకు చేస్తున్న ఆరోగ్యపరమైన అనేక రకాల వైద్య సేవలకు తన వంతు కృషిచేస్తానన్నారు.

## అవినీతిలేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్న సిఎం జగన్ మాత్రమే

**కొల్లూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఎలాంటి అవినీతికి తావివ్వకుండా వేల, లక్షల కోట్ల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాత్రమేనని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖమంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయలో సచివాలయ వాలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారధుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేస్తున్న సంక్షేమ పధకాలవల్ల ప్రజలకు చేకూరిన లబ్దిని ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని, అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాలలో మనం ఏమి చేస్తున్నాము, ప్రజలకు అమలు చేసిన సంక్షేమాన్ని తెలియజేయాలన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్ధానాల అమలు ఎంతవరకు ప్రజల్లోకి వెళ్ళాయి దానివల్ల ఎలా లబ్ది చేకూరింది తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా ప్రభుత్వ సంక్షేమ పధకాలను ఇంటింటికి తీసుకువెళ్ళాలన్నారు. తమ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తర్వాత లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా నగదు జమ చేశామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతకష్టమైనా నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సూర్యదేవర రామకృష్ణ, మండల పరిషత్ అధ్యక్షురాలు కొమ్మల నాంచారమ్మ, సొంఠిశివరావు, జెడ్పీటిసి సభ్యులు సిహెచ్ సుబ్బారావు, వైస్ ఎంపిపి మురాల రాంబాబు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.



# సెమీస్ ఓటమిపై హర్మన్‌ప్రీత్ భావోద్వేగం



కేప్‌టౌన్: ప్రపంచకప్‌ట్రోఫీని ముద్దాడాలన్న లక్ష్యంతో ధీటుగా ఆడినప్పటికీ సెమీస్ మ్యాచ్ ఓటమి పాలవడంపై భారత మహిళా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ తీవ్ర భావోద్వేగానికి లోనయింది. గత ఎడిషన్‌లో రన్నరప్‌గా నిలిచిన భారత్ ఈసారి సెమీస్‌లోనే ఇంటిబాటపట్టింది. ఈక్రమంలోనే హర్మన్ కన్నీటిపర్యంతం అయింది. అక్కడే ఉన్న భారత మాజీ సారథి అంజుమ్‌చోప్రా హర్మన్‌ను అక్కున చేర్చుకుని ఓదార్చింది. ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని హర్మన్‌కు ఓదార్పుమాటలు చెప్పింది. ఇందుకుసంబంధించిన దృశ్యాలు ఇపుడు వైరల్ అయ్యాయి.

మ్యాచ్‌ప్రెజెంటేషన్‌సమయంలో సన్‌గ్లాసెస్‌ధరించిన హర్మన్ తన కన్నీటిని మాతృదేశం చూడకూడదన్న లక్ష్యంతోనే వాటిని ధరించినట్లు చెప్పింది. దక్షిణాఫ్రికాలో అండర్19 టీమ్ ప్రపంచకప్ సాధించి ఐసిసి టైటిల్‌గెలిచారు. అదేజోష్‌తో అదేగడ్డపై ట్రోఫీని ముద్దాడాలన్న హర్మీన్‌ప్రీత్‌సేన కల కలగానే మిగిలిపోయింది. ఈటోర్నీలో సెమీస్‌కు దూసుకువెళ్లినా పరాజయం తప్పలేదు. కీలక మ్యాచ్‌ముందు కెప్టెన్ కౌర్ అస్వస్థతకు గురయిందన్న వార్త కలవరపెట్టింది. అయినా ఆస్ట్రేలియాను ఎదుర్కొనే క్రమంలో బరిలోకి దిగిన హర్మన్ అద్భుత ఇన్నింగ్స్ 34 బంతుల్లో 52 పరుగులు చేసింది. 173 పరుగుల లక్ష్యఛేదనలో భాగంగా జెమీమారోడ్రిగ్స్ 24 బంతుల్లో 43పరుగులతో చెలరేగింది. హర్మన్ అర్ధశతకంతో మెరిసింది. ఆమె రనౌట్ కావడంతో టీమిండియా అవకాశాలు దెబ్బతిన్నాయి.



## నాజీర్ కామెంట్‌కు హర్మన్‌ప్రీత్ కౌంటర్!

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికాలో జరుగుతున్న మహిళా టి20 ప్రపంచకప్‌నుంచి భారత్‌జట్టు గురువారం నిష్క్ర మించింది. కేప్‌టౌన్‌లో జరిగిన సెమీఫైనల్ మొదటిమ్యాచ్‌లో ఐదుపరుగులతేడాతో ఓటమి చవిచూసిన భారత్‌జట్టు రెండోసారి ఫైనల్‌కి చేరే అవకాశం చేజార్చుకుంది. జట్టు విజయానికి 33 బంతుల్లో 41పరుగులుచేయాల్సిన స్థితిలో హర్మన్ ప్రీత్ రనౌట్‌కాగానే అక్కడినుంచి టీమ్ ఒత్తిడికి గురయింది. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాజీర్ హుస్సేన్‌మాత్రం హర్మన్‌రనౌట్‌ను స్కూలు పిల్లల తప్పిదంగా వర్ణించాడు. నిర్లక్ష్యంగాపరుగెత్తి బ్యాట్‌ని సరిగా క్రీజులో పెట్టలేక పోయిందని వ్యాఖ్యలు చేసాడు. నాజిర్ హుస్సేన్ వ్యాఖ్యలకి హర్మన్‌ప్రీత్ కౌంటర్ ఇచ్చింది. క్రికెట్‌లో బ్యాటర్లు అలా రనౌటవడం చాలాసార్లు నేను చూసాను. కొన్ని సార్లు క్రీజుదగ్గర బ్యాట్‌స్టక్ అవుతుంటుంది. సెమీస్‌లో నాకు స్టక్ అవడం మా దురదృష్టం. నేను అది స్కూల్‌గర్ల్ తప్పిదంగా భావించడంలేదు. మేం ఇంటర్నేషనల్‌స్థాయిలో మ్యాచ్ ఆడుతున్నాం. ఓవరాల్‌గా ఆరనౌట్ బ్యాట్‌లక్ అంతే అని హర్మన్ ప్రీత్‌చెప్పింది.

## ఆరుకోట్లతో ఆవాస్ ప్రాజెక్టులో కోహ్లీ ఇల్లు కొనుగోలు

ముంబయి: టీమిండియా స్టార్ బ్యాటర్‌విరాట్‌కోహ్లీ భారీ ఖర్చుతో ఒక కొత్త ఇల్లుకొన్నాడు. ముంబయిలోని ఆలీబాగ్‌లో ఈ ఇంటిని కొన్నట్లు తెలుస్తోంది. ఇక్కడచేపట్టిన లగ్జరీ బంగ్లాప్రాజెక్టు ఆవాస్ విలేజ్‌లో ఒక ఇంటిని కొన్నాడు. మొత్తం రెండువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ ఇంటిని ఆరుకోట్లకు కోహ్లీ కొనుగోలుచేసినట్లు సమాచారం. ఈ ఇళ్లకు సెలబ్రిటీల్లో మంచి డిమాండ్ ఉన్నట్లు ప్రాజెక్టునిర్వాహకులు చెపుతున్నారు. ఆవాస్ ప్రాజెక్టుకు కేవలం ఐదునిమిషా ల్లోనే మాండ్వాజెట్టికి వెళ్లవచ్చు. ఇక్కడినుంచి స్పీడ్ బోట్లపైముంబయి వెళ్లడానికి కేవలం 15 నిమిషాలు పడుతుందని ఆవాస్ లివింగ్‌ప్రాజెక్టు లీగల్ కన్సల్టెంట్ మహేష్ మాత్రే త ఎలిపారు. ప్రస్తుతం ఆసీస్ టూర్‌వల్ల కోహ్లీ బిజీగా ఉన్నాడని, ఆతని సోదరుడు వికాస కోహ్లీ ఈ ఇంటి రిజిస్ట్రేషన్‌ప్రక్రియ పూర్తిచేసాడని మాత్రే వివరించాడు. స్టాంప్‌డ్యూటీకింద రూ.36 లక్షలు చెల్లించారు.

# గాయంతో వెళ్లడం ఎంతోబాధగా ఉంది



## ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్

న్యూఢిల్లీ: బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆస్ట్రేలియా టీమ్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. వివిధ కారణాలవల్ల ఇప్పటికే ఆరుగురు ఆటగాళ్లు స్వదేశానికి తిరిగి వెళ్లిపోయారు. టీమిండియాతో వరుసగా రెండు టెస్టుల్లో ఓడిన ఆసీస్ మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో అయినా రాణించాలని ఉవ్విళ్లూరుతున్నవేళ వ్యక్తిగత కారణాలు,గాయాల బెడద వల్ల వీరుజట్టుకు దూరం అయ్యాడు. మిచెల్ స్వెప్సన్ తన తొలి సంతానం చూసుకునేందుకు స్వదేశం వెళ్లిపోగా జోష్‌హేజిల్‌వుడ్ మడమనొప్పి, వార్నర్‌మోచేతిగాయం, మ్యాట్‌రెన్షా మోకాలి గాయంతో ఆసీస్‌కువెళ్లిపోయారు. ఇక తొలిరెండు మ్యాచ్‌ల్లో ఆడే అవకాశం రాని ఆస్టన్ ఆగర్ దేశవాళీక్రికెట్‌పై ఫోకస్‌పెట్టి వెళ్లాడు. ప్యాట్‌కమిన్స్ తన కుటుంబంకోసం సొంతదేశానికి చేరుకున్నాడు.

తన తల్లి ఆరోగ్యం మెరుగుపడని కారణంగా కెప్టెన్ కమిన్స్ మూడో టెస్టుకు దూరం అవుతుండగా స్టీవ్‌స్మిత్ పగ్గాలుచేపట్టే అవకాశం ఉంది. ఈనేపథ్యంలో టీమిండియాతో తొలిరెండు టెస్టులో విఫలమై జట్టుకు దూరం అయిన ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఎమోషనల్‌పోస్టుతో అభిమానుల ముందుకువచ్చాడు. గాయం కారణంగా జట్టును వీడటం ఎంతోబాధగా ఉంది. ఇలాంటి చేదుజ్ఞాపకాలను కోరుకోలేదని, నాకు మద్దతిచ్చిన ప్రతి ఒక్క ఫాన్‌కు ధన్యవాదాలని, ఢిల్లీమ్యాచ్‌మేం అనుకున్నటున లసాగలేదని,మిగిలిన రెండుమ్యాచ్‌ల్లో జట్టు పుంజుకుని మెరుగైన ప్రదర్శన చూపుతుందని ఆశిస్తున్నా అంటూ వార్నర్ ఉద్వేగానికి లోనయ్యాడు. టీమిండియాతో నాగ్‌పూర్ టెస్టులో 11 పరుగులుచేసిన వార్నర్, రెండో టెస్టులో 15పరుగులుమాత్రమేచేసాడు. ఢిల్లీ టెస్టుమధ్యలోనే మ్యాచ్‌నుంచి నిష్క్రమించాడు. తర్వాత భార్యాపిల్లలతోకలిసి హుమాయూన్‌సమాధి దర్శించిన వార్నర్ తిరిగి వెళ్లిపోయాడు. ఇన్‌స్టాలో తనఫోటోలు పంచుకుంటూ తనకు అండగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలుతెలిపాడు.

## ఆట




## ఆసీస్ ఆల్‌రౌండర్ రీఎంట్రీ

న్యూఢిల్లీ: భారత్‌తోమూడో టెస్టు ఆడనున్న పర్యాటక ఆస్ట్రేలియా జట్టులోకి స్టార్ ఆల్‌రౌండర్ కామెరూన్‌గ్రీన్ రీఎంట్రీ ఇస్తున్నాడు. గాయాలపాలయిన ఆతడు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్‌సాధించాడు. ఇండోర్‌లోని హోల్కర్‌స్టేడియంలో మార్చి ఒకటినుంచి మూడోటెస్టుమ్యాచ్‌ప్రారంబం కానుంది. ఇప్పటికే నాగ్‌పూర్,ఢిల్లీ వేదికగాజరిగిన రెండు టెస్టుమ్యాచ్‌ల్లో చిత్తుగా ఓడిపోయిన ఆస్ట్రేలియా టీమ్ నాలుగు టెస్టుల సిరీస్‌లో 0:2తో వెనకబడింది. మూడో టెస్టుకి కెప్టెన్ పాట్‌కమిన్స్, సీనియర్ ఓపెనర్ డేవిడ్ వార్నర్,ఫాస్ట్‌బౌలర్ జోష్ హేజిల్‌వుడ్,స్పిన్నర్ ఆస్టన్ ఆగర్ తదితరులు దూరమయ్యారు. వారు స్వదేశానికి వెళ్లిపోయారు ఈక్రమంలో కామెరూన్‌గ్రీన్ రీఎంట్రీ ఆస్ట్రేలియా టీమ్‌కి గొప్ప ఊరటగా నిలిచింది. భారత్‌ఆసీస్‌మధ్య జరుగుతున్న ఈ బోర్డర్ గావాస్కర్‌ట్రోఫీలో కామెరూన్ గ్రీన్ ఇంకా ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేదు. ట్రోఫీ ఆరంభానికిముందే చేతివేలి గాయం కారణంగా ఆతడు మొదట నాగ్‌పూర్‌టెస్టుకు దూరంగా ఉన్నాడు. తర్వాత ఢిల్లీ టెస్టులో ఆడేలా కనిపించినా మ్యాచ్ టైమ్‌కి ఫిట్‌నెస్ సాధించలేకపోయాడు. దాంతో పక్కనపెట్టారు. ఆల్‌రౌండర్ ఇపుడు తాను పూర్తి స్థాయిలోఫిట్‌గా ఉన్నట్లు ప్రకటించాడు. రెండేళ్లనుంచి ఆసీస్ జట్టులో ఆడుతున్న కామెరూన్‌గ్రీన్ ఇప్పటివరకూ 18 టెస్టులు ఆడి 806 పరుగులుచేసాడు. వీటిలో ఆరు అర్ధశతకాలున్నాయి. అలాగే 23 వికెట్లుకూడా ఉన్నాయి. బౌలింగ్‌లో ఆతని అత్యుతమ ప్రదర్శన 5/27కావడం విశేషం.

## హసన్‌ఆలీని కొట్టబోయిన బాబర్ ఆజమ్!



కరాచి: పాకిస్థాన్‌ప్రీమియర్‌లీగ్‌లో ఓ సరదా సన్నివేశం జరిగింది. ఈ టోర్నీలో పెషావర్‌టీమ్‌కి కెప్టెన్‌గా బాబర్ ఆజమ్ ఆడుతుండగా ఇస్లామాబాద్ యునైటెడ్ టీమ్‌కి ఫాస్ట్‌బౌలర్ హసన్ ఆలీ ఆడుతున్నాడు. తాజాగా ఈ రెండుజట్లమధ్య జరిగిన మ్యాచ్‌లో హసన్ ఆలీని కొట్టేందుకు బాబర్ అజామ్ సరదాగా ప్రయత్నించాడు. హసన్ ఆలీ బౌలింగ్‌లో బంతిని హిట్‌చేసిన బాబర్ అజామ్ సింగిల్‌కోసం నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో పరుగెత్తాడు. అదేసమయంలో అప్పటికే బంతి విసిరిన హసన్ ఆలీ కాలుజారి పిచ్‌మధ్యలో కూర్చుని కనిపించాడు. దాంతో ఆతని వెనుకవైపు పరుగెత్తుకుంటూ వచ్చిన బాబర్ ఆజమ్ బ్యాట్‌ని పైకెత్తి హసన్ ఆలీని కొట్టేలాకనిపించాడు. హసన్‌ఆలీ వేగంగాపైకిలేచి బాబర్ ఆజమ్‌కి అందకుండా పరుగెత్తాడు. దాంతో మైదానంలోని ఆటగాళ్లతోపాటు కామెంట్రీ బాక్స్‌లోని మాజీ క్రికెటర్లుసైతం గట్టిగా నవ్వేసారు. ఈమ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్‌చేసిన పెషావర్‌టీమ్ ఎనిమిది వికెట్ల నష్టానికి 156 పరుగులుచేసింది. కెప్టెన్ బాబర్ ఆజమ్ 58 బంతుల్లో ఏడు ఫోర్లు, ఒక సిక్స్‌తో 75 పరుగులుచేసాడు. కానీ లక్ష్యాన్ని 14.5 ఓవర్లలోనే ఇస్లామాబాద్ టీమ్‌ఛేదించింది. హసన్ ఆలీ నాలుగు ఓవర్లు బౌలింగ్‌చేసి 35 పరుగులిచ్చి మూడు వికెట్లుతీసాడు.

# స్పైస్‌జెట్ నికర లాభం రూ.110 కోట్లు

ముంబై, ఫిబ్రవరి 24: దేశంలోని బడ్జెట్ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తన డిసెంబర్ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను విడుదల చేసింది. ఈ క్రమంలో కంపెనీ మంచి లాభాలను నమోదు చేసింది. ఏకీకృత నికర లాభంలో 160 శాతం పెరిగి రూ.110 కోట్లుగా నమోదైంది. క్రితం యేడాది ఇదే కాలంలో కంపెనీ నికర లాభం కేవలం రూ.42 కోట్లుగా ఉంది. కంపెనీ తన ఫలితాల వివరాలను ప్రకటించడంతో స్పైస్‌జెట్ కంపెనీ షేర్లు 10శాతానికిపైగా లాభపడ్డాయి. ఈ క్రమంలో స్టాక్ 11.72 శాతం మేర పుంజుకొని రూ.39.55 వద్ద ట్రేడవుతోంది. కార్యకలాపాల ద్వారా కంపెనీఆదాయం రూ.2,316.8కోట్లకు చేరుకుంది. కంపెనీ రెండవ త్రైమాసికంలో రూ.1,954 కోట్ల ఆదాయంపై రూ.833 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. తాము నిర్దేశించుకున్న కార్యాచరణ లక్ష్యాలను అధిగమించామని స్పైస్‌జెట్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ సింగ్ వెల్లడించారు. సాటిలేని పనితీరుతో 2022లో ప్రతి ఒక్క నెలలో అత్యధిక లోడ్ ఫ్యాక్టరీతో కొనసాగినట్లు ఆయన వెల్లడించారు. ప్యాసింజర్, కార్గో వ్యాపారాల్లో బలమైన పనితీరు కారణంగా లాభాలను నమోదు చేయగలిగినట్లు ఈ సందర్భంగా తెలిపారు.




## అదానీ సంక్షోభంతో ఎల్ఐసికి నష్టాలు

ముంబై, ఫిబ్రవరి 24: అదానీ గ్రూపు సంక్షోభం కారణంగా ఆ కంపెనీల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) పెట్టుబడిగా పెట్టిన ప్రజా ధనం విలువ కోల్పోయింది. దాని ఇన్వెస్ట్ మెంట్ నెగెటివ్ గా మారింది. పోర్టుల దగ్గర నుంచి పవర్ వరకు ఆ గ్రూపులో ఇప్పటి వరకు రూ.30,127 కోట్లను ఎల్ఐసి ఇన్వెస్ట్ చేసింది. అయితే దాని విలువ రూ.30 వేల కోట్లకు పడిపోయింది. గతేడాది డిసెంబరు నాటికి ఈ పెట్టుబడి విలువ రూ.62,550 కోట్లు ఉండగా, హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం జనవరి 27 నాటికి రూ.56,142 కోట్లకు పడిపోయింది. అప్పటి నుంచి ఏకధాటిగా పడుతూనే ఉంది. మార్కెట్లో లిస్ట్ కాబడిన 10 అదానీ గ్రూపు సంస్థలు 50 శాతాన్ని మించి నష్టాలు మూటగట్టుకున్నాయి. వికీపీడియా ఆర్టికల్స్‌ని తారుమారు చేశారన్న వార్త రావడంతో మరో రూ.50 వేల కోట్లు కోల్పోవాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో ఇప్పటికే ఆ సంస్థలు రూ.11 లక్షల కోట్లకుపైగా నష్టపోగా, పరిస్థితి మరింత దుర్భరంగా తయారవుతోంది. ఎల్ఐసితో పాటు భారతీయ బ్యాంకులు, ఆస్ట్రేలియన్ రిటైర్‌మెంట్ ఫండ్స్‌కు సంబంధించిన ఎక్స్‌పోజర్ ఇప్పుడు మరింత ఆందోళన కలిగిస్తోంది. హిండెన్‌బెర్గ్ ఆరోపణలను ఎదుర్కోవడానికి అదానీ గ్రూప్ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా మార్కెట్ ఫాల్ మీద ఎటువంటి ప్రభావం చూపలేక పోతున్నాయి. ఆయా కంపెనీల రుణ వ్యవహారాలపై సెబి కూడా దర్యాప్తు జరుపుతోంది. ప్రపంచ ధనవంతుల జాబితాలో టాప్ 3 స్థానం నుంచి గౌతమ్ అదానీ 29కి పడిపోయారు. ఈ భారీ కుదుపు కారణంగా ప్రపంచంలోని మొదటి 5 స్థానాల్లో ఉండాల్సిన భారతీయ సూచీలు కూడా తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటున్నాయి.

## 300 మంది 'శాప్‌ల్యాబ్స్' ఉద్యోగుల కోత

బెంగళూరు, ఫిబ్రవరి 24: శాప్ ల్యాబ్స్ భారతదేశ కేంద్రాలలో పని చేస్తున్న సుమారు 300 మంది ఉద్యోగులను తొలగించింది. గ్లోబల్ డెలివరీ సెంటర్ మూసివేయడం వల్ల ఈ తొలగింపు జరిగిందని సంస్థ తెలిపింది. ఇందులో ఎక్కువ మంది బెంగళూరు, గురుగావ్ కార్యాలయాల్లో పనిచేసేవారు ఉండడం విశేషం. నివేదికల ప్రకారం, కంపెనీ తొలగించిన ఉద్యోగులలో దాదాపు 10 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల అనుభవం ఉన్నవారు కూడా ఉన్నారు. రిట్రెంచ్‌మెంట్ తర్వాత వీరందరికి కంపెనీ మంచి ప్యాకేజీ, ఇతర ప్రయోజనాలను అందిస్తూ మార్గం చూపుతుంది. ఉద్యోగుల తొలగింపు రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించిన వ్యూహాత్మకపరివర్తన, ఇది ప్రస్తుతం తొలగింపుకి గురైన ఉద్యోగులపైన తీవ్రప్రభావం చూపుతుంది. కొత్త ఉద్యోగుల నైపుణ్యాలను ఉపయోగించుకోవడానికి కంపెనీ ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చని కొంతమంది చెబుతున్నారు. గతనెలలో శాప్‌ల్యాబ్స్ యొక్క మాతృసంస్థ సాప్ ప్రపంచవ్యాప్తంగా దాని కోర్ బిజినెస్‌పై దృష్టిపెట్టడానికి తొలగింపులను ప్రకటించింది. దీనివల్ల 3వేల మంది ఉద్యోగులను తొలగించింది. డిసెంబరు 2022తో ముగిసిన నాల్గవ త్రైమాసికంలో కంపెనీ తొలగింపులు ప్రకటించింది.




## వాణిజ్యం

## స్టాక్ సూచీలకు వారం మొత్తం నష్టాలే..

ముంబై, ఫిబ్రవరి 24: దేశీయ స్టాక్ మార్కెట్లు ఆరో రోజూ నష్టాలను చవిచూశాయి. శుక్రవారం ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం తర్వాత పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు దేశీయ సూచీలపై ప్రభావం చూపాయి. మెటల్, ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో సూచీలు నష్టపోయాయి. సెన్సెక్స్ చివరికి 141.87 పాయింట్లు క్షీణించి 59,463.93 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 45.45 పాయింట్లు క్షీణించి 17,465.80 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.68 వద్ద నిలిచింది. ఏసియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టైటాన్ కంపెనీ షేర్లు పుంజుకున్నాయి. ఎంఅండ్ఎం, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టెక్ మహీంద్రా, భారతీఎయిర్‌టెల్, ఐటిసి, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మ్యాక్రోటెక్ డెవలపర్స్ ఇంట్రాడేలో రూ.711 వద్ద యేడాది కనిష్టానికిచేరింది. చివరికి 10.59 శాతం నష్టపోయి రూ.720.50 వద్ద నిలిచింది. డెలివరీలో టైగర్ గ్లోబల్ తన వాటాను 2.55 శాతానికి తగ్గించుకుంది. డెలివరీ షేరు శుక్రవారం ఒక శాతం పుంజుకొని రూ.349.15 వద్ద నిలిచింది. అదానీ గ్రూప్ కంపెనీల స్టాక్స్‌లో పతనం శుక్రవారం కూడా కొనసాగింది. అదానీ గ్రీన్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ పవర్, అదానీ ట్రాన్స్‌మిషన్ షేర్లు నష్టాలను చవిచూశాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు అత్యధికంగా 5.11 శాతం క్షీణించింది.




## బోయింగ్ డ్రీమ్ లైనర్ల తయారీకి బ్రేక్!

వాషింగ్టన్, ఫిబ్రవరి 24: బోయింగ్ సంస్థ 787 డ్రీమ్ లైనర్ విమానాల తయారీని తాత్కాలికంగా నిలిపివేసింది. కీలక పరికరాల సామర్థ్యాన్ని పరీక్షించేందుకు అదనపు పరీక్షలు నిర్వహించనుంది. ఈ విషయాన్ని అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ) వెల్లడించింది. ఎఫ్ఎఎ ఆ పరికరాల పనితీరుతో సంతృప్తి చెందేవరకు డ్రీమ్ లైనర్ల సరఫరాలు జరగవు. ఇటీవల సరఫరా చేసిన విమానాలకు అవసరమైన మార్పులు చేయడం కోసం ఎఫ్ఎఎ బోయింగ్‌తో కలిసి పనిచేస్తోంది అని ఏజెన్సీ వెల్లడించింది. దీనిపై బోయింగ్ కూడా స్పందించింది. మా సరఫరాదారులు పంపిణీ చేసిన బల్క్ హెడ్ సామర్థ్యం విశ్లేషణలో తప్పు జరిగినట్లు గుర్తించాం. దీంతో సరఫరాలను నిలిపివేశాం. అవసరమైన విశ్లేషణలు, డాక్యుమెంటేషన్ పూర్తి చేసిన తర్వాత వీటిని పునరుద్ధరిస్తాం. ప్రస్తుతం సర్వీసులో ఉన్న విమానాల భద్రతకు ఎటువంటి ఇబ్బంది లేదు. కాకపోతే త్వరలో పూర్తి చేయాల్సిన డెలివరీలు ప్రభావితం అవుతాయి. ఈ యేడాది మా సరఫరా లక్ష్యాల్లో ఎటువంటి మార్పులు చేయడం లేదు అని ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ యేడాది దాదాపు 80 విమానాలను సరఫరా చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ప్రతినెలా ఐదు 787 విమానాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొంది.



## ఒకే డెస్క్ స్పేస్‌లో ఇద్దరు ఉద్యోగులు: గూగుల్

వాషింగ్టన్, ఫిబ్రవరి 24: టెక్ దిగ్గజం గూగుల్ పలు ఆఫీసులను మూసేస్తోంది. అమెరికాలోని పలు చోట్ల ఉన్న కంపెనీకార్యాలయాలను మూసేసి, ఉద్యోగులను మరోచోట సర్దుబాటుచేస్తోంది. ఇప్పటికే ఉన్న ఆఫీసులలో డెస్క్ స్పేస్ సర్దుబాటు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కో, సియాటెల్, కాలిఫోర్నియా తదితర నగరాల్లోని కంపెనీ ఉద్యోగులకు అంతర్గత మెమో జారీచేసినట్లు సమాచారం. ఈ మేరకు సిఎన్‌బిసి ఓ నివేదిక వెల్లడించింది. రోజూ ఆఫీసుకు వచ్చి పనిచేసే ఉద్యోగులు ఇకపై తమ డెస్క్ స్పేస్‌ను మరో ఉద్యోగితో పంచుకోవాలని గూగుల్ సూచించింది. ఒకే డెస్క్ స్పేస్‌లో ఇద్దరు ఉద్యోగులు సర్దుకోవాలని ఆదేశించింది. కంపెనీ అనవసరమని భావిస్తున్న పలు ఆఫీసులను మూసేసి, అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను మరోచోట సర్దుబాటు చేస్తోంది. ఇందుకోసం ఆయా ఉద్యోగులు మెమో జారీచేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అద్దె భవనాలలో నడుస్తున్న గూగుల్ కార్యాలయాల్లో కొన్నింటిని ఖాళీ చేయనున్నట్లు గూగుల్ వర్గాలు తెలిపాయి.




## ఒలెక్ట్రా గ్రీన్ టెక్ షేరు రయ్..రయ్..

ముంబై, ఫిబ్రవరి 24: యేడాదిలోనే హైడ్రోజన్ బస్సు వాణిజ్యపరంగా ప్రారభించబడుతుందనే వార్తలు ఇన్వెస్టర్లలో జోష్ ఇచ్చాయి. భవిష్యత్తులో ప్రజా రవాణాకు సమర్థవంతమైన పరిష్కారంగా హైడ్రోజన్ ఆధారిత వాహనాలు వస్తున్నందున కంపెనీ భాగస్వామ్యం వార్తలతో స్టాక్ దాదాపు 18.36 శాతం మేర పెరిగాయి. ఈ క్రమంలో స్టాక్ ధర రూ.476.15 వద్ద మార్కెట్లో ట్రేడవుతోంది. కేవలం శుక్రవారం ఒక్కరోజే ఏకంగా రూ.74 వరకు లాభపడింది. కార్బన్ రహిత ప్రజా రవాణా వ్యవస్థ ఏర్పాటు కోసం కంపెనీ చేస్తున్న ప్రయత్నం భారతదేశ పర్యావరణ లక్ష్యాలకు దోహదపడుతోంది. సాంప్రదాయ ప్రజా రవాణాకు హైడ్రోజన్ బస్సు పూర్తిగా కార్బన్ రహిత ప్రత్యామ్నాయం అని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ల అనుబంధ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్ టెక్ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14